ప్రతిపక్షం

www.prathipaksham.in

శనివారం 24.01.2026 | Published From Hyderabad | సంపుటి: 18 సంచిక: 304 పేజీలు:12 | ₹5

@prathipaksham | prathipaksham tv telugu

టెస్ట్ క్రికెట్‌లోకి విరాట్ రీఎంట్రీ? 12

కేటీఆర్‌పై సిట్ ప్రశ్నల వర్షం

లీకులు ఎందుకిస్తున్నారు?

- ఫోన్ ట్యాపింగ్ ప్రచారం నిజమేనా?
- మీకు ఏ నటులు ఫిర్యాదు చేశారు?
- ఇప్పుడు మా ఫోన్లు ట్యాప్ కావడం లేదా?
- నా ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారు
- ఇవ్వాళ్టి విచారణలో నేను తప్ప ఏ రావూ లేరు
- సింగరేణి టెండర్ల పై హరీష్ ఆధారాలిచ్చినా చర్యలెదుకు లేవు..?
- న్యాయం, ధర్మం, ఖాకీ బుక్ అందరికీ ఒకేరకంగా ఉండాలి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

...:: 2లో

7 గంటలకు పైగా విచారణ

- రాధాకిషన్ రావుతో కలిపి గంటపాటు ప్రశ్నలు
- ప్రజల దృష్టిని మరల్చేందుకే ప్రభుత్వం కుట్రలు
- విచారణకు ముందు మీడియాతో కేటీఆర్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, జనవరి 23: ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సిట్ విచారణ ముగిసింది. ఏడు గంటలకు పైగా విచారణ సాగింది. గంటపాటు రాధాకిషన్ రావుతో (అప్పటి టాస్క్ ఫోర్స్ డీసీపీ) కలిపి కేటీఆర్ ను సిట్ అధికారులువిచారించారు. విచారణలో కేటీఆర్‌పై సిట్ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. గతంలో రాధాకిషన్ రావు ఇచ్చిన సమాచారం మేరకు నేడు కేటీఆర్‌ను 7 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు వాంగ్మూలం రికార్డు చేశారు. విచారణ ముగించుకుని జూబ్లీహిల్స్ పీఎస్ నుంచి కేటీఆర్ వెళ్లిపోయారు. గత ప్రభుత్వంలో కేటీఆర్ నెంబర్ 2గా ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్, పార్టీ వ్యవహారాలు, ఆర్థిక అంశాల్లో రాధాకిషన్ రావుతో కలిసి కేటీఆర్ కొన్ని

...:: మిగతా 2లో

ఆధారాలు ముందుంచి కేటీఆర్ విచారణ

- సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పాం
- కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించాం
- అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తాం
- సిట్‌చీఫ్ వీసీసజ్జనార్

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, జనవరి 23 : మాజీ మంత్రి కేటీ రామారావు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన విషయం తెలిసిందే. ఈ విచారణ అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం

...:: మిగతా 2లో

కేసీఆర్ ఫ్యామిలీని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్‌కు లేదు

- ముడుపులు దండుకునేందుకే విచారణ సాగదీత
- ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి ఆధారాలు న్నాయి
- పోలీసులే నాకు ఆధారాలు, సాక్షాలు చూపారు
- అయినా బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- కేటీఆర్ చేసిన అరాచకాలు గుర్తుకొస్తే రక్తం మరుగుతోంది
- మేం అధికారంలోకి వచ్చి ఉంటే.. కేసీఆర్ కుటుంబానికి గుణపాఠం చెప్పే వాళ్లం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు

...:: 2లో

‘ఈ సర్కార్ కు చేతగాదు. బీజేపీని ఆశీర్వదించి అధికారం అప్పగిస్తే కేసీఆర్ కుటుంబానికి చుక్కలు చూపేవాళ్లం. దారుణాలు, అకృత్యాలు చేసే వాళ్లకు సొసైటీలో ఏ విధమైన గుణపాఠం చెప్పేవాళ్లమో చూపేవాళ్లం. మా రక్తం మరుగుతోంది. మా కార్యకర్తలపై అడుగడుగునా లాఠీఛార్జ్ చేసి కేసులు వేధించిన దృశ్యాలు మా కళ్లముందు కన్పిస్తున్నాయి. మేం అధికారంలోకి వచ్చి ఉంటే ఒక్కో లాఠీ దెబ్బకు ఒక్కో గుణపాఠం చెప్పేవాళ్లం.’ అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు.

వ్యవసాయం ఒక విజ్ఞానం

- కృష్ణ, గోదావరి, కావేరి నదులుండడం అదృష్టం
- జిల్లాలో పామాయిల్ సాగు అభినందనీయం
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- రాష్ట్రంలో అత్యధికంగా వరి పండిస్తున్నాం
- 85% మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నాం
- రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి
- దేశానికి వరి అందించే ఏకైక రాష్ట్రం తెలంగాణ
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

ప్రతిపక్షం ప్రతినిధి, సూర్యాపేట

జనవరి 23: వ్యవసాయం ఒక విజ్ఞానం అని. ఇప్పటి వరకు జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్‌నినాదం కొనసాగుతున్నదని, ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్‌తోపాటు జై అనుసంధాన్‌గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చారు. దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్ధిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద

...:: మిగతా 2లో

ఆరోపణలకు ఆధారాలు ఇవ్వండి

- ఆర్ఎస్పీకి సీపీ సజ్జనార్ నోటీసులు
- రెండ్రోజుల్లోపు ఇవ్వాలని ఆదేశం
- ఏడు క్రిమినల్ కేసులున్నాయని ఆర్ఎస్పీ ఆరోపణలు

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, జనవరి 23: బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్ నోటీసులు జారీ చేశారు. తనపై చేసిన ఆరోపణలకు నోటీసులు అందిన రెండ్రోజుల్లోపు ఆధారాలు ఇవ్వాలని ప్రవీణ్ కుమార్‌ను సీపీ ఆదేశించారు. గడువులోపు వివరాలివ్వకుంటే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సీపీ సజ్జనార్‌పై 7 క్రిమినల్ కేసులున్నాయని ప్రవీణ్‌కుమార్ విలేకరుల సమావేశంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇటీవల మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సీపీ సజ్జనార్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఆరోపణలు చేశారు. సజ్జనార్‌పై 7 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ వ్యాఖ్యలు

...:: మిగతా 2లో

సింగరేణిలో భారీ కుంభకోణాలు

- సీఎం బావమరిది కోసమే డైవర్షన్ పాలిటిక్స్
- మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణలు

...:: 3లో

కేటీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలి

- కేటీఆర్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నయ్
- రాజ్యాంగం ప్రకారమే విచారణ
- టీపీసీ చీఫ్‌మహేశ్ గౌడ్ మండిపాటు

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, జనవరి 23: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియా ప్రతినిధులతో ఆయన చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ తనపై వ్యక్తిగత హననం చేస్తున్నారని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. రాజ్యాంగం ప్రకారమే విచారణ జరుగుతోందని.. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ఉంటే, అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకునేవాళ్లమని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంపై కేటీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఇద్దరు వ్యక్తుల మధ్య సంభాషణ వినడం వ్యక్తిగత స్వేచ్ఛకు

...:: మిగతా 2లో

అండమాన్ నికోబార్‌కు ‘అజాద్ హింద్’ పేరు పెట్టండి

- రాజకీయ ప్రయోజనాల కోసం కాదు
- నిజమైన దేశభక్తికి ప్రతీకగా పేరు పెట్టాలి
- ప్రధాని మోడీకి కవిత లేఖ
- నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి
- నివాళులర్పించిన కవిత
- దేశవ్యాప్తంగా ఉద్యమానికి పిలుపు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, జనవరి 23: అండమాన్ నికోబార్‌కు ‘అజాద్ హింద్’ పేరు పెట్టాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కోరారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయం, బంజారాహిల్స్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నేతలు, తెలంగాణ జాగృతి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నేతలతో కవిత ప్రత్యేక సమావేశం

...:: మిగతా 2లో

డీఎంకేకు కౌంట్‌డౌన్ మొదలు

తమిళ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. శుక్రవారం ఆయన తమిళనాడులో ఎన్డీఏ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. చెన్నై సమీపంలోని మదురాంతకం వద్ద భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

11

డబ్ల్యూహెచ్‌వో నుంచి అమెరికా ఎగ్జిట్

ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా అధికారికంగా వైదొలిగింది. అమెరికా సిబ్బందిని వెనక్కి పిలిపించింది. డబ్ల్యూహెచ్‌వోకు అగ్రరాజ్యం రూ.2 వేల కోట్లు బకాయిపడిందని, బకాయిలు చెల్లించేవరకు ఉపసంహరణ పూర్తి కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ తేల్చి చెప్పింది.

11

మోదీకి శశిథరూర్ సపోర్ట్?

కేరళలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఎంపీ శశిథరూర్ వ్యవహార శైలి కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడటం లేదు. రాహుల్ గాంధీ సమావేశాన్ని డుమ్మా కొట్టి.. కేరళలోనే ఉండటం చర్చనీయాంశంగా మారింది.

11

900 మంది భారత ఖైదీల విడుదల!!

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జైళ్లలో మగ్గుతున్న 900 మందికి పైగా భారత ఖైదీల విడుదలకు రంగం సిద్ధమైంది. ఖైదీల జాబితాను యూఏఈ అధికారులు భారత రాయబార కార్యాలయానికి అందజేశారు.

11

రాష్ట్రీయం

కేటీఆర్‌పై సిట్ ప్రశ్నల వర్షం

మొదటి పేజీ తరువాయి

పనులు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గడిచిన రెండేళ్లలో 680 మంది బాధితులు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా కేటీఆర్ విచారణ సాగినట్లు తెలుస్తోంది. ఉయదం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్లో విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. 12 గంటల 30 నిమిషాలకు రాధాకిషన్ రావుని సిట్ అధికారులు తీసుకొచ్చారు. ఇద్దరినీ కలిపి విచారించారు. రాధాకిషన్ రావు ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నారు. పదవీ కాలం ముగిసినా చాలా రోజుల పాటు టాస్క్ ఫోర్స్ డీసీపీగా రాధాకిషన్ రావు కొనసాగారు . అప్పటి ప్రభుత్వానికి వెన్నుదన్నుగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. విచారణ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అంతకుముందు తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు ఎన్నిసార్లు పిలిచినా హాజరవుతానన్నారు.

ఆధారాలు ముందుంచి కేటీఆర్ విచారణ

మొదటి పేజీ తరువాయి

చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు.

తప్పుడు కథనాలతో సంబంధం లేదు..

ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా, చట్టవిరుద్ధంగా ఇంటర్‌సెప్షన్ (ట్యాపింగ్), నిఘా పెట్టారనే ఆరోపణలపై తాము విచారణ చేస్తున్నామని సజ్జనార్ స్పష్టం చేశారు.

అండమాన్ నికోబార్‌కు 'అజాద్ హింద్' పేరు పెట్టండి

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. అండమాన్ నికోబార్ దీవులకు 'అజాద్ హింద్' అనే పేరు పెట్టాలని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ చేస్తున్న డిమాండ్‌కు తెలంగాణ జాగృతి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసినట్లు కవిత వెల్లడించారు. అండమాన్ నికోబార్ అనే పేరు బ్రిటీష్ వలస పాలనలో పెట్టినదేనని, స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అర్పించిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ గౌరవార్థం ఆ దీవులకు 'అజాద్ హింద్' అనే పేరు పెట్టాల్సిన అవసరం ఉందని కవిత స్పష్టం చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం ఈ నెల 26న దేశవ్యాప్తంగా ట్విట్టర్ హ్యాష్‌ట్యాగ్ ఉద్యమాన్ని చేపడతామని, జాగృతికి ఉన్న నెట్‌వర్క్ ద్వారా అన్ని రాష్ట్రాల్లో ఈ డిమాండ్ బలంగా వినిపిస్తామని తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్యం కోసం తన సౌకర్యవంతమైన జీవితాన్ని త్యాగం చేశారని కవిత గుర్తు చేశారు. ఐఏఎస్‌లో ఉన్నత ర్యాంక్ సాధించినప్పటికీ బ్రిటీష్ పాలకుల కోసం పనిచేయలేనని చెప్పి ఆ పదవిని వదిలి, అజాద్ హిందూ ఫౌజ్‌ను ఏర్పాటు చేసి స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించారని తెలిపారు. దేశం వెలుపల ఉన్నప్పటికీ దౌత్యపరంగా ప్రపంచ మద్దతు కూడగట్టి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని కుదిపేశారని పేర్కొన్నారు. మహిళలకు ఆయుధాలు ఇచ్చి పోరాటం చేసే ధైర్యాన్ని అప్పుడే ఇచ్చిన మహానాయకుడు నేతాజీ అని, ఝాన్సీ లక్ష్మీబాయ్ రెజిమెంట్ ద్వారా మహిళలకు సైన్యంలో గౌరవం కల్పించారని కవిత అన్నారు. నేటి ప్రభుత్వాలు మహిళా రిజర్వేషన్లపై మాట తప్పుతున్నాయని విమర్శించారు. నేతాజీ లాంటి నాయకుల వారసత్వాన్ని కాపాడుకోవాలంటే ఆయన పేరును దేశ చరిత్రలో శాశ్వతంగా నిలిపే నిర్ణయాలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం పేర్ల మార్పులు చేయడం కాదు, నిజమైన దేశభక్తికి ప్రతీకగా అండమాన్ నికోబార్ దీవులకు 'అజాద్ హింద్' పేరు పెట్టాలని స్పష్టం చేశారు. జనవరి 26న బీజేపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

ఆరోపణలకు ఆధారాలు ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి

పోలీస్ వర్గాల్లోనూ, రాజకీయ వర్గాల్లోనూ కలకలం రేపాయి. ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలను సీపీ సజ్జనార్ తీవ్రంగా పరిగణించారు. తన ప్రతిష్టకు భంగం కలిగించేలా, ప్రజల్లో తనపై అపనమ్మకం కలిగించేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ప్రవీణ్ కుమార్‌కు లీగల్ నోటీసులు పంపారు. తనపై 7 క్రిమినల్ కేసులు ఉన్నాయని నిరూపించే పక్కా ఆధారాలను సమర్పించాలని డిమాండ్ చేశారు. నోటీసులు అందిన రెండు రోజుల లోపు ఈ ఆధారాలను బహిరంగంగా చూపించాలని స్పష్టం చేశారు.ఆరోపణలను నిరూపించలేకపోయినా, ఆధారాలు చూపించకపోయినా చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని సజ్జనార్ హెచ్చరించారు. నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు సివిల్ మరియు క్రిమినల్ పరువు నష్టం దావా వేస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు.

కేటీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

భంగం కలిగించినట్లే అని పీసీసీ చీఫ్ తెలిపారు. కేటీఆర్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని వ్యాఖ్యానించారు. 'బట్ట కాల్చి మీద వేసి పారిపోతామంటే కుదరదు. అలీ బాబా 420 దొంగల మాదిరి కేసీఆర్ కుటుంబం దోపిడీ చేసింది. స్టువర్టుపురం దొంగల బ్యాచ్ బీఆర్ఎస్' అని తీవ్రంగా విమర్శించారు.

ఉద్యమ కేసులతో పోల్చొద్దు..

ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదమని, తోడబుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే సమాధానం లేదని మహేశ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తీవ్రమైందని, దీన్ని ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని మహేశ్ గౌడ్ అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో కేవలం మూడు నెలల్లో 547 ఫోన్లు ట్యాప్ అయ్యాయని, తన మిత్రుడి ఫోన్ కూడా ట్యాప్ అయిందని వెల్లడించారు. 'కవితను చెల్లెలుగా ఎప్పుడూ గౌరవిస్తా. కేసీఆర్ కుటుంబంలో తగాదాలకు మూలం వాటాల పంపకంలో తేడా రావడమే. కవిత ఇప్పటికైనా నిజాలు మాట్లాడుతున్నందుకు స్వాగతిస్తున్నాం' అని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. అలాగే ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మార్పు ఉండదని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు.

చైనాతో వ్యాపారం చేస్తే కెనడాకే ప్రమాదం. గోల్డెన్ డోమ్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను కెనడా వ్యతిరేకిస్తోంది. నిజానికి అది వారి దేశాన్ని కూడా రక్షిస్తుంది. దానికి బదులుగా చైనాతో వ్యాపారం చేసేందుకే మొగ్గుచూపుతోంది. చైనా కెనడాని యేడాదిలోనే మింగేస్తుంది.

- డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు

ఎందుకు లీకులు ఇస్తున్నారు?

- ఫోన్లను ట్యాప్ చేశామనే ప్రచారం నిజమేనా?
- మీకు ఏ నటులు ఫిర్యాదు చేశారు?
- ఇప్పుడు మా ఫోన్లు ట్యాప్ కావడం లేదా?
- నా ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారు
- ఇవ్వాల్టి విచారణలో నేను తప్ప ఏ రావూ లేరు
- సింగరేణి టెండర్ల పై హరీష్ ఆధారాలిచ్చినా చర్యలెదుకు లేవు..?
- న్యాయం, ధర్మం, ఖాకీ బుక్ అందరికీ ఒకేరకంగా ఉండాలి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, జనవరి 23: సింగరేణి కుంభకోణంలో సీఎం రేవంత్ బావమరిది కింగ్ పిన్ అని అన్ని ఆధారాలున్నా.. సిట్ ఎందుకు విచారించడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తాను అడిగిన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని కేటీఆర్ చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ అనంతరం కేటీఆర్ తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. కుంభకోణంపై ప్రశ్నించారు. 'రెండేళ్ల అసమర్థ పాలన నుంచి దృష్టి మళ్లించేందుకే కాలక్షేప కథాచిత్రాలు నడుపుతున్నారు. ఎందుకు లీకులు ఇస్తున్నారని సిట్ అధికారులను అడిగాను. సిట్ విచారణకు పూర్తిగా సహకరించాను. ఏవో కొన్ని పేర్లు చెప్పి వాళ్లు తెలుసా అని అడిగారు. అడిగిందే అడిగారు. తిప్పితిప్పి అడిగి చిరాకు పెట్టారు. హీరోయిన్ల పేరుతో దుష్ప్రచారం చేశారు.' అని కేటీఆర్ అన్నారు. 'వారి ఫోన్లను ట్యాప్ చేశామనే ప్రచారం నిజమేనా అని సిట్ ను అడిగా. మీకు ఏ నటులు ఫిర్యాదు చేశారని ప్రశ్నించా. మేం అలాంటి వార్తలు మీడియాకు చెప్పలేదని సిట్ అధికారులు చెప్పారు. ఇప్పుడు మా ఫోన్లు ట్యాప్ కావడం లేదా అని సిట్ ను అడిగా. నా ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారు. తప్పుడు వార్తలు ఇవ్వొద్దని మీడియా సంస్థలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నా. మాకు కూడా కుటుంబాలు ఉన్నాయి.' అని అన్నారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని, సింగరేణి టెండర్ల దొంగలపై హరీష్‌రావు ఆధారాలు ఇచ్చినా.. చర్యలు ఎందుకు లేవు..? స్వయంగా మంత్రి కుమారుడు గూండాగిరి చేస్తున్నా చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. 'సీఎం బావమరిది కింగ్ పిన్ అని ఆధారాలు ఇచ్చినా సిట్ ఎందుకు లేదు. మమ్మల్ని విచారించడంపై లీకులు వండి మీడియకు ఇస్తారు. న్యాయం, ధర్మం, ఖాకీ బుక్ అందరికీ ఒకేరకంగా ఉండాలి. ఈ రోజు నన్ను ఎవరితోనూ కలిసి విచారించలేదు. ఇవ్వాల్టి విచారణలో నా పక్కన ఎవరూ లేరు. నేను తప్ప ఏ రావూ లేరు' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

కేసీఆర్ ఫ్యామిలీని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్‌కు లేదు

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 23: ఫోన్ ట్యాపింగ్ తోపాటు అనేక అవినీతి, అక్రమాలు, అరాచకాలకు పాల్పడినప్పటికీ కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పౌరుషం లేదని, చేతులు ముడుచుకుని కూర్చున్న అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. ఢిల్లీకి ముడుపులు కోసమే ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో సాగదీస్తున్నారని అన్నారు. విచారణ పేరుతో హడావుడి చేసినప్పుడల్లా ఫాంహౌజ్ నుండి ఏఐసీసీకి ముడుపులు వెళుతున్నాయని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి అన్ని ఆధారాలు, సాక్షాలు పోలీసుల వద్ద ఉన్నాయని, తనను విచారణకు పిలిచిన సమయంలో ఆ ఆధారాలను, సాక్షాలను సైతం చూపించారని తెలిపారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు తేలిందన్నారు. అయినా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. శుక్రవారం కరీంనగర్ లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ తీవ్రస్థాయిలో స్పందించారు. 'సిట్ విచారణ టీవీ సీరియల్ లా కొనసాగుతూనే ఉంది. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోతున్నారు. సిట్ అధికారులకు స్వేచ్ఛ ఇవ్వడం లేదు. ప్రభుత్వంలో కొందరు పెద్దలు ఆదేశాలకు అనుగుణంగానే విచారణ చేస్తున్నారు. నిజానికి సిట్ అధికారులు సమర్థులు, నిజాయితీపరులు. కానీ వాళ్లపై ప్రభుత్వం జులుం ప్రదర్శిస్తోంది. ఆ పెద్దలు ఎవరిని పిలవమని అడిగితే వాళ్లనే పిలిచి విచారణ చేస్తున్నారు.' అని అన్నారు. నేనడుగుతున్నా.. కేటీఆర్ ను ఎందుకు విచారణకు పిలిచారు? ఆయన ఫోన్ ట్యాపింగ్ చేయించినందుకు పిలిచారా? లేక ఆయన ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని చెప్పడానికి పిలిచారా? సిరిసిల్ల కేంద్రంగా వార్ రూంను ఏర్పాటు చేసి ఫోన్ ట్యాపింగ్ చేశారని నేను చాలా సార్లు చెప్పానని అన్నారు. యువరాజు కేటీఆర్ ఆడిందే ఆటగా ఫోన్ ట్యాపింగ్ చేయించి బ్రిటీష్ పాలన తరహాలో పాలన చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్ల లావాదేవీలు జరిగాయని, రియల్ ఎస్టేట్ బిల్డర్లు, వ్యాపారులను, సినీ నటులను బెదిరించి కోట్లు దండుకున్నారని ఆరోపించారు. బెదిరించి బీఆర్ఎస్ పార్టీకి ఎలక్టోరల్ బాండ్స్ కొనుగోలు చేయించారని, నా ఫోన్లను, ప్రస్తుత సీఎం, మంత్రుల ఫోన్లతోపాటు జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని అన్నారు. 'కేసీఆర్ కుటుంబమే ఇదంతా చేసింది. అసలు కారకులైన వాళ్లను సాక్షిగా పిలిచి విచారణ పేరుతో వాంగ్మూలం నమోదు చేయడమేంటి? రెండేళ్ల విచారణలో సిట్ సాధించిందేమిటి? ఒక్క రాజకీయ నాయకుడినైనా అరెస్ట్ చేశారా? ఎన్ని ఆస్తులు జప్తు చేశారు? ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు?. స్వయంగా కేసీఆర్ కూతురే తన ఫోన్ ట్యాప్ చేశారని చెప్పారు. మాజీమంత్రి హరీష్ రావు ఆ టైంలో ఏడాదిపాటు ఫోన్ కూడా వాడలేదు. ఇన్ని సాక్షాలు, ఆధారాలున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?' అని ప్రశ్నించారు. ఇకనైనా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే తప్పు చేసిన రాజకీయ నాయకులను, అధికారులను అరెస్ట్ చేయాలన్నారు. మాకు చేతగాదని కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుని సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి లేఖ రాస్తే.. అప్పుడు కేంద్రం చర్యలు తీసుకునేందుకు సిద్ధం అని బండి సంజయ్ తెలిపారు.

వ్యవసాయం ఒక విజ్ఞానం

మొదటి పేజీ తరువాయి

హుజూర్నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు. అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. "వ్యవసాయం ఒక విజ్ఞానమని", గంగా, యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరులను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు.

రాష్ట్రంలో అత్యధికంగా వరి పండిస్తున్నాం

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85% మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. హుజూర్నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, గతంలో 50 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించామని చెప్పారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ, ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్‌వేర్, ఐటి సెక్టార్ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవీర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాజకీయం

పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్

- సీఎం నేతృత్వంలో స్పష్టమైన విజన్‌తో ముందుకు
- ఏస్ టెక్ 2026 ప్రారంభోత్సవంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, జనవరి 23: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 అనే స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర రోడ్డు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా మలిచామన్నారు. హైదరాబాద్ వేదికగా హైటెక్స్‌లో జరుగుతున్న "ఏస్ టెక్ హైదరాబాద్ 2026"కు ముఖ్య అతిథిగామంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఏస్ టెక్ ఫౌండర్, ఛైర్మన్ సుమిత్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన ప్యానల్ డిస్కషన్ లో మంత్రి పాల్గొని ప్యానల్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ప్యానల్ డిస్కషన్ లో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నిర్మాణరంగ ప్రముఖులు ఎస్పీ రెడ్డి, దామోదరన్, ఫైసల్ వోహ్రా, రూపాన రెడ్డి, స్నేహిత్ రెడ్డి మేడ, సుప్రజా రావు, వీర్ ప్రకాశ్ యాదవ్, పార్థ కర్మాకర్ పలువురు పాల్గొన్నారు. ప్యానెల్ డిస్కషన్ లో పలువురు బిల్డర్లు, ఆర్కిటెక్ట్ లు పలు ప్రశ్నలు, సందేహాలను మంత్రి నివృత్తి చేశారు. నిర్మాణ రంగానికి ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహాన్ని మంత్రి ఈ సందర్భంగా వివరించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వివిధ సంస్థల స్టాల్స్ ను మంత్రి ప్రారంభించారు. ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ 2047" అనే స్పష్టమైన విజన్‌తో పనిచేస్తోందని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే మా టార్గెట్ అని అన్నారు. గత ఏడాది భారత్ ఫ్యూచర్ సిటీలో చేసిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ - 2025 చాలా పెద్ద సక్సెస్ అయింది. దాని ద్వారా దాదాపు రూ. 5.75 లక్షల కోట్ల ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చాయని అన్నారు. ఇప్పుడు దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం - 2026 ద్వారా ఇంకా ఎక్కువ ఇన్వెస్ట్‌మెంట్స్ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఏసీ టెక్‌లాంటి ఈవెంట్స్‌వల్ల ప్రపంచంలో ఏం జరుగుతోంది అన్నది మనకు తెలుస్తుందని అన్నారు. బెటర్ లైఫ్, మోర్ జాబ్స్, స్ట్రాంగ్ ఎకానమీ కావాలంటే ట్రాన్స్‌పోర్ట్ చాలా కీలకమైన విషయం అని, అందుకే ప్రభుత్వం హామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడ్) రోడ్ల పాలసీ తీసుకొచ్చిందని అన్నారు. ఫస్ట్ ఫేజ్‌లో 6,000 కిలోమీటర్ల రోడ్లు, దాదాపు రూ. 11,399 కోట్ల ఖర్చుతో డెవలప్ చేయబోతున్నామని తెలిపారు. ఈ ఏసీ టెక్‌ఎడిషన్‌లో 300కి పైగా ఇండియన్ & ఇంటర్నేషనల్ బ్రాండ్లు పాల్గొనడం చాలా హ్యాపీగా ఉందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.



బీఆర్ఎస్ నేతకు అసెంబ్లీ స్పీకర్ నోటీసులు

- రూ.10 కోట్ల నష్ట పరిహారం చెల్లించాలి
- వ్యక్తిగత ప్రతిష్టకు దెబ్బతీయడం, నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆరోపణ

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 23: వికారాబాద్ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ అధ్యక్షుడు మెతుకు ఆనంద్‌కు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ లీగల్ నోటీసులు పంపారు. ఆనంద్ తనపై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించారని నోటీసులలో పేర్కొన్నారు. మానసికంగా క్షోభ పెట్టినందుకు మాజీ ఎమ్మెల్యే రూ.10 కోట్ల నష్ట పరిహారం చెల్లించాలని స్పీకర్ నోటీసుల్లో పేర్కొన్నారు. అలాగే వారం రోజుల్లో బహిరంగంగా తనకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే చట్టం ప్రకారం.. న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అట్టడుగు స్థాయి నుంచి వచ్చి శాసన వ్యవస్థలో అత్యున్నతమైన శాసన సభాపతి హోదాలో తాను ఉన్నానని గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం సహా వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయిస్తున్నానని తెలిపారు. అలాంటి తనపై అసత్య ఆరోపణలతో తన మనసును క్షోభ పెట్టినందుకు మెతుకు ఆనంద్ రూ.10 కోట్ల నష్టపరిహారాన్ని చెల్లించడంతో పాటు ఏడు రోజుల్లో తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని మీడియా వేదికగా బహిరంగ క్షమాపణలు తెలపాలని డిమాండ్ చేశారు. లేకపోతే న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

'సీపీఆర్ శిక్షణ ఉద్యమం' అభినందనీయం

- టీపీసీసీ, చీఫ్‌మహేష్ కుమార్ గౌడ్

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 23: కంజర్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీపీఆర్ శిక్షణ ఉద్యమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి శిక్షణకు సంబంధించిన వాహనాలను ప్రారంభించారు. సీపీఆర్ శిక్షణ ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడే అవగాహన పెంపొందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన ఈ ఉద్యమం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా రైల్వే మిక్స్‌డ్ హై స్కూల్ వార్షికోత్సవం

- ముఖ్య అతిథిగా విచ్చేసిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

ప్రతిపక్షం సిటీబ్యూరో, హైదరాబాద్, జనవరి 23: సౌత్ లాలా గూడలోని రైల్వే మిక్స్‌డ్ హై స్కూల్లో శుక్రవారం వార్షిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల విభాగాల విద్యార్థుల ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, నేటి విద్యార్థులే భవిష్యత్తులో భారతదేశ బాధ్యతాయుతమైన పౌరులని అన్నారు. నైతిక విలువలు, క్రమశిక్షణ, క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలతో విద్యను సమతుల్యం చేయడం ద్వారా మొత్తం శ్రేష్ఠతకు కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉజ్వల భవిష్యత్తును రూపొందించడానికి పాఠశాల అందించే సౌకర్యాలను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన జ్ఞానం, అభ్యాసం, వృద్ధికి అంకితమైన 'ప్రాంగణ' లైబ్రరీని ప్రారంభించారు. తరువాత, ఎస్సీఆర్ డబ్లూడబ్లూఓ అధ్యక్షురాలు వందన శ్రీవాస్తవ 'సమిష్టి' స్పోర్ట్స్ గ్రౌండ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 2025 ఎస్ఎస్‌సి టాపర్లు, వివిధ పాఠ్య కార్యకలాపాల విజేతలతో సహా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ్ కటి, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ, ఎస్సీఆర్ డబ్లూడబ్లూఓ హైదరాబాద్ డివిజన్ అధ్యక్షురాలు ఆశా వర్మ, హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ కట్టా ఆనంద్, రైల్వే మిక్స్‌డ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చిదంబరం విజయ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

35 ఏళ్లలో ఇలాంటి ప్రభుత్వం చూడలేదు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై తలసాని శ్రీనివాస్ యాదవ్ ఫైర్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, జనవరి 23: తెలంగాణలో తుగ్లక్ రాజ్యం నడుస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై తలసాని శ్రీనివాస్ యాదవ్ ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తన 35 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి విచిత్రమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని అన్నారు. రేవంత్ రెడ్డికి అతి చిన్న వయసులో ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందని, కానీ ప్రజలకు మేలు చేసే పాలన కాకుండా రాష్ట్రంలో తుగ్లక్ రాజ్యాన్ని తలపించే విధంగా పాలన సాగుతోందని విమర్శించారు. కాంగ్రెస్ గత ప్రభుత్వ పాలనలో జరిగిన అవినీతిని బయటపెడితే ఒక్కరూ బయట ఉండరని వ్యాఖ్యానించారు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య సమన్వయం లేదని, మంత్రుల ఫోన్లు ట్యాప్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. బొగ్గు వ్యవహారానికి సంబంధించిన ఆధారాలను హరీష్‌రావు బయటపెట్టగానే వెంటనే సిట్ నోటీసులు జారీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒక్క కొత్త ప్రాజెక్ట్ కూడా నిర్మించలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను మాత్రమే ప్రారంభిస్తున్నారని విమర్శించారు. సమ్మక్క-సారక్క జాతర అభివృద్ధిలో ఇన్‌చార్జ్ మంత్రి, స్థానిక మంత్రుల మధ్య గొడవలు జరుగుతున్నాయని అన్నారు. కేసీఆర్ సచివాలయానికి వెళ్లడం లేదని విమర్శించిన వారు ఇప్పుడు తామే వెళ్లడం లేదని ఎద్దేవా చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను అసలు ఉద్దేశానికి భిన్నంగా ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ రాజకీయ నాయకుల చేతిలో ఉండదని, అది అధికారుల పరిధిలోని వ్యవహారమని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 40 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ గెలుచుకుందని, 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. పరిపాలన బాగుంటేనే ప్రజలు ప్రభుత్వాన్ని అంగీకరిస్తారని అన్నారు. పండుగల సమయంలో కూడా పేదల చేతుల్లో డబ్బులు లేవని, కేసీఆర్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఫోర్త్ సిటీ భూమిని ఆది ఫార్మా కోసమే ఉపయోగించాలని, లేదంటే రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హిల్ట్ పాలసీతో దోపిడీకి శ్రీకారం చుట్టారని విమర్శించారు. కేటీఆర్, హరీష్ రావులకు నోటీసులు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికే నష్టం జరుగుతుందని, తాము పారిపోయే వాళ్లు కాదని, ఏ విచారణకైనా సహకరిస్తామని స్పష్టం చేశారు. తమ పాలన అంత చెడుగా ఉంటే కాంగ్రెస్ ఎలా అధికారంలోకి వచ్చిందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ జరగడం లేదని ఒక్క మంత్రి లేదా ఎమ్మెల్యే చెప్పగలరా అని సవాల్ విసిరారు. ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్ రోజు కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వెళ్తే హాలిడే అని చెప్పారని, ఆ రోజే పోలీసులకు కూడా హాలిడే ఉంటుందని తెలిసిందని అన్నారు. దావోస్ పర్యటనతో పెట్టుబడులు వస్తాయని చెబుతున్నా అవి కేవలం ప్రకటనలకే పరిమితమవుతాయని వ్యాఖ్యానించారు. ప్రజలు త్వరలోనే ప్రభుత్వానికి కుండబద్దలు కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తలసాని హెచ్చరించారు.

గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్

అవార్డు గ్రహీతలు వీరే

- 26న ఎట్‌హోం కార్యక్రమంలో ప్రదానం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్ జనవరి 23: 2025 సంవత్సరానికి గాను మహిళా సాధికారత, గిరిజన అభివృద్ధి, రూరల్ హెల్త్ & మెడిరల్ ఫిలాంత్రపీ, కార్పొరేట్ వాలంటీరింగ్ అనే నాలుగు రంగాలలో విశేష స్వచ్ఛంద సేవలు అందించిన వ్యక్తులు మరియు సంస్థలను గుర్తించి వారికి "గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్" ప్రదానం చేయాలని నిర్ణయించారు. నవంబర్ 2025లో సంబంధిత రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వ్యక్తులు మరియు సంస్థల నుండి ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాలలో నామినేషన్లు ఆహ్వానించారు. 2025 సంవత్సరానికి అవార్డుల కోసం ఎంపికైన వారి పేర్లను వెల్లడించారు. అవార్డుకు ఎంపికైన వారిలో రమాదేవి కన్నెగంటి(మహిళా సాధికారత), తోడసం కైలాస్(గిరిజన అభివృద్ధి), డా. ప్రద్యుత్ వాఘే (రూరల్ హెల్త్, మెడిరల్ ఫిలాంత్రపీ), వి. రాజన్న (కార్పొరేట్ వాలంటీరింగ్) ఉన్నారు. అలాగే ఎంపికైన సంస్థల్లో సాయి సోషల్ ఎంపవర్‌మెంట్ సొసైటీ (మహిళా సాధికారత), గట్టుమల్ల (వి) (గిరిజన అభివృద్ధి), రామదేవ్‌రావు హాస్పిటల్ (రూరల్ హెల్త్ & మెడిరల్ ఫిలాంత్రపీ), గివ్ ఫర్ సొసైటీ (కార్పొరేట్ వాలంటీరింగ్) ఉన్నాయి. ప్రతి అవార్డుకు రూ.2,00,000/ నగదు బహుమతి, అవార్డు గ్రహీతల విశిష్ట సేవలను గుర్తించే ప్రశంసా పత్రం అందిస్తారు. ఈ అవార్డులను 26న లోక్ భవన్, హైదరాబాద్‌లో 'ఎట్ హోం' కార్యక్రమంలో గవర్నర్ ప్రదానం చేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

మత్తులేని మహానగరమే లక్ష్యంగా ఉద్యమిద్దాం

- సయ్యిద్ షుజాతుల్లా హుసైనీ పిలుపు

ప్రతిపక్షం, హైదరాబాద్, జనవరి 23: "మత్తులేని మహానగరమే మనందరి లక్ష్యం కావాలి.. డ్రగ్స్ రక్కసిని తరిమికొట్టేందుకు ప్రతి పౌరుడు ఒక సైనికుడిలా ఉద్యమించాలి"అని జమాఅతె ఇస్లామీ హింద్ టోలీచౌకీ అధ్యక్షులు సయ్యిద్ షుజాతుల్లా హుసైనీ పిలుపునిచ్చారు. సమాజంలో నైతిక విలువలు పడిపోకుండా, మనుషుల మధ్య అనురాగాలను పెంచే 'మానవత్వాన్ని కాపాడుకుందాం' అనే బృహత్తర ప్రచార ఉద్యమంలో భాగంగా ఈ మాదకద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు.

మానవత్వం వర్ధిల్లాలంటే.. మత్తు వీడాలి

కేవలం చట్టాలతోనే కాకుండా, మనిషిలోని మానవత్వాన్ని మేల్కొల్పడం ద్వారానే డ్రగ్స్ వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపగలమని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే, టోలీచౌకీ డివిజన్ వ్యాప్తంగా జనవరి 18 నుండి 31 వరకు పక్షం రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యమ కార్యాచరణను సంస్థ అధ్యక్షులు షుజాతుల్లా హుసైనీ, కార్యదర్శి అబ్దుల్ మాజిద్‌లు గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫైజ్‌కు వివరించారు.

ప్రజాక్షేత్రంలో చైతన్య తరంగాలు

"డ్రగ్స్ వద్దు - జీవితమే ముద్దు" అనే నినాదంతో సాగుతున్న ఈ ప్రచారం ప్రజల గుండెలను తడుతోంది. వీధి నాటకాలు & ప్రదర్శనలు: మత్తు వల్ల పచ్చని సంసారాలు కూలిపోతున్న దృశ్యాలను వీధి నాటకాల ద్వారా ప్రదర్శిస్తూ, మానవతా విలువలను కాపాడుకోవాలని కోరుతున్నారు. కార్నర్ మీటింగులు: కూడళ్లలో సమావేశాలు ఏర్పాటు చేసి, డ్రగ్స్ వల్ల సమాజానికి జరిగే వినాశనాన్ని వివరిస్తున్నారు. ప్రతి ఇంటికీ అవగాహన సందేశాలను చేరువ చేస్తూ, ప్రజలను ఈ యుద్ధంలో భాగస్వాములను చేస్తున్నారు. విద్యార్థులు దారి తప్పకుండా చూసేందుకు ఉపాధ్యాయులతో ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నారు. కేవలం చదువు మాత్రమే కాదు, విలువలతో కూడిన జీవితం ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించాలని ఉపాధ్యాయులను కోరుతున్నారు.

సింగరేణిలో భారీ కుంభకోణాలు

- సీఎం బావమరిది కోసమే డైవర్షన్ పాలిటిక్స్
- మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణలు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, జనవరి 23: సింగరేణి కాలరీస్‌లో జరుగుతున్న అవినీతి వ్యవహారాలను కప్పిపుచ్చుకునేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్ఐటీ అంటే ఇక స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం కాదని, 'స్క్రిప్టెడ్ ఇన్వెస్టిగేషన్ టీం'గా మారిందన్నారు. వాస్తవాలకు భిన్నంగా మీడియాకు లీకులు ఇస్తూ వ్యక్తిత్వ హననం చేస్తున్నారని ఆరోపించారు. లీకుల ఆధారంగా వార్తలు ప్రసారం చేసే ముందు మీడియా సంస్థలు క్రాస్ చెక్ చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి అవినీతి వ్యవహారాల వెనుక ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి ఉన్నారని హరీష్ రావు ఆరోపించారు. ఒకప్పుడు 'తెలంగాణ సిరుల గని'గా పేరొందిన సింగరేణి, ప్రస్తుతం 'సృజన్ గని'గా మారిందని విమర్శించారు. సృజన్ రెడ్డి వ్యవహారాలను ఆధారాలతో బయటపెట్టినందుకే తమపై ఎస్ఐటీ నోటీసులు ఇస్తున్నారని తెలిపారు.

సోలార్ పవర్ ప్లాంట్లలో అవినీతి

సింగరేణిలో సోలార్ పవర్ ప్రాజెక్టుల పేరుతో భారీ కుంభకోణాలు జరిగాయని హరీష్ రావు పేర్కొన్నారు. 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ టెండర్‌ను మూడు వేర్వేరు సైట్లుగా కాకుండా ఒకే టెండర్‌గా పిలిచి, ఎమ్మెస్ఎంఈలు పాల్గొనకుండా 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధన పెట్టి తమకు అనుకూలమైన కంపెనీలకు కట్టబెట్టారని ఆరోపించారు. దీనివల్ల సుమారు రూ.200 కోట్లకు పైగా అదనపు భారం సింగరేణిపై పడిందన్నారు. ఇక 67 మెగావాట్ల మరో సోలార్ పవర్ ప్రాజెక్ట్‌లోనూ నేషనల్ అవరేజ్ కంటే రెట్టింపు ధరకు టెండర్ కేటాయించారని, మొత్తం రూ.500 కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిగాయని ఆరోపించారు. ఈ సోలార్ స్కామ్ రామగుండంలో జరిగిందని స్పష్టం చేశారు. సింగరేణిలో జిలెటిన్ స్టిక్స్ కొనుగోలులో 30 శాతం అధిక ధరకు కొనుగోలు చేయాలంటూ అధికారులపై ఒత్తిడి తెచ్చారని, ఇందుకు నిరాకరించిన డైరెక్టర్లు పదవులు కోల్పోయారని హరీష్ రావు ఆరోపించారు. అలాగే ప్రకాశం గని, శ్రీరాంపూర్ ఓబీ టెండర్లలోనూ సైట్ విజిట్ సర్టిఫికెట్ పేరుతో అవకతవకలు జరిగాయని తెలిపారు. శ్రీరాంపూర్ ఓబీ టెండర్‌ను ఏడుసార్లు వాయిదా వేయడం వెనుక అక్రమ సెటిల్‌మెంట్లే కారణమని ఆరోపించారు.

పూర్తి స్థాయి విచారణకు డిమాండ్

సింగరేణిలో జరిగిన అన్ని టెండర్లను తక్షణమే రద్దు చేసి, సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి నిజాయితీ నిరూపించుకోవాలంటే తన బావమరిది సృజన్ రెడ్డిపై ఎస్ఐటీ వేయాలని సవాల్ విసిరారు. సింగరేణి అవినీతి వ్యవహారాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయని, ఇప్పటికే కోల్ మినిస్ట్రీ అత్యవసర సమావేశం నిర్వహించిందని తెలిపారు. ఈ కుంభకోణాలతో తెలంగాణ ప్రతిష్టకు తీవ్ర నష్టం వాటిల్లిందని హరీష్‌రావు వ్యాఖ్యానించారు.

బంగ్లాదేశ్‌లో యూనస్ ప్రభుత్వాన్ని కూలదోయాలి. యూనస్ ఫాసిస్ట్, దేశద్రోహి. ఆయన నేతృత్వంలోని ప్రభుత్వం విదేశాలకు సేవ చేసే కీలుబొమ్మ. దేశప్రజలంతా ఐక్యంగా ఉండాలి. గతేడాది జరిగిన హింసాత్మక ఘటనలపై యూఎన్‌లో ఇన్వెస్టిగేషన్ చేయించాలి.

- షేక్ హసీనా, బంగ్లాదేశ్ మాజీ ప్రధాని

ఓపెన్ వాయిస్

క్షణిక సుఖాల ప్రకంపనలతో కూలుతున్న కుటుంబాలు

మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు అనే పాటను కవి అందెశ్రీ ఎప్పుడో రాసిన పాట నేటి సమాజ దృశ్యానికి అద్దంపడుతోంది. ఆర్థిక సంబంధాలతో ముడిపడి ఉన్న సమాజంలో మానవత్వం ఎప్పుడో మంటగలిసింది. ఆస్తి కోసమో, సుఖం కోసమో క్షణికావేశంలో చంపేసేదాకా వెళ్తున్నారు. భర్తను చంపిన భార్య.. భార్యను చంపిన భర్త.. ఆస్తి కోసం తండ్రి అంత్యక్రియలను నిలిపివేశాడొక కొడుకు... ఇవే కనిపిస్తున్నాయి. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భావించి ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య.. ప్రియురాలితో కలిసి జీవించేందుకు భార్య ప్రాణాలు తీసిన భర్త! ఇటీవలికాలంలో తరచుగా కనిపిస్తున్న, వినిపిస్తున్న వార్తలివి..! భర్త ఎల్లప్పుడూ తిడతాడనో.. భార్య సాధిస్తోందనో.. కారణాలేవైనాగానీ ఇతరుల పట్ల ఆకర్షితులవుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. వివాహేతర బంధాలు కాపురాల్లో చిచ్చు పెడుతున్నాయి. నిండు సంసారాల్లో నిప్పులు పోస్తున్నాయి. బంధుమిత్రుల ఆశీస్సులతో అల్లుకున్న పవిత్ర బంధం క్షణిక సుఖాల ప్రకంపనలతో కుప్పకూలుతోంది. వలచినవారి కోసం కట్టుకున్నవారే కాలయములుగా మారడం.. జీవిత భాగస్వామిని అత్యంత క్రూరంగా చంపి.. శవాన్ని ముక్కలు చేయడం, తగలబెట్టేయడం, రాళ్లు కట్టి జలసమాధి చేయడం ఆందోళన కలిగిస్తోంది. కడకంటా ఒకరికొకరు తోడుండాల్సిన దంపతులు.. తాత్కాలిక ఆకర్షణలకు లోనై ప్రాణాలు తీసే స్థాయికి దిగజారడం సామాజిక విలువల పతనానికి అద్దం పడుతోంది. వివాహేతర సంబంధాల కారణంగా ఒళ్లు గగుర్పొడిచే ఇలాంటి అత్యంత క్రూరమైన హత్యలు గత ఏడాది కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో 705 నమోదయ్యాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. తెలుగు గడ్డపై రోజుకో చోట నమోదవుతున్న ఈ తరహా దారుణహత్యలు, అక్రమ సంబంధాల నేపథ్యంలో జరుగుతున్న ఘోరాలు సమాజానికి ఒక హెచ్చరికను పంపిస్తున్నాయి. గడిచిన ఐదేళ్ల కాలంలో (2021 నుంచి 2025 నడుమ) ఈ తరహాలో 2,725 హత్యలు జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నమోదైన మొత్తం హత్య కేసుల్లో 20 నుంచి 25 వరకు ఈ తరహావే ఉంటున్నాయి. టీవీలు, ఓటీటీలు, సోషల్ మీడియా.. ఇవేవీ లేని కాలంలో భార్యాభర్తల మధ్యే కాదు, కుటుంబంలో అందరి మధ్య అనుబంధాలు, ఆత్మీయతలు ఉండేవి! ఇంటి హాల్లోకి టీవీలు, వాటికి కేబుల్ కనెక్షన్లు వచ్చాక.. ఒకరితో మరొకరు మాట్లాడుకోవడం తగ్గింది. ఆ టీవీలతోపాటు ఫోన్లు సైతం బెడ్‌రూమ్‌లోకీ చొచ్చుకొచ్చాక.. జీవితాల్లోకి సోషల్ మీడియా భూతం ప్రవేశించాక.. ఎవరి లోకం వారిదే అన్నట్టుగా తయారైంది. సోషల్ మీడియాలో వచ్చే లైక్‌లు, కామెంట్‌లు నిజమైన ప్రేమ అని భ్రమపడుతున్నారు. ఆ మాయలో పడి నూరేళ్ల బంధాన్ని కాలరాస్తున్నారు. 60 శాతం వివాహేతర సంబంధాలకు కారణం స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియానే అని తేలుతోంది! సినిమాలు, వెబ్ సిరీస్‌లలో విచ్చలవిడి లైంగిక సంబంధాలను ఒక గొప్ప జీవనశైలిగా చూపడం, నేరం చేసి ఎలా తప్పించుకోవాలో విశదీకరించడం బలహీన మనస్తత్వం గలవారిని ప్రభావితం చేస్తోంది. హత్యలను గ్లామరైజ్ చేయడం వల్ల.. తప్పు చేసినా దొరకకుండా ఉండొచ్చనే భ్రమలో చాలా మంది నేరాలకు పాల్పడుతున్నారు. జీవిత భాగస్వామి నచ్చకపోతే.. వేరొకరితో బంధమే కావాలని బలంగా అనిపిస్తే.. విడాకులు తీసుకోవచ్చు. భార్యాభర్తల్లో ఎవరో ఒకరు వేసే తప్పటడుగు.. వారి పిల్లల పాలిట శాపంగా మారుతోంది. వివాహేతర సంబంధాల వల్ల ఎక్కువగా నష్టపోతోంది అమాయకమైన పిల్లలే. గత ఐదేళ్లలో ఈ తరహా హత్యల వల్ల దాదాపు 2500 మందికి పిల్లలు అనాథలయ్యారని గణాంకాలు చెబుతున్నాయి. 'తల్లిని చంపి తండ్రి (లేదా) తండ్రిని చంపి తల్లి జైలుకు వెళ్తే.. ఆ పిల్లల పరిస్థితి ఏమిటి? ఏం పాపం చేశారని వారికి శిక్ష అనే ఆలోచనే మనసులను కలచివేస్తుంది. అమ్మానాన్నల్లో ఒకరు కాటికి.. మరొకరు జైలుకు వెళ్తే.. ఆ పిల్లల గోడు ఎవరికి వినబడుతుంది? తల్లిదండ్రుల మధ్య గొడవలు, ఒకరిని ఒకరు చంపుకోవడం చూసిన ఆ పసి మనసులు ఎంతగాయపడతాయో కదా! రేపటి పౌరులుగా ఎదగాల్సిన పిల్లలు.. అనాథలుగా మారి నేరగాళ్ల నీడలో పెరిగితే? పెరిగి పెద్దయ్యాక నేరగాళ్లుగా మారితే.. ఆ తప్పెవరిది? వివాహేతర సంబంధాల నేపథ్యంలో జరుగుతున్న హత్యల ఉపద్రవం నుంచి బయటపడాలంటే.. మన ఆలోచన తీరు మారాలి. భాగస్వామిపై అనుమానం కలిగితే నిఘా పెట్టడం మానేసి నేరుగా మాట్లాడాలి. మనస్పర్థలు వస్తే.. మూడో వ్యక్తితో కాకుండా భాగస్వామితో చర్చించాలి. సమస్య తీవ్రమైతే కౌన్సెలింగ్‌ను ఆశ్రయించాలి. ఫోన్లను పక్కన పెట్టి.. భాగస్వామితో, పిల్లలతో ఎక్కువ సమయం గడపాలి. చిన్నతనం నుంచే కుటుంబ వ్యవస్థ పట్ల పిల్లల్లో గౌరవాన్ని పెంచాలి. భాగస్వామి తప్పు చేశారని తెలిసినప్పుడు (లేదా) వారికి బదులుగా వేరొకరు నచ్చినప్పుడు.. చట్టబద్ధంగా విడాకులు తీసుకుని విడిపోయే అవకాశం కూడా ఉంటుంది. హత్య చేసి జీవితాన్ని నాశనం చేసుకోవడం పరిష్కారం కాదు. ఆవేశంలో చేసే హత్యలు జీవితాన్ని జైలు గోడల మధ్య బంధిస్తాయి.. పిల్లల భవిష్యత్తును అంధకారం చేస్తాయి.

ప్రతిపక్షం
హైదరాబాద్
శనివారం
24.01.2026

వినూత్నంగా 77వ గణతంత్ర వేడుకలు

ప్రతి యేటా గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ సర్వసాధారణమే అయినప్పటికీ, నవంబర్ 7, 1875న బంకిం చంద్ర ఛటర్జీ రాసిన 'వందేమాతరం' గేయం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, నవంబర్ 7, 2025 నుండి నవంబర్ 7, 2026 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.

యేచన్ చంద్ర శేఖర్
8885050822

స్వాతంత్ర్యానంతరం, సుదీర్ఘ లిఖిత భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి భారతదేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన జనవరి 26, 1950న తొలి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భారత పౌరసత్వం కలిగిన మొట్టమొదటి మరియు చిట్టచివరి భారత గవర్నర్ జనరల్ చక్రవర్తుల రాజగోపాలాచారి (సి రాజాజీ) నుండి అధికార పగ్గాలను డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ స్వీకరించి దేశ మొట్ట మొదటి రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయగా, 21 తుపాకులతో వందన సమర్పణ గావించి, త్రివర్ణ పతాకావిష్కరణ చేసి దేశం యొక్క నూతన స్వపరిపాలన యుగానికి ప్రతీకగా ఉత్సవ కవాతు నిర్వహించారు. ప్రతి యేటా గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ సర్వసాధారణమే అయినప్పటికీ, నవంబర్ 7, 1875న బంకిం చంద్ర ఛటర్జీ రాసిన 'వందేమాతరం' గేయం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, నవంబర్ 7, 2025 నుండి నవంబర్ 7, 2026 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.

ఈ ఏడాది వేడుకల ప్రత్యేకత

1950 నాటి మొదటి గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన కవాతులో మూడు సాయుధ దళాలు మరియు పోలీసు విభాగానికి చెందిన సుమారు 3,000 మంది అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలు వందేమాతరం ప్రత్యేక ఇతివృత్తంగా భారీ ఎత్తున ప్రజల భాగస్వామ్యం మరియు సాంస్కృతిక ప్రదర్శనలతో "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" మరియు "ఆత్మనిర్భర్ భారత్" స్ఫూర్తిని ప్రతిబింబించేలా రూపొందించబడింది. 1923లో రూపొందించిన, వందేమాతరం పద్యాలను ప్రతిబింబించే చిత్రాలను కర్తవ్య పథ్ వెంబడి ప్రదర్శించనున్నారు. పుష్పాలంకరణలు, ఆహ్వాన పత్రికలు, వీడియోలు మరియు శకటాలు కూడా ఈ ఇతివృత్తాన్ని ప్రతిబింబిస్తాయి. దేశ చరిత్రలోనే మొదటిసారిగా, భారత సైన్యం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రత్యేకించి యుద్ధభూమిలో ప్రణాళికాబద్ధంగా బలగాలను మొహరించినట్లు కవాతు బృందాలు, ఆధునిక ఆయుధ వ్యవస్థలు, డ్రోన్‌లు, ట్యాంకులు మరియు క్షిపణి వేదికలను (బ్యాటిల్ అర్రే ఫార్మేషన్) ప్రదర్శిస్తాయి. ఈ బృందాలు ప్రచ్ఛన్న యుద్ధంలో ఉపయోగించే అన్ని అస్త్రశస్త్రాలను ధరించి చూపరులకు భారత సైన్యం యొక్క సర్వసన్నద్ధత పట్ల అవగాహన కలిగేలా చేస్తారు. భారత వైమానిక దళం నిర్వహించే ఫ్లైపాస్ట్‌లో పాల్గొనే విమానాలు మరియు హెలికాప్టర్లు వివిధ ఆకృతులతో చూపరులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తాయి. ఫ్లైపాస్ట్‌లో 2 రఫెల్, 2 మిగ్ 29, 2 సుఖోయ్ 30 మరియు ఒక జాగ్వార్ ఫైటర్ జెట్‌లతో సహా 29 విమానాలు సిందూర్ అనే ఆకారంలో ఎగురుతూ, ఏప్రిల్ 22, 2025 నాటి పహల్గామ్ దాడిలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్న ఉన్మాద చర్యకు ప్రతీకారంగా భారత సైన్యం విజయవంతంగా చేపట్టిన "ఆపరేషన్ సిందూర్" సైనిక చర్య యొక్క స్ఫూర్తిని సాక్షాత్కరించనుంది.

భారత సైన్యంలో "నారీ శక్తి"

ఈ గణతంత్ర దినోత్సవ కవాతులో భారతదేశపు మొట్టమొదటి మహిళా రుద్ర సాయుధ హెలికాప్టర్ పైలట్ కెప్టెన్ హంసా శర్మ, 251వ ఆర్మీ ఏవియేషన్ స్క్వాడ్రన్‌కు నాయకత్వం వహించనుండడం భారత సైన్యం యొక్క సుస్థిర అభి

వృద్ధికి, నాయకత్వానికి, సామర్థ్యానికి మరియు పోరాట సంసిద్ధతకు చారిత్రాత్మక చిహ్నంగా నిలవనుంది. కర్తవ్య పథ్‌లో జరిగే 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ యొక్క పూర్తి పురుషుల బృందానికి అసిస్టెంట్ కమాండెంట్ సిమ్రాన్ బాలా నాయకత్వం వహించి, ఈ అరుదైన గౌరవం దక్కించుకున్న మొదటి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించనున్నారు. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్పిఎఫ్), మరియు సశస్త్ర సీమా బల్ (ఎస్ ఎస్ బి) లకు చెందిన మహిళా బృందాలు ప్రదర్శించే సాహసోపేతమైన మానవ పిరమిడ్‌లు మరియు 'లోటస్' (కమలం) నిర్మాణంతో సహా సంక్లిష్టమైన, అధికవేగవంతమైన మరియు ఖచ్చితమైన మోటార్ సైకిల్ విన్యాసాల నిర్మాణాలు నారి శక్తి (మహిళా శక్తి) ఇతివృత్తాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ ప్రదర్శనలు గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ప్రధాన ఆకర్షణగా నిలవడమే కాక భారతదేశ పారామిలిటరీ దళాలలో మహిళల నైపుణ్యం, ధైర్యం మరియు శిక్షణకు అద్దం పడుతుంది.

యానిమల్ కంటింజెంట్

గణతంత్ర దినోత్సవ వేడుకల చరిత్రలో తొలిసారిగా, భారత సైన్యం యొక్క జంతు దళం (యానిమల్ కంటింజెంట్) ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ కవాతులో పాల్గొంటుంది. ఈ సందర్భంగా ఆర్మీ రీమౌంట్ మరియు వెటర్నరీ కార్ప్స్ (ఆర్విసి) నుండి ఒక ప్రత్యేక దళాన్ని ఎంపిక చేశారు. భౌగోళికంగా మరియు వాతావరణ రీత్యా అత్యంత సవాలుతో కూడిన దేశ సరిహద్దులను కాపాడటంలో జంతువులు పోషించే కీలక పాత్రను ప్రదర్శించడం ఈ చొరవ యొక్క ఉద్దేశ్యం. ఈ దళంలో రెండు బాక్ట్రియన్ ఒంటెలు, నాలుగు జాంస్కారీ పోనీలు, నాలుగు రాప్టర్లు, పది భారతీయ జాతి ఆర్మీ శునకాలతో పాటు ప్రస్తుతం క్రియాశీల సేవలో ఉన్న ఆరు సాంప్రదాయ సైనిక శునకాల వంటి విభిన్న జంతువుల సమూహం ఉంటుంది.

రోబోట్‌లు

ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత సైన్యం ప్రదర్శించనున్న తుపాకులు సంధించిన (రైఫిల్‌మౌంటెడ్) రోబోట్‌లు భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న సైనిక సాంకేతికతను ఆవిష్కరించనుంది. ఈ భవిష్యత్ యుద్ధభూమి ఆవిష్కరణతో పాటు, రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డిఆర్డిఓ) తన దీర్ఘశ్రేణి యాంటీ షిప్ హైపర్సోనిక్ గ్లైడ్ క్షిపణిని కూడా ఆవిష్కరించనుంది. ఇది భారతదేశం స్వదేశీ రక్షణ సామర్థ్యాలపై సారిస్తున్న సునిశిత దృష్టిని ప్రస్ఫుటం చేస్తుంది. భారత సైన్యం ఇప్పటికే అధికారికంగా ప్రవేశపెట్టిన 100 మల్టీయుటిలిటీ లెగ్డ్ ఎక్విప్‌మెంట్ (రోబోటిక్ శునకాల లాగా కనిపించే మ్యూల్స్) రోబోటిక్‌లు భారత సైన్యం యొక్క అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగానికి మరియు మానవరహిత యుద్ధభూమి మద్దతు వైపు నిర్ణయాత్మక మార్పుకు మద్దతుగా నిలుస్తాయి. మౌంటెడ్ ఆయుధాలు, సెన్సార్లు మరియు నిఘా పరికరాలను మోసుకెళ్లగల సామర్థ్యం కలిగిన ఈ రోబోలు సైనికులు తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న అధిక ప్రమాదకర వాతావరణంలో పనిచేయడానికి ఉద్దేశించబడ్డాయి.

ప్రత్యేక అతిథులు మరియు పౌరుల భాగస్వామ్యం

ఈసారి గణతంత్ర దినోత్సవ వేడుకలకు వివిధ రంగాల నుండి దాదాపు 10,000 మంది ప్రజలు కవాతుకు ప్రత్యేక అతిథులుగా హాజరవుతారు. వీరిలో రైతులు, శాస్త్రవేత్తలు, విభిన్న పరిశ్రమల వ్యవస్థాపకులు, విద్యార్థులు, క్రీడాకారులు, మహిళా స్వయం సహాయక బృంద సభ్యులు, చేతి వృత్తులవారు, కార్మికులు, స్వచ్ఛంద సేవకులు మరియు వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారు. అంతేకాదు, పదవీ విరమణ కేవలం పదవికి మాత్రమే కానీ దేశ సేవకు కాదు అని అర్థం స్ఫురించే విధంగా భారత వైమానిక దళం నిర్వహించే మాజీ సైనికులు మరియు ప్రత్యేక అనుభవజ్ఞుల శకటం కూడా కవాతులో భాగంగా ఉంటుంది. ఇది మాజీ సైనిక సిబ్బంది సహకారానికి గౌరవసూచకంగా నిలుస్తుంది.

విదేశీ ముఖ్య అతిథులు

యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా మరియు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ 2026 గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. వారి ఉనికి భారతదేశం యొక్క పెరుగుతున్న ప్రపంచ భాగస్వామ్యాలను మరియు ఐరోపాతో దౌత్య సంబంధాలను చాటిచెబుతుంది.

**(వ్యాస రచయిత మాజీ రాష్ట్ర కార్యదర్శి
ది భారత్ స్కౌట్స్ & గైడ్స్, తెలంగాణ)**

రచయితలకు మనవి

ప్రతిపక్షం ఎడిట్ పేజీ 'ఓపెన్ వాయిస్'కు, సాహిత్య పేజీ 'బహుళ'కు తమ రచనలు పంపగోరువారు ఈ కింది చిరునామాకు పంపించగలరు. వీలును బట్టి ప్రచురించగలము. పుస్తక సమీక్షకులు మా చిరునామాకు పోస్టు ద్వారా గానీ, కొరియర్ ద్వారా గానీ రెండు పుస్తకములు తప్పక పంపించగలరు.

రచనలు పంపాల్సిన చిరునామా

ppbahula@gmail.com
9010223917

ADRESS
Editor,
Prathipaksham,
Telugu Daily
8-1-284/
OU/521/7/9,
OU Colony,
Shaikpet,
Hyderabad,
Telangana
500008

సమాన అవకాశాలకు దూరమే..

సంపతి రమేష్ మహారాజ్
7989579428

సృష్టిలో ఆడపిల్లకు ప్రత్యేకమైన స్థానం ఉన్నది. కుటుంబ సంబంధాలు, ప్రేమాభిమానాలు, సహనం, త్యాగం, మానవీయ విలువలకు ఆడపిల్లలు ఆధారస్తంభాలు. వారికి కల్పించే అవకాశాలతోనే సమాజ పురోగతి ఆధారపడుతుంది. ఈ క్రమంలో ప్రతి ఏటా జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటారు. భారత ప్రభుత్వం 2008 నుంచి మహిళా & శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. భారత రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాలు ద్వారా ఇందిరా గాంధీ మొదటి మహిళా ప్రధానమంత్రిగా జనవరి 24న ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బాలిక దినోత్సవం జరుపుకుంటారు. బాలికలు హక్కులు, విద్య, ఆరోగ్యం, బాల్య వివాహం, సామాజిక వివక్ష వంటి సవాళ్లను చర్చించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. నేటి ఆధునిక ప్రపంచంలో బాలికలు అనేక రంగాల్లో దూసుకుపోతున్నప్పటికీ...సామాజికంగా సవాళ్లను కూడా ఎదుర్కొంటున్నారు. విద్య, ఆరోగ్యం, భద్రత, జీవిత నాణ్యతలో ఇంకా వివక్షత కొనసాగుతుంది. ముఖ్యంగా వీటి ప్రభావం దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల బాలికలపై అధికంగా ఉంది. భారతదేశంలో బాలికలు బాలురుతో సమానంగా సమాజంలో వారు విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి అవకాశాలకు నోచుకోలేకపోతున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (NFHS) 5 ప్రకారం , 15-49 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో 57 శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. దాదాపు 5 మంది స్త్రీలలో ఒకరు తక్కువ బరువుతో ఉన్నారు. ఈ సమస్యలు తల్లి, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. స్త్రీలకు ఋతుస్రావం, గర్భధారణ, చనుబాలిచ్చే సమయంలో అధిక పోషక అవసరం. గిరిజన ప్రాంతాల్లో బడికెళ్లాల్సిన బాలికలు పెళ్లి పీటలెక్కుతున్నారు. చదువు, ఆటపాటలతో హాయిగా గడపాల్సిన ఈడులో గర్భం దాల్చుతుండడంతో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ఇటీవల కాలంలో ప్రేమ వివాహాలు బాలికలపై తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. యుక్త వయసులో క్షణికావేశంతో ఇంటిని వదిలి వివాహం చేసుకోవడంతో కుటుంబం మద్దతు కోల్పోయి మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాలికలను పుట్టకుండానే నిరోధించే చర్యలు చాపకింద నీరులా కొనసాగుతున్నాయి. ఇప్పటికీ బాలికలని లింగ నిష్పత్తి పలు రాష్ట్రాల్లో సమానస్థితికి చేరలేదు. పితృస్వామ్య భావజాలమే దీనికి కారణం. అశ్లీల చిత్రాలు, మానవ అక్రమ రవాణాలో మహిళలు, బాలికలే బాధితులు. దీంతో లైంగిక దుశ్చర్యలకు బలవుతున్నారు. ఈ సమస్యలన్ని

ప్రధానంగా వెనుకబడి అట్టడుగు వర్గాలైన బీసీ ,ఎస్సీ ,ఎస్టీ బాలికలు ఎదుర్కొంటున్నారు. పేదరికం, ఆర్థిక సమస్యలే కారణం. ఆ వర్గాల తల్లిదండ్రులు ఇప్పటికీ బాలికలను భారంగానే చూస్తున్నారు. ఇప్పుడిప్పుడే విద్యలో రాణిస్తున్నప్పటికీ బాలికలు ఉన్నత, సాంకేతిక విద్యలో ఆశించిన స్థాయిలో లేరు. భారతదేశంలో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణితం (STEM)గ్రాడ్యుయేట్లలో దాదాపు 43శాతం మంది మహిళలు ఉన్నప్పటికీ ఈ రంగంలోని ఉద్యోగాలలో 14శాతం మాత్రమే ఉన్నారు. ఈ క్రమంలో సిబిఎస్సి ఉడాన్ పథకం ఆర్థిక సహాయం అందిస్తున్నారు. తద్వారా ఇంజినీరింగ్ విద్యలో బాలికల ప్రవేశానికి మద్దతు పలుకుతుంది. 2035 నాటికి ఉన్నత విద్యలో 50 శాతం లింగ సమానత్వాన్ని సాధించాలని నూతన జాతీయ విద్యా విధానం 2020 లక్షిస్తుంది.

విద్యతోనే బాలిక ఎదుగుదల

భారతదేశంలో బాలిక , మహిళ విద్య, అభివృద్ధికి మొట్టమొదట కృషి చేసిన ఆది దంపతులు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే. సావిత్రిబాయి బాలికలకు విద్య బోధించడానికి వెళ్లే సమయంలో ఆధిపత్య కులాలు ఆమెపై రాళ్లు, చెత్త, పశువుల పేడ నీళ్ళు చల్లి తీవ్ర అవమానాలు చేసేవారు. ఆమె కృషి వల్లనే ఈ దేశంలో ఆడపిల్లలు చదువుకొని ఉద్యోగాలు చేస్తున్నారు. రాజ్యాంగం సూచించిన ప్రత్యేక చర్యలతో వారి అభివృద్ధికి బాటలు పడ్డాయి. పదేళ్ల క్రితం పిల్లల లింగ నిష్పత్తి పెంచడం, బాలికల విద్య కొరకు బేటీ బచావో బేటీ పడావో కీలక పథకం తీసుకువచ్చారు. ఈ క్రమంలో లింగ నిష్పత్తి మెరుగుపడింది. మహిళలు సంస్థాగత ప్రసవాలు పెరిగాయి. శ్రామిక శక్తిలో వారి భాగస్వామ్యం పెరుగుతుంది. ఇంకా పురోగతి సాధించాల్సిన అవసరం ఉంది. బాల్య వివాహ నిషేధ చట్టం, 2006 , పోక్సో చట్టం 2012, సుకన్య సమృద్ధి యోజన ,పోషణ్ అభియాన్, మిషన్ వాత్సల్య మొదలైనవి చట్టాలు, పథకాలు ఆడపిల్లల భద్రతకు ఎదుగుదలకు ఉద్దేశించినవి. కానీ క్షేత్రస్థాయి అమలులో లోపాల వల్ల బాలికల పట్ల దుర్విచక్షణ కొనసాగుతుంది. అభివృద్ధికి నోచుకోని అట్టడుగు, అణగారిన వర్గాల బాలిక అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపట్టాలి. పాఠశాల దశలో బాలికల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలి. పోషకాహారాన్ని అందించాలి. ఆర్థిక మద్దతునివ్వాలి. లింగ వివక్షను అంతమొంది సాధికారత వైపు నడిపించాలంటే విద్య కీలకం. ఈ క్రమంలో దేశంలో గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో పాఠశాలకు వెళ్లని బాలికలను విద్యావైపు నడిపించడంలో ఎడ్యుకేట్ గర్ల్స్ అనే స్వచ్ఛంద కృషి అభినందనీయం. దేశవ్యాప్తంగా 30వేల వరకూ అత్యంత మారుమూల గ్రామాలలో సుమారు 20 లక్షల మంది బాలికలకు విద్యనందించింది. ఆ సంస్థ కృషికి గాను గతేడాది రామన్ మెగసెసే అవార్డు వరించింది. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ సంస్థగా 'ది ఫౌండేషన్ టు ఎడ్యుకేట్ గర్ల్స్' చరిత్ర సృష్టించింది. ప్రతి బాలిక సావిత్రిబాయి పూలే త్యాగాలను, పోరాటాలను స్మరించుకొని అభివృద్ధి వైపు ప్రయాణించాలి.

(జనవరి 24, జాతీయ బాలిక దినోత్సవం)
(వ్యాస రచయిత సామాజిక విశ్లేషకులు)

ఆడపిల్ల భారం కాదు.. ఇంటికి భాగ్యం

ముహమ్మద్ ముజాహిద్
9640622076

"ఒక చిన్నారి పాపాయి ఇంట్లోకి అడుగుపెట్టడం అంటే.. సాక్షాత్తూ అల్లాహ్ కారుణ్యం (రహ్మత్) ఆ ఇంటిపై కురిసినట్లే. కుమార్తెలు కేవలం కుటుంబ సభ్యులు మాత్రమే కాదు, వారు తల్లిదండ్రుల చేతులు పట్టుకుని స్వర్గానికి నడిపించే చిన్ని ప్రతిరూపాలు. అంధకారం నిండిన అనాగరిక సమాజంలో, ఆడపిల్ల పుట్టడమే శాపమని భావించిన రోజుల్లో.. కుమార్తెలు 'అల్లాహ్ ప్రసాదించిన అమూల్యమైన బహుమతులు' అని ఇస్లాం ప్రపంచానికి చాటిచెప్పింది. ప్రవక్త ముహమ్మద్ (సఅసం) తన కుమార్తె ఫాతిమా (రజి) పట్ల చూపిన అమితమైన ప్రేమే.. నేటికీ ప్రతి తండ్రికి, ప్రతి ముస్లిం కుటుంబానికి ఒక స్ఫూర్తిదాయక పాఠం. సృష్టికర్త అయిన అల్లాహ్ మానవాళికి ప్రసాదించిన వరాలలో 'సంతానం' అత్యంత తీపినిచ్చే వరం. అందులోనూ కుమార్తెలు 'రహ్మత్' (అల్లాహ్ కారుణ్యం) కు నిదర్శనాలు. 1400 ఏళ్ల క్రితమే, ఆడపిల్ల పుట్టడమే అవమానంగా భావించి ప్రాణాలతో పూడ్చిపెట్టే అనాగరిక అరేబియాలో, ప్రవక్త ముహమ్మద్ (సఅసం) తన కూతురు ఫాతిమా (రజి) రాకను చూసి చిరునవ్వుతో నిలబడి స్వాగతం పలికి, కుమార్తెల గౌరవాన్ని గగనమంత ఎత్తుకు తీసుకెళ్లారు. మనం 2026లో ఉన్నాం, సాంకేతికతలో దూసుకుపోతున్నాం. కానీ, మన ఆలోచనలు మాత్రం ఇంకా ఆనాటి అజ్ఞాన కాలపు (జాహిలియా) నీడలోనే ఉన్నాయి. కొడుకు పుడితే ఇంటికి 'ఆస్తి' అని సంబరపడే సమాజం, కూతురు పుడితే 'బాధ్యత' అని భారంగా నిట్టూరుస్తోంది.

కడుపులోనే చిదిమేస్తున్న కలలు: కొడుకే కావాలనే స్వార్థంతో, ఆడపిల్ల అని తెలియగానే గుట్టుచప్పుడు కాకుండా గర్భస్రావం చేయించుకుంటున్నారు. 2009 19 మధ్య కాలంలో దాదాపు 90 లక్షల మంది ఆడపిల్లలు పుట్టకముందే ఈ భూమిని వదిలి వెళ్లారంటే మన నైతికత ఎంత పతనమైందో అర్థం చేసుకోవచ్చు. 2019లో ప్రతి వెయ్యి మంది మగ శిశువులకు 953 మంది ఆడ శిశువులు ఉంటే, 2021 నాటికి ఆ సంఖ్య 922కి పడిపోయింది. లింగ నిర్ధారణ చేసి, ఆడ పిండాలను తొలగించడం నేడు వ్యాపారంగా మారింది.

మౌనంగా రోదిస్తున్న శిశువుల ప్రశ్న

అల్లాహ్ ఖురాన్‌లో ఎంతో హృద్యంగా మరియు తీవ్రంగా ప్రశ్నిస్తాడు "సజీవంగా పూడ్చిపెట్టబడిన (హత్య చేయబడిన) బాలికను అడిగినప్పుడు ఏ పాపానికి నిన్ను చంపారు? అని..." (ఖురాన్ 81:89). అమ్మ కడుపులో రక్షణ పొందాల్సిన శిశువు, అక్కడ కూడా ప్రాణాలు కోల్పోతుంటే, రేపు తీర్పు దినాన అల్లాహ్ ముందు మనం ఏమి సమాధానం చెబుతాం? దారిద్ర్యం వస్తుందనో, పెళ్లిళ్లు భారం అవుతాయనో ప్రాణాలను హరించడం మహా పాపం.

కుమార్తెలు: మీ స్వర్గానికి ద్వారాలు

ప్రవక్త ముహమ్మద్ (సఅసం) కుమార్తెల విలువను తన మాటలతో, చేతలతో స్వర్ణ అక్షరాలతో లిఖించారు:

రక్షణ కవచాలు: ఎవరైతే ఇద్దరు లేదా ముగ్గురు

కుమార్తెల పట్ల సహనంతో ఉండి, వారిని గౌరవంగా పెంచుతారో, వారు ఆ తల్లిదండ్రులకు నరకాగ్ని నుండి రక్షణగా నిలుస్తారు.

స్వర్గంలో సాన్నిహిత్యం: "ఎవరైతే ఇద్దరు అమ్మాయిలు పెద్దవారయ్యే వరకు వారిని పోషించి సంరక్షిస్తారో, పునరుత్థాన దినమున నేను మరియు అతను ఇలా ఉంటాము" అని తన రెండు వేళ్లను కలిపి చూపారు.

సమానత్వం: కొడుకులకు ఇచ్చే ప్రాధాన్యత, విద్య, ప్రేమ కుమార్తెలకు కూడా ఇవ్వాలి. ఒక కుమార్తెను విద్యావంతురాలిని చేయడం అంటే ఒక తరానికే విజ్ఞానాన్ని అందించడం.

ఆదర్శంగా నిలవండి: మీ కుమార్తెలలో ఆత్మవిశ్వాసం నింపండి. వారికి ఇస్లామిక్ విలువలని, ఆత్మగౌరవాన్ని నేర్పండి. కుమార్తెలు భారం కాదు, వారు ఇంటికి వెలుగును తెచ్చే దీపాలు. వారు అల్లాహ్ పంపిన అతిథులు. వారిని చిరునవ్వుతో ఆహ్వానిద్దాం. లింగ వివక్ష అనే అనాగరికతను రూపుమాపుదాం. గుర్తుంచుకోండి, కుమార్తెను గౌరవించడం అంటే ప్రవక్త (సఅసం) వారసత్వాన్ని గౌరవించడమే! అల్లాహ్ మనందరికీ మన కుమార్తెలను ఉత్తమ ముస్లింలుగా పెంచే భాగ్యాన్ని ప్రసాదించుగాక. ఆమీన్.

ప్రాంతీయం

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యం

- మరో వ్యాపార రంగంలోకి మహిళా సంఘాలు
- ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఫంక్షన్ హాళ్లు
- మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయం
- పాలకుర్తిలో ప్రారంభించిన మంత్రి సీతక్క

ప్రతిపక్షం, పాలకుర్తి, జనవరి 23: "మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి" అనే నినాదంతో మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మహిళలను కోటిశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. శుక్రవారం జనగాం జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి సీతక్క పాలకుర్తి పట్టణంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించి,డీఆర్ డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, స్థానిక శాసనసభ్యులు యశస్విని రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి మహిళ తప్పనిసరిగా ఎస్ హెచ్ జీ సభ్యత్వం తీసుకుని వివిధ వ్యాపారాల్లో భాగస్వామ్యమై ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఎస్ హెచ్ జీ సంఘాలకు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టించే బాధ్యతలు అప్పగించి ఉపాధి కల్పించామని, ధాన్యం కొనుగోలు బాధ్యతను కూడా ఎస్ హెచ్ జీసభ్యులకు అప్పగించామని తెలిపారు. మహిళలు ఎప్పటికీ ఎవరి మీద ఆధారపడకుండా నిలబడేలా ప్రభుత్వం రూ.40 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు పథకంలో ప్రతి నిరుపేద మహిళకు సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో మహిళల పేర మీదే ఇళ్లను మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు.మేడారం జాతరలో కూడా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వ్యాపారాల్లో ఎదిగేందుకు అవకాశాలు కల్పించామని, సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, మొబైల్ వ్యాన్లు, ఫంక్షన్ హాళ్ల అప్పగింతల ద్వారా మహిళలను ప్రతి వ్యాపార రంగంలో భాగస్వాములను చేస్తున్నామని వివరించారు.ఎస్ హెచ్ జీ సభ్యులు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబానికి రూ.10 లక్షల భీమా సొమ్ము, లోన్ భీమా కింద రూ.2 లక్షలు అందేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. సిరిసిల్ల నేతన్నలతో నాణ్యమైన చీరలు తయారు చేయించి గ్రామీణ, పట్టణ మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేశామని చెప్పారు. ఆడపిల్లలను భయపడకుండా చదివించి ఉన్నత కెరీర్‌లో నిలబెట్టే బాధ్యత తల్లిదండ్రులదేనని, ఈ విషయంపై ఎస్ హెచ్ జీ సభ్యులు గ్రామ గ్రామాన అవగాహన కల్పించాలని సూచించారు. "ఒక ఇంటి మహిళ బాగుంటే కుటుంబం బాగుపడుతుంది" అని మంత్రి పేర్కొన్నారు. అనంతరం జనగాం మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి తో కలిసి పలు అభివృద్ధి పనులను మంత్రి సీతక్క ప్రారంభించారు. జనగాం బైపాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఫౌంటెన్ శిల్పాలు, బస్టాండ్ చౌరస్తా జంక్షన్ వద్ద సూర్య నమస్కారాల శిల్పాలను ఆవిష్కరించారు. బతుకమ్మ కుంటలో చేపట్టిన అభివృద్ధి పనులు, మరమ్మతులు, పునరుద్ధరణ పనులు పూర్తయిన ఆర్ అండ్ బి బంగ్లా, వెజ్ & నాన్ వెజ్ మార్కెట్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవో గోపీ రాం, జడ్పీ సీఈఓ మాధురి షా, మున్సిపల్, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు మన బాధ్యత

- అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి

ప్రతిపక్షం, రంగారెడ్డి బ్యూరో, జనవరి 23: ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.చంద్రా రెడ్డి అన్నారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె.చంద్రా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మన భారత దేశం ప్రపంచంలో అతి పెద్దదైన ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని, ఓటు హక్కు విలువ మనతోపాటు, తోటి వారికి తెలియజేయలన్నారు. ఓటును తాత్కాలిక ప్రలోభాలకు లొంగకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మన భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల్లో మనమందరం బాధ్యతగా పాల్గొని ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ 'భారత దేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని మతం, జాతి, కులం వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు చేస్తామని' వివిధ శాఖల అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా గ్రామీణాభివృద్ధి పిడి మరియు స్వీప్ నోడల్ అధికారి శ్రీలత, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభల్లో ఏఐ ఆధారిత 'సభా సార్'

- తెలంగాణ వ్యాప్తంగా 26న అమలు
- తప్పనిసరిగా ఉపయోగించాలని కోరిన కేంద్రం

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 23: రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న నిర్వహించనున్న ప్రత్యేక గ్రామ సభల్లో ఈ 'సభా సార్' ప్లాట్ ఫామ్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలని కేంద్ర ప్రభుత్వం కోరింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులు తమ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులకు 'సభా సార్' వినియోగంపై ఆదేశాలు జారీ చేయాలని కమిషనర్, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ శృతి ఓఝా ఉత్తర్వులు జారీ చేశారు. సభా సార్ వల్ల పరిపాలనా భారం తగ్గి, గ్రామ సభల చర్చల సమగ్ర రికార్డులు డిజిటల్‌గా మారి, సమయానికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ గ్రామ సభల డాక్యుమెంటేషన్‌ను డిజిటల్‌గా మార్చేందుకు 'సభా సార్' అనే ఏఐ ఆధారిత ప్లాట్‌ఫామ్‌ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాట్ ఫామ్ 2025 ఆగస్టు 14న ప్రారంభమై, ఆడియో/వీడియో రికార్డింగ్‌ల నుంచి బహుభాషల్లో ఆటోమేటిక్‌గా సమావేశ మినిట్స్‌ను రూపొందించే సౌకర్యం కలిగి ఉంది. దీనివల్ల శ్రమ తగ్గి, పారదర్శకత, సామర్థ్యం పెరుగుతాయి.

ఘనంగా రాణి కుముదిని దేవి జయంతి వేడుకలు

ప్రతిపక్షం, కూకట్ పల్లి, జనవరి 23: 1960 దశబ్దం లో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కి మొదటి మహిళా మేయర్ , విద్యావేత్త, సంఘ సంస్కర్త, నిస్వార్థ రాజకీయవేత్త,బహుముఖ ప్రజ్ఞశాలి అయిన రాణి కుముదిని దేవి జన్మదినాన్ని పురస్కరించుకొని శివనంద రెహబిలిటేషన్ హోమ్, రాందేవ్రావు హాస్పిటల్, కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ అఫ్ నర్సింగ్ లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. రాందేవ్రావు హాస్పిటల్ లో రాణి కుముదిని దేవి చిత్ర పటానికి రాందేవ్ రావు హాస్పిటల్ ఎం డి డాక్టర్ కమలాకర్ పూల మాల వేసారు, ఈ కార్యక్రమం లో డాక్టర్స్, నర్సెస్, అడ్మినిస్ట్రేషన్ మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొని మేడం చేసిన కార్యక్రమాలు కొనియాడారు. శివనంద రెహబిలిటేషన్ హోమ్ లో మేడం యొక్క విగ్రహానికి శ్రీ రంతిదేవ్ రావు, మీరా రావు, విక్రందేవ్ రావు, జ్యోతి రావు, విజయలక్ష్మి, పృథ్వీరెడ్డి, భారతి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి, శివానంద రిహబిలిటేషన్ హోమ్ సీఈఓ డాక్టర్ అనంత్ రెడ్డి పూల మాలతో మేడం విగ్రహాన్ని అలంకరించారు. జస్టిస్ జగన్నాద్ రెడ్డి సతీమణి పరిమళ జగన్మోహన్ రెడ్డి పేరు మీద ఉచిత శివనంద ఫిజియో రిహబ్ సెంటర్ ప్రదీప్ చౌదరి ప్రారంభించారు. పరిమళ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటాన్ని జయరాం పింగళి, ఊర్మిళ పింగళి, గౌతమ్ పింగళి, సురేఖ పింగళి, విద్యాసాగర్ రావు, దీపిక ఆవిష్కరించారు. తర్వాత రాణి కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజీ అఫ్ నర్సింగ్ లో కొత్తగా ప్రవేశించిన వి ఎస్ సి మరియు జి ఎన్ ఎం విద్యార్థిని విద్యార్థులకు లాంప్ లైటింగ్ సెర్మని ప్రారంభించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్రతిజ్ఞ ను మేరీ డేవిడ్ , కాలేజీ ప్రిన్సిపాల్ అర్చన విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వక్తలు రాణి కుముదిని దేవి అట్టడిగిన వర్గాలకి, కుష్టు వ్యాధిగ్రస్తుల అశా దీపంగా ఉంటూ వారిని అక్కున చేర్చుని ఆశ్రయం కల్పించిన అపర ధన్వంత్రి అని కొనియాడారు. సమాజం లో వెలివేయబడిన కుష్టు వ్యాధి గ్రాస్తులకు శివనంద రెహబిలిటేషన్ హోమ్ స్థాపించి, సమాజంలోని అన్నివర్గాలవారికి అతి తక్కువ ధరలలో వైద్యాన్ని అందించేందుకు రాందేవ్ రావు హాస్పిటల్ స్థాపించారని గుర్తు చేశారు. వద్దేపల్లి సంస్థానానికి చెందిన ఆడపడుచు, వనపర్తి సంస్థానానికి చెందిన కోడలు ఐనటువంటి రాణి కుముదిని దేవి జీవితం తరతరాలకు ఆదర్శమని కీర్తించారు. ఈ కార్యక్రమం లో రాందేవ్ రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈఓ డాక్టర్ యోబు, ఇతర హాస్పిటల్ మరియు కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రారంభం

- ప్రత్యేక ఆకర్షణగా సినీ నటి ఐశ్వర్య రాజేష్
- హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

ప్రతిపక్షం, హైదరాబాద్ సిటీ, జనవరి 23: షాద్ నగర్ పట్టణానికి చెందిన పలుబట్ల బ్రదర్స్‌శివకుమార్, సతీష్ కుమార్, ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలోజూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ వద్ద విశిష్ట గోల్డెన్ డైమండ్స్ వ్యాపార సంస్థను శుక్రవారం ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కాగా, ప్రముఖ సినీ నటి ఐశ్వర్య రాజేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ షాద్ నగర్ వ్యాపారులు రాష్ట్రవ్యాప్తంగా తమ వ్యాపారాలను విస్తరింప చేయడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా సినీనటి ఐశ్వర్య రాజేష్ వ్యాపార సంస్థను ప్రారంభించి, ఈ వ్యాపారం ఉన్నతికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వ్యాపారులు పలవట్ల సతీష్ కుమార్, వలబట్ల శివకుమార్, ఆనంద్ కుమార్ మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డిని శాలువాలతో సత్కరించారు. ఈ ప్రారంభోత్సవంలో షాద్‌నగర్‌పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు సరాపు రమేశ్ తో పాటు పలువురు హాజరయ్యారు.

బంగారం భగభగ.. గ్రాము ధర 16 వేలు

- 3లక్షల 60వేలకు చేరిన కేజీ వెండి

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 23: స్పాట్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు తగ్గుదలను నమోదు చేసినప్పటికీ రిటైల్ మార్కెట్లో మాత్రం పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. నిన్న స్వల్పంగా తగ్గిన గోల్డ్ అండ్ సిల్వర్ రేట్లు ఇవాళ తిరిగి ఊపందుకున్నాయి. ఒక్క రాత్రిలోపే ఊహించని స్థాయిలో గోల్డ్ అండ్ సిల్వర్ పెరగటం ఆందోళన కలిగిస్తోంది భారతీయ ప్రజలకు. ఇది చూస్తుంటే ఈ ఏడాది సామాన్య మధ్యతరగతి ప్రజలు విలువైన లోహాలను కలలో కూడా కొంటాం అనుకునేలా కనిపించటం లేదు. జనవరి 23న బంగారం రేట్లు భారీగా పెరుగుదలను నమోదు చేశాయి. దీంతో జనవరి 22కంటే గ్రాముకు 24క్యారెట్ల బంగారం రేటు గ్రాముకు రూ.540 పెరిగింది. దీంతో హైదరాబాద్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మం, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడప నగరాల్లో స్వచ్ఛమైన బంగారం రేటు రూ.15వేల 971గా కొనసాగుతోంది. ఈ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం రేటు గ్రాముకు రూ.14వేల 640గా తెలుగు రాష్ట్రాల్లోని నగరాల్లో కొనసాగుతోంది. ఇక వెండి విషయానికి వస్తే బంగారం కంటే రోజురోజుకూ దూకుడుగా పెరుగుతూ పోతోంది. ఒక్క రోజులోనే కేజీకి రూ.15వేలు రిటైల్ మార్కెట్లో పెరగటంతో రేట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలు కొనసాగటంతో సిల్వర్ ర్యాలీకి అడ్డుకట్ట లేకుండా కొనసాగుతోందని నిపుణులు అంటున్నారు. అయితే శుక్రవారం వెండి రేటు కేజీకి రూ.15 వేలు పెరిగింది. ఈ క్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మం, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడపలో కేజీ స్వచ్ఛమైన వెండి రేటు రూ.3లక్షల 60వేలుగా ఉంది. అంటే గ్రాము ధర రూ.360 వద్ద ఉంది.

నేతాజీకి నివాళులు

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గాంధీ భవన్‌లో ఆయన చిత్ర పటానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ దేశ స్వాతంత్ర్య సాధనలో చూపిన అసమాన ధైర్యసాహసాలు, త్యాగస్ఫూర్తి యువతకు ఎప్పటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కుమార్ రావు, కోట నీలిమ,అల్లం భాస్కర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- ప్రతిపక్షం, హైదరాబాద్



గోపాల్‌నగర్‌లో పార్కును కాపాడిన హైడ్రా

- 3300 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 23: పార్కులు, రహదారుల కబ్జాలపై హైడ్రా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. గత కొన్ని రోజులుగా ఆక్రమణలు తొలగిస్తూ వస్తున్న హైడ్రా శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి మండలంలోని గోపాల్‌నగర్లో 3300 గజాల పార్కును కాపాడింది. 148 నుంచి 155 వరకూ ఉన్న సర్వే నంబర్లలో 92.21 ఎకరాల మేర గోపాలనగర్ పేరిట లే ఔట్ వేశారు. 1980లో వేసిన ఈ లే ఔట్ లో 1200లకు పైగా ప్లాట్లున్నాయి. ఇందులో పార్కులకోసం 3 చోట్ల భూమిని అప్పట్లో లేఔట్ వేసి వారు కేటాయించారు. ఇప్పటికే 2 చోట్ల దాదాపు ఆక్రమణలకు గురి కాగా, మూడో పార్కు కూడా కబ్జాలకు గురౌతోందని గోపాల్‌నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణకు ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ అధికారులతో హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించి పార్కు స్థలం కబ్జా అవుతున్నట్టు నిర్ధారించింది. హైడ్రా కమిషనర్ ఆదేశాలతో శుక్రవారం పార్కులో వేసిన షెడ్డును తొలగించింది. పార్కు చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. పార్కు స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. హైడ్రాకు ఫిర్యాదు చేసిన వెంటనే.. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పార్కును కాపాడుతూ ఫెన్సింగ్ వేశారు. లేకుంటే ఈ పార్కు కూడా అన్యాక్రాంతమయ్యేదని గోపాల్‌నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. హైడ్రా చర్యలను అభినందించారు.

"

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఇటీవల ప్రకటించిన వి2వి టెక్నాలజీ కోసం 30 జిగాహెడ్జ్ రేడియో ఫ్రీక్వెన్సీని కేటాయించాం. దీని ద్వారా వాహనాలు ఇంటర్నెట్ అవసరం లేకుండా నేరుగా భద్రతా సమాచారాన్ని పంచుకుంటాయి. అన్ని వైపుల నుండి వచ్చే ప్రమాదాలను ముందే గుర్తించి హెచ్చరిస్తుంది. ఈ టెక్నాలజీ కోసం ఒక్కో వాహనాకికి రూ.5 వేల నుండి 7 వేల ఖర్చు అవుతుందని అంచనా.

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

ప్రాంతీయం

పాపం పసి హృదయానికి రంధ్రం

ప్రతిపక్షం ప్రతినిధి, సిద్దిపేట, జనవరి 23: ఓ పేద దంపతులు తమ పసివాడిని కాపాడుకోవడానికి ఆర్థికసాయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రాణపాయ స్థితిలో ఉన్న పసివాడి వైద్య ఖర్చులకు ఎవరైన దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని దీనంగా వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్లితే.. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన చెప్యాల దీపక్‌రీతా దంపతులకు వారం రోజుల కిందట బాబు పుట్టాడు. పసివాడి హృదయానికి పుట్టుకతోనే గుండెకు రంధ్రం ఉండటంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. వెంటనే జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రిలో దాదాపు రూ.2 నుంచి 3లక్షల వరకు ఖర్చయ్యాయి. అయినప్పటికీ బాబు ఆరోగ్యం కుదుటపడలేదు. పరిస్థితి తీవ్రం అవుతుండటంతో డాక్టర్ల సూచన మేరకు హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తీసుకెళ్లారు. యశోదలో రోజుకు దాదాపు రూ.20వేల నుంచి 30వేల వరకు ఖర్చు అవుతున్నాయి. ఆపరేషన్‌కు రూ.5నుంచి 6లక్షలు ఖర్చవుతాయని డాక్టర్లు చెప్పడంతో ఆ దంపతులు ఆపన్నహస్తం కోసం చూస్తున్నారు. చేతిలో ఉన్న డబ్బులు, అప్పులుజేసి రూ.3లక్షల వరకు ఖర్చుపెట్టి వైద్యం చేయించామని, స్థోమతకు మించి పైసలు ఖర్చు చేశామని తమ దగ్గర చిల్లిగవ్వ లేదని బాధిత దంపతులు బోరున విలపిస్తున్నారు. మనవతా హృదయం గలవారు, మనసున్న మహారాజులు ఎవరైన ముందుకొచ్చి 8008987020 నెంబర్‌కు ఆర్థికసాయం అందించాలని కోరుతున్నారు.

అజాగ్రత్తకు ప్రాణాలు బలి కావొద్దు

- మంత్రి వాకిటి శ్రీహరి

ప్రతిపక్షం ప్రతినిధి, నారాయణపేట, జనవరి 23: తెలంగాణలో ప్రతిరోజూ వేల సంఖ్యలో కొత్త వాహనాలు రోడ్లపైకి వస్తుండటంతో రోడ్డు ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయని రాష్ట్ర క్రీడలు, పశుసంవర్ధక, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026లో భాగంగా నారాయణపేటలో నిర్వహించిన అర్రైవ్-అలైవ్ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడలు, పశుసంవర్ధక, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణలో ప్రతిరోజూ సుమారు 3 వేల కొత్త వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయని, అదే స్థాయిలో రోడ్డు ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చాలా వరకు ప్రమాదాలు నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్లే జరుగుతున్నాయని తెలిపారు. అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, తమపై ఆధారపడిన కుటుంబాలను కూడా అనాథలుగా మారుస్తున్నారని అన్నారు. 18 సంవత్సరాలు నిండకముందే లైసెన్స్ లేకుండా యువకులు వాహనాలు నడుపుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను నవ్వించిన ప్రముఖ నటుడు బాబు మోహన్ తన కుమారుడిని రోడ్డు ప్రమాదంలోకోల్పోయి ప్రతిరోజూ బాధతో జీవిస్తున్నారని తెలిపారు. అలాగే కోట శ్రీనివాసరావు, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, అజహరుద్దీన్‌ల కుమారులు కూడా రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని గుర్తు చేశారు. కోట్ల ఆస్తులు ఉన్నా ప్రాణాలు కోల్పోతే అవన్నీ వృథానేనని అన్నారు. వాహనాల స్పీడో మీటర్లపై "అమ్మ - నాన్న" అని ఉండేలా స్టికర్లు అంటించాలని అధికారులకు సూచించారు. అలాగే సాయంత్రం వేళ వ్యవసాయ పనులు ముగించుకొని రోడ్లపై వెళ్లే ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లకు తప్పనిసరిగా రేడియం స్టికర్లు ఏర్పాటు చేయాలని రవాణా, పోలీస్ అధికారులను ఆదేశించారు. మలుపుల వద్ద వాహనాలను తిప్పే సమయంలో ఇండికేటర్ల వినియోగం తప్పనిసరి అని వాహనదారులకు సూచించారు. రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను వెంటనే కాపాడి సమీప ఆసుపత్రికి తరలించాలని మంత్రి పిలుపునిచ్చారు. గోల్డెన్ అవర్లోపు బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి ప్రశంసా పత్రంతో పాటు రూ.5,000 నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. ప్రమాదానికి గురైన వారికి సహాయం చేయని జీవితానికి అర్థం లేదన్నారు. తాను ప్రయాణించే సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఎంత పని ఉన్నా ముందుగా బాధితులను కాపాడుతానని స్పష్టం చేశారు. మన అజాగ్రత్త వల్ల ఎదుటి వ్యక్తి ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు శివకుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ వినీత్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ విజయ్, డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు నిత్యం సాంకేతికతను అంది పుచ్చుకోవాలి

- సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏ. నర్సింహరెడ్డి

ప్రతిపక్షం, స్టేట్ బ్యూరో, హైదరాబాద్, జనవరి 23: శుక్రవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో నల్లగొండ జల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజల శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏ. నర్సింహరెడ్డి మాట్లాడుతూ, తన వ్యక్తిగత జీవితం గురించి చెబుతూ తను నల్గొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నట్లు తెలిపారు. అలాగే జర్నలిజంతో ముడి పడిన అనేక అంశాలు - అనుభవాలు ప్రస్తావించారు. తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ మీడియాలో భాగంగా ఏఐని ఉపయోగిస్తున్న జర్నలిస్టుల సంఖ్య రోజు రోజుకి పెరిగిపోతుందన్నారు. అదే విధంగా జర్నలిజం వృత్తిలో పరిపూర్ణత రావడానికి ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేడు సాధారణ వ్యక్తులు కూడా సోషల్ మీడియా ద్వారా తమ సందేశాలను చేరవేస్తున్నారు. మీడియాలో సాంకేతికత పెరిగినందున జర్నలిస్టులు సంమయమనం పాటిస్తూ, నిజ నిర్ధారణ చేసుకున్నాకే వార్తలను ప్రచురించడం లేదా ప్రసారం చేయాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల శిక్షణలో భాగంగా మొదటి రోజు "గ్రామీణ వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియా" అనే అంశంపై రచనా జర్నలిజం కళాశాల ప్రిన్సిపల్ ఉమా మహేశ్వర రావు, "ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, ఏ.ఐ., సోషల్ మీడియాలో అవలంభించాల్సిన పద్ధతులపై" ముద్దం నర్సింహస్వామి వివరించారు. సీనియర్ జర్నలిస్టు గోవిందరెడ్డి "నేర వార్తలు" అనే అంశంపై బోధించారు. "సమాచార హక్కు చట్టం2005" అంశంపై సీనియర్ జర్నలిస్టు దిలీప్ రెడ్డి జర్నలిస్టులకు అవగాహన కల్పించారు. శిక్షణా కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు

- మెగా పేరెంట్స్ టీచర్ సమావేశంలో ఏసీపీ సదానందం

ప్రతిపక్షం.హుస్నాబాద్: జనవరి 23.: ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు పోటీ పడటం అభినందనీయమని హుస్నాబాద్ ఏసీపీ సదానందం అన్నారు.హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ సిహెచ్. గంగాధర్ అధ్యక్షతన మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ సదానందంతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కే. లింగమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కళాశాలలో డిజిటల్ బోధనకు ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ప్యానెల్స్‌ను వారు ప్రారంభించారు.అనంతరం ఏసీపీ సదానందం మాట్లాడుతూ... కళాశాలలో డిజిటల్ విధానం అమలులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కే. లింగమూర్తి మాట్లాడుతూ... ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు కృషి చేస్తోందన్నారు. కళాశాలకు అవసరమైన ఫర్నిచర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్. గంగాధర్ మాట్లాడుతూ... బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో కళాశాల అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు వివరించామని తెలిపారు.ఈ సందర్భంగా ఉన్నత స్థానాలు సాధించిన పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులను, ప్రస్తుత కళాశాల టాపర్లను సన్మానించారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత

- పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్

ప్రతిపక్షం, బూర్గంపహాడ్, జనవరి 23: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'అర్రైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సారపాక ఐటీసీ లారీ యార్డు వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.వాహనదారులు రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ సతీష్ కుమార్, భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్యతో కలిసి మాట్లాడారు. వాహనాలు నడిపేటప్పుడు రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్కరి భద్రత మన బాధ్యతగా భావించాలన్నారు. స్వీయ నియంత్రణతో వాహనాలు నడపాలని, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా బూర్గంపహాడ్ పీహెచ్సీ డాక్టర్ నిసార్ అంజుమ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, సీపీఆర్ విధానం, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే 108కు కాల్ చేయాలని, 100కు సమాచారం ఇవ్వాలని, అవసరమైతే గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించాలన్నారు. ఇంటి నుంచి బయటకు వచ్చిన ప్రతి ఒక్కరికి కుటుంబం ఉందని గుర్తుంచుకుని, జాగ్రత్తగా వాహనాలు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మేడ ప్రసాద్, నాగభిక్షం, దేవ్ సింగ్, సర్పంచ్ కిషోర్ నాయక్, ఐటీసీ సీఎస్ఓ మనీష్ శర్మ, ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్, కార్యదర్శి కంది మహేష్, తదితరులు, వాహనదారులు పాల్గొన్నారు.

నాలుగో రోజుకు చేరుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ దీక్ష

ప్రతిపక్షం, సికింద్రాబాద్, జనవరి 23: సికింద్రాబాద్ కంటోన్మెంట్ విలీనం కోసం ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన రిలే నిరాహార దీక్ష నాలుగవ రోజుకు చేరుకున్న నేపథ్యంలో నేడు మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కార్యదర్శి మధుయాష్కీ దీక్షా స్థలిని సందర్శించి వారి దీక్షకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీగణేష్‌చేపట్టిన కార్యక్రమం న్యాయబద్ధమైనదని తెలిపారు. మొదటి నుండి ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలే తన సమస్యలుగా వాటి పరిష్కారం కోసం పని చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలంతా విలీనాన్ని కొరుకుంటున్నారని వారి కోరిక తప్పకుండా నెరవేరుతుందని వెల్లడించారు. స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, అదేవిదంగా పక్కనే ఉన్న సికింద్రాబాద్ ఎంపీ కేంద్రమంత్రి అయిన కిషన్ రెడ్డి కూడా తమ బాధ్యత నెరిగి పనిచేయాలని సూచించారు. కేంద్రంలో తమ ప్రభుత్వమే ఉంది కాబట్టి కేంద్రంతో మాట్లాడి విలీనం చేయించాలని కోరారు.

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయం

- అమలు కాని హామీలపై ప్రజాగ్రహం
- ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్

ప్రతిపక్షం. హుస్నాబాద్. జనవరి 23: రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం తప్పదని, ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టడం తథ్యమని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారిపై నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి 'కాంగ్రెస్ బాకీ కార్డుల'ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన ఆయన.. అధికారంలోకి రాకముందు అలవిగాని హామీలు ఇచ్చి, ఇప్పుడు వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. హామీల అమలుపై ప్రశ్నిస్తుంటే ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరూ అసభ్య పదజాలంతో విమర్శలు చేయడం శోచనీయమన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని సతీష్ కుమార్ విమర్శించారు. ఇందులో భాగంగానే పార్టీ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులకు నోటీసులు పంపిస్తోందని, ఇటువంటి బెదిరింపులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడవని స్పష్టం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తన స్వార్థ రాజకీయాల కోసం మండలాల విభజనకు ప్రయత్నిస్తున్నారని, ఇది ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు.మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్‌నాయకులను గ్యారంటీలపై నిలదీయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్ని కుట్రలు చేసినా హుస్నాబాద్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని, పార్టీ కేడర్ అంతా ఐక్యంగా పనిచేసి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి రాక్షస సర్కారుపై తిరగబడతాం

- కాంగ్రెస్ తాటాకు చప్పళ్లకు భయపడం
- సిట్ విచారణల పేరుతో కాంగ్రెస్ వెకిలి చేష్టలు
- కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల జోలికొస్తే తెలంగాణ అగ్ని గుండమే
- బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి
- ఆర్మూర్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, జనవరి 23: రేవంత్ రెడ్డి సాగిస్తున్న రాక్షస సర్కారుపై తిరగబడతామని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను సిట్ పేరుతో విచారణకు పిలిచి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ దుర్నీతిని నిరసిస్తూ శుక్రవారం ఆర్మూర్ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు రోడ్లపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడంతో పట్టణంలో ట్రాఫిక్‌స్తంభించింది.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లకు భయపడమని స్పష్టం చేశారు. అవకాశవాద, అవినీతికర, దగాకోరు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించుతామన్నారు. తెలంగాణ సాధించిన ఉద్యమ యోధులపై ఇన్ని కక్ష సాధింపు చర్యలా? అని ఆయన మండిపడ్డారు. సిట్ విచారణల పేరుతో కాంగ్రెస్ సర్కార్ సాగిస్తున్న అరాచకాలను సాగనివ్వబోమని, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల జోలికొస్తే తెలంగాణ అగ్ని గుండమేనని జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు, ఎమర్జెన్సీ రాజ్యమని, కాల్చివేతలు, కూల్చివేతలు, పేల్చివేతలు కాంగ్రెస్ సర్కార్ అవలక్షణాలని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అంటేనే స్కామ్ ల పార్టీ అని, ఏ టూ జెడ్ కుంభకోణాలు కాంగ్రెస్ ఘన కార్యాలు అని, పంచభూతాలను బోంచేసిన అవినీతి చరిత్ర కాంగ్రెస్ దని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పుడు మరోసారి కాంగ్రెస్ బొగ్గు కుంభకోణం వెలుగు చూసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్ రెడ్డి అవినీతి బాగోతాలను కప్పిపుచ్చుకునేందుకే రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిట్ పేరుతో కేటీఆర్, హరీష్ రావు తదితర బీఆర్ఎస్ నేతలను విచారణల కు పిలవడం రాజ్యాంగం మీద దాడిగా, వ్యక్తిత్వ హననంగా జీవన్ రెడ్డి అభివర్ణించారు. కేటీఆర్ విషయంలో రేవంత్ రెడ్డి బ్యాచ్ పదే పదే దుష్ప్రచారాన్ని, తప్పుడు లీకులను ప్రచారంలోకి తేవడం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వచిల్లర రాజకీయాలు, వెకిలి డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. చిల్లర రాజకీయాలు రేవంత్ రెడ్డి పిరికితనానికి నిదర్శనమని జీవన్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి నీకు ధైర్యం ఉంటే డైవర్షన్ రాజకీయాలు కట్టిపెట్టి నువ్విచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయి అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ డైవర్షన్ పాలిటిక్స్ ని తెలంగాణ సమాజం అర్థం చేసుకుంటుందన్నారు. రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి దగ్గర ఈ విషయం అంతా ప్రారంభమైందని, ఆధారాలతో సహా రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి బాగోతం బయటపెట్టినందుకే ఈ సిట్ విచారణ తతంగమంతా ప్రారంభమైందని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఎన్ని కుట్ర రాజకీయాలు చేసినా ఆయన అవినీతిని బయట పెట్టకుండా ఊరుకోబోమని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్ పాపాలచిట్టాలను బయటపెడుతూనే ఉంటామన్నారు. బీజేపీ కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఒకటేనన్నారు. కాంగ్రెస్ బీజేపీ మధ్య ఫెవికాల్ బంధం లేకపోతే ఇప్పటివరకు పిలిచిన అన్నిటెండర్లు రద్దు చేయాలని, పూర్తి విచారణ జరపాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నేత సల్మాన్ ఖాన్, ఆర్మూర్ పట్టణ బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

"

రాష్ట్రానికి ఆర్థిక సాయం చేయడంలోనూ, అమరావతికి రాజధాని హోదా కల్పించడంలోనూ మోడీ ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. వీబీ జీ రామ్ జీ బిల్లులోని 60:40 విధానం వల్ల రాష్ట్రంపై భారం పడుతుందంటూనే మరో వైపు సాయం కోరుతున్నారు. ముందు బిల్లుకు ఎందుకు మద్దతిచ్చారు. ఇక మోడీకి చంద్రబాబు మద్దతు ప్రకటించడం ఎందుకు? వెంటనే ఉపసంహరించుకోవాలి.

- వైఎస్ షర్మిల, ఏపీసీసీ చీఫ్

పోలీసులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి

ప్రతిపక్షం, బ్యూరో, నిజామాబాద్, జనవరి 23 :

మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి జిల్లా పోలీసులకు సూచించారు. నేర రహిత సమాజం సిసి కెమెరాల నిఘా క్షేత్రస్థాయిలో పెట్రోలింగ్ పెంచడం ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నిజామాబాద్ రూరల్, మాక్లూర్ పోలీస్ స్టేషన్ ల నూతన భవనాలను ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, సుదర్శన్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ శివధర్ రెడ్డి మాట్లాడుతూ నూతన భవనాల్లో సిబ్బందికి మెరుగైన పని వాతావరణం లభిస్తుందని, ఇది వారి పనితీరును మెరుగుపరుస్తుందని అన్నారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ విషయంలో ప్రజలను ముఖ్యంగా యువతను చైతన్యపరచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పోలీసుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ప్రజలకు చేరువగా పోలీసింగ్ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు పోషిస్తున్న పాత్ర అమోఘమని, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకే అత్యాధునిక వసతులతో ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు శాఖ ఆధునీకరణకు కట్టుబడి ఉందని, రాష్ట్రవ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న పోలీస్ స్టేషన్ల స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు.బాధితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారికి భరోసా ఇచ్చేలా సిబ్బంది ప్రవర్తించాలని, త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని, శాంతిభద్రతలు సక్రమంగా ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయని ఆయన ఆకాంక్షించారు.మరో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు అవసరమని, కంటేశ్వర్ ప్రాంత ప్రజలకు ఈ రూరల్ పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రావడం సంతోషకరమని అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో అత్యాధునిక పోలీస్ స్టేషన్ భవనం అందుబాటులోకి రావడంపై ఎమ్మెల్యే భూపతిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు ఉండాలని, ఈ ప్రాంతంలో నేరాల నియంత్రణకు పోలీసులు మరింత కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి, ఐజి మల్టీజోన్ వన్ చంద్రశేఖర్ రెడ్డి, సిపి సాయి చైతన్య, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి. ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భారత్ స్వాభిమాన్ పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో సుభాష్ చంద్ర బోస్ 129 వ జయంతి వేడుకలు

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్ జనవరి 23 :

భారత్ స్వాభిమాన్, పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 129 వ జయంతి వేడుకలు జరిగాయి. శుక్రవారం బీ ఎస్ టీ జిల్లా అధ్యక్షుడు గంజి సాయన్న ఇందూరు లో నేతాజీ విగ్రహనికి పూలమాల వేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇంజినీర్ గంగాధర్, పతంజలి యోగా సమితి జిల్లా తొర్తి బుచ్చన్న, కిసాన్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు అబ్బాయి లింబాద్రి, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,ఎక్కొండ ప్రభాకర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ జిలకర కిషన్ ,కార్యవర్గ సభ్యులు గంగా కిషన్, ఆనంద్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత అభివృద్ధి దిశగా మేరు సంఘం

- ప్రశంసించిన అర్బన్ ఎమ్మెల్యే

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, జనవరి 23 :

మేరు సంఘం సామాజిక సేవ, ఐక్యత అభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తోందని అర్బన్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రశంసించారు. సంఘాలు ప్రజల మధ్య సమన్వయం పెంచుతూ, యువతను నాయకత్వం వైపు ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ నగరంలోని మేరు సంఘంలో మేరు సంఘం నిజామాబాద్ జిల్లా, నగర అనుబంధ సంస్థల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే హాజరై నూతనంగా ఎన్నికైన జిల్లా, నగర, అనుబంధ సంస్థల కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో సంఘాల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సంఘం భవిష్యత్తులో మరింత బలోపేతమై, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు సోమ హన్మంత్ రావు, నగర అధ్యక్షుడు వెన్ను దేవానంద్ మేరు సంఘం జిల్లా, నగర అనుబంధ సంస్థల నాయకులు, ఆలయ కమిటీ, టైలర్ కమిటీ సభ్యులు, సీనియర్ సభ్యులు, యువజన విభాగ ప్రతినిధులు, నాయకులు మహిళలు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకే ఆన్లైన్ విధానం

- రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా వెల్లడి

ప్రతిపక్షం బ్యూరో,నిజామాబాద్, జనవరి 23 :

ఇసుక అక్రమ రవాణాకు కళ్ళెం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం "మన ఇసుక వాహనం" ఆన్లైన్ విధానాన్ని అమలులోకి తెస్తోందని రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మైనింగ్, హౌసింగ్ తదితర శాఖలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం అమలు విధానం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ భవేష్‌మిశ్రా మాట్లాడుతూ, రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద కొత్తగూడెం, ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలో మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని సంకల్పించిందన్నారు. కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో ఈ విధానాన్ని గురువారం ప్రవేశపెట్టామని, నిజామాబాద్ జిల్లాలో నేడు (శుక్రవారం), కరీంనగర్ లో రేపు (శనివారం) ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. మ్యానువల్ విధానానికి స్వస్తి పలుకుతూ పూర్తిగా ఆన్లైన్ ద్వారా ఇసుక రవాణా జరిగేలా మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈ విధానం ద్వారా ఇసుక బుకింగ్ చేసుకున్న వారికి పూర్తి పారదర్శకంగా ఇసుకను అందించడం జరుగుతుందని, ఇసుక పక్కదారి పట్టడం వంటివి జరుగవని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వానికి నిర్ణీత రూపంలో ఆదాయం కూడా సక్రమంగా చేకూరుతుందని భవేష్ మిశ్రా తెలిపారు. గత ఏడాది రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ ద్వారా ప్రభుత్వానికి రూ. 738 కోట్ల ఆదాయం సమకూరగా, ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ. వేయి కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నామని అన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానం అమలులో చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. రెవెన్యూ, పంచాయతి రాజ్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్ శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. నాలుగు జిల్లాలలో ప్రయోగాత్మక అమలు తీరును అధ్యయనం చేసిన మీదట, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేయనుందని తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానం అమలు కోసం నిజామాబాద్ జిల్లాను పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసినందున సంబంధిత శాఖల అధికారులు ఈ విధానం విజయవంతంగా అమలయ్యేలా అంకితభావంతో కృషి చేయాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. తహసిల్దార్లు కార్యస్థానాలలో ఉంటూ పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ మేరకు గట్టి పర్యవేక్షణ జరపాలని సబ్ కలెక్టర్లు, ఆర్డీఓకు సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, మైనింగ్ ఏ.డీ సంజయ్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, నివర్తి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాకతీయలో ఘనంగా "వసంత పంచమి" వేడుకలు

ప్రతిపక్షం సిద్దిపేట టౌన్, జనవరి 23:

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్ లో సరస్వతి పుట్టినరోజు సందర్భంగా వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బి_స్మాట్ (బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) స్టేట్ జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ..పట్టుదలతో చదివి ప్రయోజకులుగా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సరస్వతి దేవి అందరిదని ఉద్బోధించారు. విద్యార్థులు ఆధ్యాత్మికతో పట్టుదలతో చదివి ప్రయోజకులుగా ఎదగాలన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు, సమాజంలో కీర్తి ప్రతిష్టలు తెచ్చి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరస్వతి శ్లోకాల పోటీలు ఆకట్టుకున్నాయి. అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోటుబుక్కు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వసంత పంచమి పూజలు, ఉపాధ్యాయులకు సన్మానం

ప్రతిపక్షం,నంగునూరు, జనవరి 23:

వసంత పంచమి పండుగను పురస్కరించుకొని నంగునూరు మండలంలోని మగ్దూంపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఉన్నత పాఠశాలలోని సరస్వతి విగ్రహానికి పాఠశాల తెలుగు పండితులు ఆదిరాల సాయినాథ శర్మ వైదిక నిర్వహణలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అభిషేకం అనంతరం విద్యార్థులకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మాజీ చైర్మన్ గంగరబోయిన అనురాధ, రవి దంపతుల సహకారంతో పులిహోర, పాయసం అందించారు. విద్యార్థులకు పెన్నులు అందించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా బీజేపీ నాయకుడు వాసర యాదమల్లు సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గొప్ప గౌరవం అని నాయకులు యాదమల్లు అన్నారు. సన్మానంతో తమ బాధ్యత మరింత పెరిగిందని ఉన్నత పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు జీడిపల్లి సురేందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, దుద్దెడ పరశు రాములు, భైరు సత్తయ్య, దీకొండ గోవర్ధన్, అదిరాల సాయినాథ శర్మ, ముస్కి రాజయ్య, తడకంటి రాజు,కల్లూరి నర్సింలు, విజయలక్ష్మి, లీల, పూజ, సుమలత, పంచాయతీ కార్యదర్శి దర్శి కృష్ణవేణి, అంగన్వాడీ టీచర్లు పద్మ, ఆయా చందన, గ్రామ సర్పంచ్ పాకాల శ్రీనివాస్, నాయకులు బట్ట బాలరత్నం, శేరి సురేందర్ రెడ్డి, మాయోజు చక్రపాణి, అచ్చిన మల్లయ్య, జెల్ల పోచయ్య, తాటికొండ రాజు, అమ్మ ఆదర్శ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ పాకాల యాదమ్మ, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు పలారపు పరమేశ్వర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓటరు ప్రతిజ్ఞ చేశారు. వసంత పంచమి పురస్కరించుకొని నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు సర్పంచ్ సంగు పురేందర్, ఉప సర్పంచ్ చిలుకల తిరుపతిరెడ్డి తదితరులు విద్యార్థులకు పలుకలను పంపిణీ చేసి సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కత్తుల భవాని, కాచగోని లావణ్య, నాయకులు చిలకల పెద్ద తిరుపతిరెడ్డి, బెదురు నరసింహులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలి

- టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రతిపక్షం ప్రతినిధి, సంగారెడ్డి, జనవరి 23:

విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమవుతుందని టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అలాగే రూ.24 లక్షల వ్యయంతో నిర్మించనున్న డైనింగ్ హాల్‌కు శంకుస్థాపన చేశారు. పాఠశాల భవనానికి రూ.14.5 లక్షలతో ప్రత్యేక మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని సాధించేందుకు పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన పోటీ భావన పెంపొందించుకోవాలని, ప్రతి తరగతిలో గ్రూప్ డిస్కషన్ల ద్వారా విద్యాభ్యాసాన్ని మరింత మెరుగుపర్చాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో ఈ పాఠశాల నంబర్ వన్‌గా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ల్యాబ్‌కు అవసరమైన పరికరాల కొనుగోలుకు నిధులు మంజూరు చేయాలని ప్రిన్సిపల్ ధనరాజ్ కోరగా, వాసవి మా ఇల్లు ఎన్జీవో తరపున అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనంత్ తోపాజీ కిషన్ సైన్స్ ల్యాబ్‌కు అవసరమైన మొత్తం నిధులను అందజేస్తామని ప్రకటించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చన్నారు. కష్టపడి చదివి కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు సామాజిక, నైతిక విలువలు కూడా అలవర్చుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని మూడు నెలల్లో పూర్తి చేసినట్లు, డైనింగ్ హాల్‌ను ఒకటి నుంచి రెండు నెలల్లో పూర్తి చేయాలని పంచాయతీరాజ్ డీఈ దీపక్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సంగారెడ్డి మార్కెట్ చైర్మన్ రామచంద్ర నాయక్, ఆర్‌సీఓ రాజేశం, ప్రిన్సిపల్ ధనరాజ్, పంచాయతీరాజ్ డీఈ దీపక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులతో వాలిబాల్ ఆడిన కలెక్టర్

ప్రతిపక్షం ప్రతినిధి, కామారెడ్డి, జనవరి 23:

జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ జిల్లా కేంద్రంలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన, వసతి సదుపాయాలు, భోజన ఏర్పాట్లు , స్టోర్ రూమ్ తదితర అంశాలను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడిన కలెక్టర్ భోజన వసతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి వాలిబాల్ ఆడి వారిలో ఉత్సాహం నింపారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ గిరిజన సంక్షేమ శాఖ అధికారి సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తహసిల్దార్ జనార్ధన్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నెల 150 కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ

- గత సంవత్సరం రూ. 3 కోట్ల విలువైన 1834 ఫోన్స్ రికవరీ
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

ప్రతిపక్షం ప్రతినిధి, కామారెడ్డి, జనవరి 23:

సెల్ ఫోన్ పోయినా లేదా చోరీకి గురైనా ఆందోళన అవసరం లేదని, CEIR పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాదని, అందులో బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు మరియు కీలకమైన డేటా ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని తెలిపారు. ఇందుకోసం ఒక ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణలో RSI బాలరాజు, ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని, ఈ బృందం సాంకేతిక పరిజ్ఞానంతో ప్రతి నెల సగటున 150కి పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని నింపుతోందని ఎస్పీ వివరించారు.గణాంకాలను వెల్లడిస్తూ, గత ఏడాదిలోనే సుమారు ₹3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని ఎస్పీ తెలిపారు. ఇటీవల చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 20 రోజుల్లోనే ₹20.32 లక్షల విలువైన 127 ఫోన్లను రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. CEIR పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 4,408 మొబైల్ ఫోన్లను గుర్తించి, సుమారు ₹7.05 కోట్ల విలువైన మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అప్పగించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని ఎస్పి అభినందించారు.చివరగా, మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, సిమ్ కార్డును బ్లాక్ చేసి, www.ceir.gov.in వెబ్‌సైట్‌లో ఫోన్ IMEI నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. మొబైల్ ద్వారానే సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున, గుర్తుతెలియని లింకులు మరియు కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. రికవరీ అయిన ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న ధృవపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో RSI బాలరాజు (ఫోన్: 8712686114)ని సంప్రదించి, తమ మొబైల్ ఫోన్లను తీసుకోవచ్చని తెలియజేశారు.

దేశంలో బలహీనమైన ల్యాండ్ రికార్డుల వ్యవస్థతో భూ వ్యాజ్యాలు పెరిగిపోతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ల్యాండ్ రికార్డులు ట్యాంపర్ కు ఆస్కారం లేని విధంగా బ్లాక్ చైన్ టెక్నాలజీతో డిజిటలైజ్ చేయాలి.

- సుప్రీం కోర్టు

ప్రాంతీయం

స్పైస్ స్కూల్లో వసంత పంచమి వేడుకలు

ప్రతిపక్షం సిద్దిపేట, జనవరి 23:

వసంత పంచమి సరస్వతీ దేవి జన్మించిన రోజున స్పైస్ వరల్డ్ స్కూల్లో శుక్రవారం ఘనంగా వసంత పంచమి వేడుకలు జరిగాయి. ప్రిన్సిపల్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజుకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. మాఘ మాసంలోని శుక్ల పక్ష పంచమి రోజున ఈ పండగను భారతీయులు ఎంతో ఘనంగా జరుపుకుంటారు. విద్య, విజ్ఞానం, కళలకు సూచికగా భావించే అమ్మవారి అనుగ్రహం అందరికీ ఉండాలని. వసంత గాలి తాకినట్టు మీ జీవితంలో ఆనందం పరచాలి సరస్వతి దేవి ఆశీస్సులతో విద్య, జ్ఞానం, విజయం నిత్యం మీ వెంట నడవాలి... విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఒక్కరికి వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో ఎర్రబోల్ రాజిరెడ్డి, ఎర్రబోలు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివేకానందలో వసంత పంచమి వేడుకలు

ప్రతిపక్షం సిద్దిపేట టౌన్ , జనవరి 23:

స్థానిక భారత్ నగర్ లోని వివేకానంద విద్యాలయం లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమము లో భాగంగా సరస్వతి పూజ అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ యాళ్లా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు నాగేందర్ పంతులు చే అక్షరాభ్యాసము చెపించడము జరిగింది.ఈ కార్యక్రమము లో కరస్పాండెంట్ లిఖిత ,ఉపాధ్యాయునులు వాణీశ్రీ, రత్నమాల,కావేరి,దేవిక,భరతమాత,సారిక,ఫిర్దోజ్ భారతి,మానుష,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డీఎస్ఎమ్ హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు

ప్రతిపక్షం ప్రతినిధి, సిద్దిపేట, జనవరి 23:

స్థానిక డి.ఎస్.ఎమ్ హైస్కూల్లో శుక్రవారం నాడు వసంత పంచమిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యావ్యవస్థాపకులు, ఎన్నో అవార్డుల గ్రహీత అయినటువంటి మిద్దెల యాదగిరి మాట్లాడుతూ సరస్వతి మాత పుట్టిన రోజైన వసంత పంచమి రోజున తెల్లని, చల్లని తామరలో నిలుస్తుందన్నారు. సరస్వతీ మాత నక్షత్రాన పుస్తకరూపంలో జన్మించిందన్నారు. స్పటిక మూల జ్ఞానానికి అర్థమని, వీణానాథం స్వచ్చమైన వక్తలో విహాలిస్తుంటుందని, పుస్తక జ్ఞానం అందిస్తుందని తెలిపారు. పంచెకొద్ది తరిగేది ఆస్థి, పంచెకొద్ది పెరిగేది జ్ఞానం అన్నారు. జ్ఞానాన్ని ఎవరి చేత దొంగిలించబడదని, జ్ఞానాన్ని ఎంత పొందితే అంత గొప్పవారవుతారన్నారు. తిరుపతి ఆలయాలు 108 ఉండగా, సరస్వతీ ఆలయాలు నాలుగు ఉన్నాయన్నారు. మొదటిది సరస్వతీ దేవి విగ్రహం కాశ్మీర్, పాకిస్తాన్ సరిహద్దులో వైష్ణవి దేవి పేరుతో కొలువు తీరిందన్నారు. వ్యాస భగవానునిచే బాసరలో సరస్వతీ దేవి, అష్టకాల నర్సింహా రామ శర్మచే అనంతసాగర్లో, నాల్గవ ఆలయం వర్గల్ లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.గత 34 సంవత్సరాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నెన్నో ఆఫర్లు పొందినారు పొందుతూనే ఉన్నారు. స్కూల్ ఆఫర్లతో పిల్లల తల్లిదండ్రులు కూడా సంతోషంగా ఉన్నారు.

లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే

ప్రతిపక్షం,మెదక్ టౌన్ జనవరి 23

మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు శుక్రవారం 68 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ఇళ్లు లేని నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అర్హులైన లబ్ధిదారులకు అందరికి విడతల వారిగా మంజూరు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్,పట్టణ పార్టీ అధ్యక్షులు యం.గంగాధర్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్,మాజీ కోఆప్షన్ సభ్యులు ఉమర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ సీనియర్ నాయకుడి కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ అధినేత

ప్రతిపక్షం, గజ్వేల్, జనవరి 23:

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీశ్ కుటుంబానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అండగా నిలిచారు. పార్టీలో మొదటి నుండి క్రియాశీలకంగా వ్యవహరించిన కుసుమ జగదీశ్ రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించారు. జగదీశ్ కుమార్తె సుకీర్తి మెడిసిన్ చదవడానికి ప్రయత్నిస్తున్న విషయం గురించి పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్నా కేసీఆర్ ఆమె మెడిసిన్ చదవడానికి అవసరమైన ఫీజు చెక్కును శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో సుకీర్తికి అందజేశారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని సుకీర్తిని ఆశీర్వదించారు.

ఈ నెలరోజులు కీలకం.. తల్లిదండ్రులూ శ్రద్ధ తీసుకోవాలి

- ఘనంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

ప్రతిపక్షం సిద్దిపేట టౌన్, జనవరి 23:

వార్షిక పరీక్షలు సమీపిస్తున్నవేళ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రస్తుత నెల రోజులు ఎంతో కీలకమని, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిద్ది పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్) ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి కోరారు. శుక్రవారం కళాశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఇంటర్ విద్య బలోపేతానికి అవసరమని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అందులో భాగంగా కళాశాలల ఆధునికీకరణకు, ల్యాబ్ మెటీరియల్ కొనుగోలుకు, విద్యుత్తు, ఇంటర్నెట్ సౌకర్యాలను మెరుగు పరిచేందుకు అవసరమైన నిధులు విడుదల చేసిందన్నారు. కళాశాలలో 4 డిజిటల్ స్క్రీన్ లను ఏర్పాటుచేసి డిజిటల్ విద్యకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. కళాశాలకు విడుదల చేసిన నిధుల వివరాలు, వాటితో చేసిన పనులను గూర్చి వివరించారు. తల్లిదండ్రులు మరింత సహకరించాలని, తద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తామన్నారు. విద్యార్థుల ప్రగతి, హాజరు శాతం, అంతర్గత పరీక్షల ఫలితాలను అధ్యాపకులు పేరెంట్స్ కు వివరించారు. విద్యార్థులను పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా చూడాలని కోరారు. అనంతరం సివిక్స్ లెక్చరర్ నంట శ్రీనివాస్ రెడ్డి జాతీయ ఓటరు దినోత్సవ ప్రాధాన్యతను వివరించి... తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులచే ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారితో పాట్ హాస్టల్ వార్డెన్ లను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏజీఎంసీ దేవయ్య, స్టాఫ్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, స్టూడెంట్స్ కౌన్సిలర్లు కనక చంద్రం, ఫాతిమా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధరిపల్లి నగేష్, స్పోర్ట్స్ ఇన్చార్జ్ అశోక్ అధ్యాపకులు రఘురాజ్, గంగాధర్, వెంకటరమణ, శ్రీకాంత్, రాజలక్ష్మి, నరేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అఖిల్, కొమురయ్య, రవి, శ్రీకాంత్, విజయభాస్కర్, రాజశేఖర్, సత్యనారాయణ, దాస్, శ్రీనివాస్, చక్రవర్తి, కళాశాల కార్యాలయ సిబ్బంది, విఠల్, రషీద్, రమేష్, వెంకటేష్, శంకర్, కలీం, బాలకిషన్, నయీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలి

- మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్

ప్రతి పక్షం దుబ్బాక జనవరి 22:

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి అని మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్ తెలిపారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ , జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవి కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు మల్లాయిపల్లి గ్రామం లో ఓటు హక్కు పై అవగాహన ,పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్ నియంత్రణ, ప్లాస్టిక్ నిషేధం, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రజలకు మాట, పాటల ద్వారా అవగాహన కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్ తెలిపారు. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో సాంస్కృతిక కళాకారులు ఆస రామారావు, ఎల్లయ్య, కమ్మరి నర్సయ్య , తుమ్మల ఎల్లయ్య ,సందుర్ల శేఖర్ , జింక దేవదాసు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యాధరి క్షేత్రంలో వసంత పంచమి వైభవం

- 60 వేలకు పైగా తరలివచ్చిన భక్తజనం

ప్రతిపక్షం, గజ్వేల్, జనవరి 23:

తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న వర్గల్ మండల కేంద్రంలోని శ్రీ విద్యాధరి క్షేత్రంలో శుక్రవారం "శ్రీ వసంత" పంచమి వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో పుష్పగిరి పీఠాధిపతి, విద్యా శంకర భారతి స్వామి చేతులమీదుగా ఉత్సవానికి అంకురార్పణ జరగగా, అనంతరం అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, అమ్మవారి పల్లకి సేవ, లక్ష పుష్పార్చన, చెప్పన్ బోగ్ నివేదన, శ్రీ విద్యాజ్యోతి దివ్యదర్శనం తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. 60 వేలకు మందికి పైగా భక్తులు శ్రీ విద్యాధరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సముదాయం భక్తులతో పోటెత్తగా, అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. ముఖ్యంగా అమ్మవారి సన్నిధిలో 6 వేలకు పైగా అక్షర స్వీకారాలు జరగగా, చదువుల తల్లి స్వర్ణ కిరీటంతో భక్తులకు దివ్యదర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం గురు మదనానంద పీఠాధిపతి, మాధవానంద సరస్వతి స్వామీజీ చేతులమీదుగా వేద విద్యార్థులకు "జయ" పట్టా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంక్షా రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త తదితరులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా ప్రసాదం అందజేశారు. మహోత్సవాన్ని పురస్కరించుకొని గజ్వేల్ ఏసిపి నర్సింలు, సీఐ రవిరాజు, ఎస్సై కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



నిబంధనలకు లోబడి ఎన్నికల విధులు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రతిపక్షం,మెదక్ టౌన్, జనవరి 23

మున్సిపల్ ఎన్నికల విధులు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ఆర్ఓ,ఏఆర్ఓ లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఎన్నికల విధులు నిర్వహించే ఆర్ ఓ, ఏఆర్ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సైన్స్ అధికారి. రాజిరెడ్డి, సంబంధిత ఆర్వో,ఏఆర్వోలతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్వో ఎర్వోలకు పలు కీలక సూచనలు మార్గదర్శకాలు చేశారు. ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలు చాలా కీలకమైనవని అన్ని అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు నాలుగు మున్సిపాలిటీలు కలిసి 150 పోలింగ్ కేంద్రాలు,75 వార్డులు ఉన్నాయన్నారు.ఒక ఆర్ఓ కి మూడు పోలింగ్ కేంద్రాలు అప్పగించి నట్లు తెలిపారు.ఆర్వో నోటిఫికేషన్ విడుదల అయిన వెంటనే నోటిఫికేషన్ తేదీ నుండి మూడు రోజులపాటు నామినేషన్లు తీసుకోవాలని నాలుగో రోజు స్క్రూటినీ చేయాలని వ్యాలిడిటీ నామినేషన్లు డిస్ప్లే చేయాలని నామినేషన్లు ఉపసంహరణ ఉంటుందన్నారు.నామినేషన్ వేసే అభ్యర్థి మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ అయి ఉండాలన్నారు . ప్రపోజర్ మాత్రం ఆ వార్డుకు సంబంధించిన ఓటర్ అయి ఉండాలని చెప్పారు. పోటీదారుడు ఏ వార్డులోనైనా పోటీ చేయవచ్చని సూచించారు. ఎన్నికల ముందు ఎన్నికల సామాగ్రి సేకరించడం ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్ సిద్ధం చేసుకోవడం టెండర్, చాలెంజ్ ఓట్స్, పి ఓ డైరీ అన్ని పత్రాలు నింపడం , పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్ కౌంటింగ్ ప్రక్రియ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ నియామకం, నియామక పత్రాలు అందించడం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, సంబంధిత మున్సిపల్ కమిషనర్స్, ఆర్వో విఆర్వోలు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

ప్రతిపక్షం,మెదక్ టౌన్ జనవరి 23

మెదక్ మండల పరిధిలోని పేరూర్ లో మంజీరా నది తీరాన ఉన్నగరుడ గంగా సరస్వతి అమ్మవారి ఆలయంలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా పూజారి దోర్బల రాజమౌళి శర్మ, మహేష్ శర్మలు అమ్మవారికి మంజీరా నది జలాలతో అభిషేకం,పూజ తదితర కార్యక్రమాలు చేసి ఆమ్మవారిని విశేషాలంకరణ చేశారు.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చారు.అక్షరాభ్యాసం కోసం తీసుకొచ్చిన చిన్నారులతో ఆలయం ప్రాంగణంలో సందడి నెలకొన్నది. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది సామూహిక అక్షరాభ్యాసం చేయించేందుకు అన్ని ఏర్పాట్లు చేసి చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు.

దుబ్బాక కోర్టులో విధులు బహిష్కరించిన న్యాయవాదులు

- కోర్టు ఆవరణలో నిరసన

ప్రతి పక్షం దుబ్బాక జనవరి: 23

.సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో గురువారం కుంచెం అశోక్ అనే న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం దుబ్బాక నియోజక వర్గ కేంద్రం లో దుబ్బాక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుబ్బాక న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి, నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదిపై జరిపిన వ్యక్తి పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ న్యాయవాది చిటుకుల అశోక్,అమ్మన రాం చంద్రా రెడ్డి, నాగరాజు,భాస్కర్ రెడ్డి, బైండ్ల చంద్రయ్య, జెడ ఉపేందర్, కూరపాటి సంతోష్, యుగందర్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, రామకృష్ణ ప్రభు తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి

- సర్పంచ్ పంజ స్వామి

ప్రతి పక్షం,దౌల్తాబాద్, జనవరి 23:

రాజ్యాంగం మనకు కనిపించిన గొప్ప అవకాశం ఓటు హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని గాజులపల్లి సర్పంచ్ పంజ స్వామి అన్నారు. జాతీయ ఓటు హక్కు దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాజులపల్లి సర్పంచ్పంజ స్వామి, పంచాయతీ కార్యదర్శి హంసకేతన్, ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద గ్రామ ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.బ్రిటిష్ కాలంలో కొందరికి ఓటు హక్కు ఉండేదని, మహిళలకు ఓటు హక్కు లేదని కానీ దేశానికి స్వతంత్రం వచ్చాక సమాజంలో ఉన్న వర్గాలకు రాజ్యాంగంలో సమానంగా ఓటు హక్కు కల్పించిందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్, అంగన్వాడి టీచర్ సరోజన, వార్డు సభ్యులు కుమార్, పాలకవర్గం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మరణాన్ని, వృద్ధాప్యాన్ని అడ్డుకోవచ్చు. వయసుని తగ్గించడం కూడా సాధ్యమే. శరీరంలోని అన్ని భాగాలు ఒకే సారి ముసలితనం వైపు వెళ్తున్నాయంటే దానికి ఒక కారణం తప్పకుండా ఉంటుంది. అయితే మనిషి ఎక్కువ కాలం జీవిస్తే క్రియేటివిటీ తగ్గి సమాజంలో మార్పులు ఆగిపోయే ప్రమాదం ఉంది.

- ఎలాన్ మస్క్

ప్రాంతీయం

రోడ్డు భద్రత నియమాలు పాటించండి సురక్షితంగా గమ్యం చేరండి

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ల పంపిణీ.

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్ జనవరి 23:-

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సురక్షితంగా గమ్యం చేరుకోవాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు శుక్రవారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం నుండి ఆటోనగర్ నుండి రాందాస్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రతపై యువతకు అవగాహన కలిగించే విధంగా అతివేగం ప్రమాదకరం హెల్మెట్ దారుణ మన ప్రాణాల్ని రక్షిస్తుంది. రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం సురక్షితంగా గమ్యాన్ని చేరదాం అనే అనే నినాదాలతో పురవీధులు మారుమోగాయి. రాందాస్ చౌరస్తా ఏరియాలో రోడ్డు భద్రత నియమాలపై. ప్రతిజ్ఞ నిర్వహించి అనంతరం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ యువత వేగాన్ని నియంత్రించుకోవాలని మనిషి జీవితం చాలా విలువైందని అందులో ప్రాణం విలువ వెలు. కట్టలేనిది అన్నారు జిల్లాలో రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ ద్విచక్రధ వాహనదారులే ఉన్నారని. వారు నిబంధనలు పాటించకుండా. ప్రయాణం చేయడం వల్ల విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం రవాణా శాఖ ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు సలహాలు ద్వారా ప్రమాదాలు కాస్త తగ్గుముఖం పట్టాయని చెప్పారు. అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణ దగ్గర. ద్విచక్ర వాహనదారులకు ఎమ్మెల్యే హెల్మెట్లు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారుడు కి హెల్మెట్ తప్పనిసరి అని. చెప్పారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగులు తోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ద్విచక్ర వాహన ఉన్న ఉద్యోగులకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నిబంధనలు తీసుకురావడం జరిగింది అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై. ప్రజలు అవగాహన పెంపొందించుకుని. వారి నిండు జీవితాన్ని ప్రమాదాల బారిన పడకుండా రక్షించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్. నగేష్ ,అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్న కుమార్, రవాణా శాఖ అధికారి వెంకట స్వామి. సంబంధిత పోలీస్, యంత్రాంగం పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్య, సామాజిక ఎదుగుదలకు తల్లిదండ్రుల సమావేశం ఎంతో అవసరం

- కళాశాల ప్రిన్సిపల్ మధు శ్రీనివాస్

ప్రతి పక్షం,దౌల్తాబాద్, జనవరి 23:

విద్యార్థుల విద్య సామాజిక ఎదుగుదలకు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం సానుకూల అంశమని కళాశాల ప్రిన్సిపల్ మధు శ్రీవత్సవ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మధు శ్రీవాత్సవ మాట్లాడుతూ. విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలకు రావడం విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దామని, వ్యక్తిగత శ్రద్ధలు చూపిస్తూ, అకాడమిక్ పరంగా సందేహాలను ఎప్పటికప్పుడే అభివృద్ధి చేస్తూ, పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు రెండు సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాభివృద్ధి కోసం తమ కళాశాలకు అందించిన మౌలిక సదుపాయాల గురించి అదే విధంగా ఇటీవల కాలంలో ఇంటర్మీడియట్ నాలుగు డిజిటల్ ఛానల్ ను డిజిటల్ విద్య కోసం ఇతర పోటీపక్షులకు సంబంధం చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు చేసుకుంటూ విద్యార్థిని విద్యార్థులు అంకిత భావంతో క్రమశిక్షణతో సలహాలు సందేహాలను నివృత్తి చేసుకుంటూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధమై పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాజు, సుధాకర్, లక్ష్మీనారాయణ, మంగ్త నాయక్, శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి, భాగ్యమ్మ, రమ్య,నాగేశ్వరరావు, పవన్ కుమార్,సత్యనారాయణ,గంగారం, భాను,నరసవ్వ,మయూరి తదితర కళాశాల బృందం పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సహాయం

ప్రతిపక్షం,మెదక్ టౌన్,జనవరి 23

మెదక్ పట్టణానికి చెందిన సాయిబాబా దేవాలయం పూజారి చాలా కాలం సేవలు చేసిన చందు పంతులు రెండు కిడ్నీ పూర్తిగా పాడైపోయి తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యాడు. అనారోగ్యం వలన పురోహితం కూడా చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ కష్ట పరిస్థితులలో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నాడు. చందు పూజారి పరిస్థితి తెలుసుకున్న తన చిన్ననాటి మిత్ర బృందం ఆధ్వర్యంలో వెస్లీ చారిటీ నుండి రూ.30 వేలు,కొంతమంది మిత్రులు దాదాపు 20వేల నిత్యవసర వస్తువులు అందించారు.పూజారి యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితులు చాలా కష్టంగా ఉన్నాయి,కాబట్టి ఎవరైనా సాయిబాబా భక్త బృందం కానీ ఇంకా ఎవరైనా దాతలు కానీ ముందుకు వచ్చి పూజారికి అండగా ఉండాలని వెస్లీ చారిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా సహాయం చేసిన వెస్లీ చారిటబుల్ సభ్యులకు,తోటి స్నేహితులకు చందు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫజల్, సులేమాన్ చంద్రశేఖర్, ఆనంద్, చరణ్, నర్సింలు, మధు, ఉపేందర్, శ్రీనివాస్ మరియు ఇతర మిత్రులు ఉన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపా రాణి

ప్రతిపక్షం,తొగుట, జనవరి 23

తొగుట మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపేట ,గోవర్ధనగిరి గ్రామాలలో డీఏవో స్వరూపా రాణి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. రైతులు ప్రభుత్వ పథకాలు పొందడానికి వీలుగా తమ భూమి వివరాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వానికి సంబంధించిన పథకాలు అయినటువంటి పి ఎం కిసాన్(2000) డబ్బులు, సబ్సిడీ పై ఇస్తున్న ఎరువుల బస్తాలు,పంట దిగుబడి కొనుగోళ్లకు మద్దతు ధర మరియు పంట రుణాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నంబరు తప్పనిసరి కావున ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని సూచించారు .ఈ రిజిస్ట్రేషన్ ద్వారా ప్రతి రైతుకి ఆధార్ నంబర్ వలె ప్రత్యేక రైతు గుర్తింపు నంబర్ ఇవ్వబడును అని పేర్కొన్నారు... కార్యక్రమం లో వ్యవసాయ అధికారి మోహన్ ఏఈఓలు దేవేందర్ ,నాగార్జున ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బాలికలకు న్యాయ అవగాహన కార్యక్రమం

ప్రతిపక్షం ప్రతినిధి, సంగారెడ్డి, జనవరి 23:

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో కొత్లాపూర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల, బాలికల కళాశాలలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి బి.సౌజన్య మాట్లాడుతూ బాలికల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అన్నారు. బాల్య వివాహాలు, పోక్సో, గృహహింస, బాలల న్యాయ చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సేవలు, హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణమే లక్ష్యంగా నూతన సర్పంచులు పని చేయాలి

- జిల్లాలో ఆదర్శ గ్రామాలుగా గ్రామపంచాయతీలను తీర్చిదిద్దే బాధ్యత సర్పంచులదే
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రతిపక్షం, మెదక్ టౌన్, జనవరి 23

మెదక్ జిల్లాలో ఆదర్శ గ్రామాలుగా గ్రామపంచాయతీలను తీర్చిదిద్దే బాధ్యత సర్పంచ్లుదేనని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మెదక్ డిగ్రీ కళాశాల ఆవరణలో సర్పంచులు మొదటి విడత శిక్షణ ముగింపు కార్యక్రమంలో డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు,సంబంధిత సర్పంచులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర చాల ముఖ్యమని,గ్రామాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని పంచాయతీ పాలన విధులు, అభివృద్ధికి సంబందించిన శిక్షణ కార్యక్రమములో అనేక అంశాలపై అవగాహన పెంపొందించామని తద్వారా గ్రామాల అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు.సర్పంచ్ లు బాగా పని చేస్తేనే వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు.పంచాయతీ రాజ్ చట్టంలో సర్పంచ్ లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశాలను శిక్షణలో ఉన్నాయన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పాఠశాలల నిర్మాణం పనులు, సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామంలో అమలు పరచాలని అన్నారు.గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ,త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్ లు చురుకుగా పని చేయాలిసిన అవసరం ఉందన్నారు.ప్రతీ గ్రామం శుభ్రంగా ఉంచాలన్నారు.పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు,ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు, ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణం తద్యమని తెలిపారు.అనంతరం శిక్షణ నిమిత్తం నూతన సర్పంచులకు సర్టిఫికెట్స్ అందించారు.ఈ కార్యక్రమంలో డి ఎల్. పి ఓలు సాయిబాబా, మెదక్ సురేష్ బాబు,శివంపేట ఎంపీఓ తిరుపతిరెడ్డి, నర్సాపూర్ ఎంపీఓ మహమ్మద్ మోజం హుస్సేన్ లు, జిల్లా పంచాయతీ ఆఫీస్ సిబ్బంది, ప్రవీణ్ కుమార్, హరీష్,లతీఫ్ నూతన సర్పంచ్ లు,తదితరులు పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో రాణించాలంటే సృజనాత్మకత అవసరం

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన–2026 ముగింపు వేడుకల్లో పాల్గొన్న మంత్రి

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 23 :

పోటీ ప్రపంచంలో రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్మెంట్, సృజనాత్మకత అవసరమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా కొల్లూరు గ్రామంలోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన-2026 ముగింపు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల వైజ్ఞానిక ఆవిష్కరణల స్టాళ్లను పరిశీలించి, వాటి ఉపయోగాలు, సాంకేతిక అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఆలోచనా విధానం, సృజనాత్మకతను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో మన పిల్లలు రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్‌మెంట్, సృజనాత్మకత తప్పనిసరిగా అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్యా,వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రాథమిక విద్య నుంచి ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తూ విద్యా రంగాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ తో కూడిన క్వాలిటీ ఎడ్యుకేషన్, అలాగే మెరుగైన వైద్య సేవలను సామాన్యులకు ఉచితంగా అందించడం తెలంగాణ ప్రభుత్వ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాస్థాయిలోనే 90 శాతం వైద్య చికిత్సలు అందేలా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని, సూపర్ స్పెషాలిటీ సేవల కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజా వైద్యాన్ని పటిష్టం చేస్తున్నామని తెలిపారునర్సింగ్ వృత్తిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తోందని, నర్సింగ్ విద్యార్థులు విదేశాల్లో సేవలందించేందుకు జపనీస్, జర్మన్ వంటి విదేశీ భాషల్లో శిక్షణ అందిస్తున్నామని మంత్రి వివరించారు.విద్యార్థులు సృజనాత్మకత, స్కిల్, క్వాలిటీ, భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు. ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో ఆలోచనా శక్తి, సృజనాత్మకత, ఐక్యూ స్థాయిని పెంచుతాయని అన్నారు.ఈ ప్రదర్శనలో అద్భుతమైన ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు మంత్రి నగదు బహుమతులు, షీల్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులను మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య, అంజి రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్, ఎస్సిఆర్టి డైరెక్టర్ రమేష్, అదనపు కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ సీఈఓ రామకృష్ణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై మనోహరాబాద్ ఐటిసి కంపెనీ కార్మికులకు అవగాహన

- మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్

ప్రతిపక్షం, చేగుంట, జనవరి 23:

పరిశ్రమల ప్రాంతాల్లో కార్మికులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ పిలుపునిచ్చారు . రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు అలైవ్ అరైవ్ కార్యక్రమం చేపట్టారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐ టి సి కంపెనీ కార్మికులకు ఆయన అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా మంది కార్మికులు గురవుతున్నారని ఎలిమెంట్ ధరించకపోవడం వేగంతో వెళ్లడం ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం చేయడం అందుకు కారణం అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణమని ద్విచక్ర వాహనాలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. కార్లు ఇతర వాహనాలు బెల్టు తగిలించకుండా డ్రైవింగ్ చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని మహేందర్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్మికులతోకంపెనీ యాజమాన్యంతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ సిఐ రంగాకృష్ణ మనోహరాబాద్ ఎస్సై సుభాష్‌గౌడ్ ఐటీసీ కంపెనీ జనరల్ మేనేజర్ ఆనంద్ జాడి ఫ్యాక్టరీ మేనేజర్ శివం కర్ర హెచ్ ఆర్ మేనేజర్ నరసింహ కంపెనీ అడ్మిన్, కార్మికులు పాల్గొన్నారు.

పారిశ్రామిక అభివృద్ధికి భూసేకరణను వేగవంతం చేయాలి

- చెల్లించిన పరిహారం వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 23 :

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి కి భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని, అలాగే భూములు ఇచ్చిన రైతులకు పరిహార అవార్డులు సకాలంలో చెల్లించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో టీజీఐఐసీ ఈడీ వీరారెడ్డి తో కలిసి టీజీఐఐసీ భూసేకరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి కోసం జిల్లాలో చేపట్టిన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు భూసేకరణ పూర్తైన భూముల రికార్డు మ్యాపులను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు చెల్లించిన పరిహారం వివరాలు, ఇంకా చెల్లించాల్సిన పెండింగ్ మొత్తాల వివరాలను సమగ్రంగా నివేదిక రూపంలో సమర్పించాలని సూచించారు. గతంలో కేటాయించిన నిధుల వినియోగంపై కూడా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, నిమ్స్ ప్రత్యేక అధికారిణి విశాలాక్షి, సంగారెడ్డి ఆర్డీవో రాజేష్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

- బండారు కవిత స్వామి గౌడ్ సర్పంచ్ వెంకట్రావుపేట

ప్రతిపక్షం,తొగుట, జనవరి 23:

విద్యార్థులు ఉన్నత లక్ష్యం తో ముందుకు సాగాలని మండలంలోని వెంకట్రావుపేట సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. వసంత పంచమి సందర్భంగా వెంకట్రావుపేట లోని లిటిల్ బర్డ్స్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, ఉప సర్పంచ్ లింగం, వార్డు సభ్యులు ఎంగలి నరేందర్, జహంగీర్, వేణుగోపాల స్వామి దేవాలయ మహిళా కమిటీ చైర్మన్ రాయారావు అరుణ, కరస్పాండెంట్ నరేష్ కుమార్, ప్రిన్సిపాల్ తగరం అశోక్ ఉపాధ్యాయ బృందం, బయ్యారం స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

"

ఎస్ఐఆర్ ఆందోళన కారణంగా పశ్చిమ బెంగాల్‌లో ప్రతిరోజు మూడు నుంచి నాలుగు ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే మరణాలు 110కి చేరాయి. మరో 45 మంది చావు బతుకుల మధ్య ఉన్నారు. కేంద్రం, ఎన్నికల కమిషన్ వీటికి బాధ్యత వహించాలి. ఇప్పటికే 58 లక్షల ఓట్లను తొలగించారు. మరో 1.66 కోట్ల మంది అర్హతపై విచారణ చేస్తున్నారు. ఇన్నేళ్ల తరువాత దేశ పౌరులమో కాదో నిరూపించుకోవాలా?

- మమతా బెనర్జీ, పశ్చిమ బెంగాల్ సీఎం

ప్రాంతీయం

ఘనంగా వసంత పంచమి వేడుకలు

ప్రతిపక్షం, దుబ్బాక, జనవరి 22:

వసంత పంచమి సందర్భంగా అంతర్జాతీయ యోగ గురూజీ శ్రీ దయాకర్ గురూజీ ఆధ్వర్యం లో శుక్రవారం దుబ్బాక పట్టణం లోని రజనీ కాంత్ రెడ్డి స్కూల్ , గ్లోబల్ స్కూల్ , దిశ స్కూల్ , గాయత్రి వివేకానంద పాఠశాల, సిద్ధార్థ పాఠశాల,దిశ వింగ్స్ పాఠశాలలో భగవద్గీత శ్లోకాల కంఠస్థ శిక్షణ తో పాటు సరస్వతి నమస్తుభ్యం, వరదే కామ రూపిణీమ్, విద్యారంభం కరిష్యామి, సిద్ధిర్ భవతు మే సదా అని చిన్నారులకు అక్షరాభ్యాసం తో పాటు సరస్వతి బీజ మంత్రాన్ని ఉపదేశించడం జరిగింది.అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థుల కు ,ఉపాధ్యాయులకు , ఉపాధ్యాయులకు భగవద్గీత శ్లోకాల కంఠస్థ బుక్స్ ను వారికి అందజేశారు. వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు ఈ సంస్కార శిక్షణను నిర్వహించడాన్ని తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు దయాకర్ గురుజికి విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు
తోట కమలాకర్ రెడ్డి పరామర్శ

ప్రతిపక్షం మిడిదొడ్డి, జనవరి 23:

రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకులు మృతి చెందిన బాధిత కుటుంబాన్ని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి పరామర్శించారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన సల్మెడ కుమార చారి తన కుమారుడు సుశాంత్ రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని బాధిత కుటుంబాన్ని కమలాకర్ రెడ్డి పరామర్శించి, ఓదార్చారు. చిన్న వయసులో కుమార చారి మృతి చెందడంతో కుటుంబం రోడ్డున పడిందన్నారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, 10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి , ఉప సర్పంచ్ బాలరాజు ,నాయకులు ఐలయ్య, రమేష్, యాదగిరి, గోపాల్, అనిల్, ఐలయ్య, రమేష్, బాలరాజు ,నర్సింలు, రాజు, దుర్గా రెడ్డి పలువురు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి వేడుకలు

ప్రతిపక్షం చేర్యాల, జనవరి 23:

అంగన్వాడి టీచర్లు కత్తుల అండాలు, గర్నెపల్లి ఉపేంద్ర సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఘనంగా, కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చేర్యాల మండల విద్యాధికారి బి నరేందర్ హాజరై సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి, సరస్వతి దేవి జన్మదినం సందర్భంగా చిన్నారులకు,, తల్లిదండ్రులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని,,సర్కారు పాఠశాలలో సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. కత్తుల భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ జీవితం
ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

- నక్కలపల్లి సర్పంచ్ యాదయ్య

ప్రతిపక్షం, మొయినాబాద్, జనవరి 23 :

సుభాష్ చంద్రబోస్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని నక్కలపల్లి గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గ్రామంలో ఉపసర్పంచ్ నిరంజన్ గౌడ్, పాలకవర్గం, గ్రామస్తులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర పోరాటంలో నేతాజీ చేసిన త్యాగాలు అమూల్యమైనవని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సుభాష్ చంద్రబోస్ అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య , ఉపసర్పంచ్ నిరంజన్ గౌడ్, వార్డు సభ్యులు జీవన్ కుమార్,మంగళారం రవీందర్, నాయకులు నీలకంఠం,గౌరి రవి,చాకలి మల్లేష్,గౌరి శ్రీకాంత్, లక్ష్మణ్,మధు, అర్జున్, నవీన్, శ్రీకాంత్, సంపత్, సమీర్,సాయి కుమార్,ప్రశాంత్,విక్రమ్,శివ,మిట్టు,రాజు, మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ప్రజా పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం
- ఇందిరమ్మ స్ఫూర్తితో రేవంత్ పాలన
- ఐదు మున్సిపాలిటీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం
- మున్సిపల్ ఎన్నికల్లో సర్వేలన్ని కాంగ్రెస్ కే అనుకూలం
- సమిష్టిగా పని చేసి ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురేయండి
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 23 :

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. శుక్రవారం పటాన్ చెరు నియోజకవర్గంలోని ముత్తంగి పీఎస్ఆర్ గార్డెన్స్ లో ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపాలిటీలు, జిన్నారం ఎన్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో గుమ్మడిదల, జిన్నారం, గడ్డ పోతారం మున్సిపాలిటీల కాంగ్రెస్ సన్నాహక సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్, పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. తాను వ్యక్తిగతంగా నిర్వహించిన సర్వేలో పటాన్ చెరులో కాంగ్రెస్ కే అనుకూలంగా ఉందన్నారు. గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చి అందరూ సమిష్టిగా కష్టపడి పనిచేస్తే ఐదు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేయవచ్చని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణలో సాగుతున్న ప్రజా పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్ నాయకత్వంలో వరుస ఓటములు ఎదురవుతున్న సోషల్ మీడియా ద్వారా అవాస్తవలు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఆ పార్టీ సోషల్ మీడియాను ఎదుర్కోవడానికి కాంగ్రెస్ సోషల్ మీడియాను బలోపేతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ద్వారా ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం తో లబ్ది చేకూరుతుందని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ల విషయంలో తీవ్ర పోటీ నెలకొందని, క్షేత్ర స్థాయిలో ప్రజలు, కార్యకర్తల అభిప్రాయం మేరకు సమిష్టి నిర్ణయంతో గెలుపు గుర్రాలకు టిక్కెట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. టిక్కెట్లు దక్కని నేతలు అసంతృప్తికి గురికాకుండా పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఆ నాయకులకు అభివృద్ధి పనులలో భాగస్వామ్యం చేయడంతో పాటు పార్టీ పదవులలో పెద్ద పీట వేసి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మెదక్ పార్లమెంటు ఇంచార్జి నీలం మధు మాట్లాడుతూ కొందరు నాయకులు పనిగట్టుకుని కాంగ్రెస్ లో వర్గాలు ఉన్నాయని కార్యకర్తలను అయోమయానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కానీ కాంగ్రెస్ లో వర్గాలు లేవని ఉన్నది ఒక్కటి కాంగ్రెస్ పార్టీ వర్గమేనని స్పష్టం చేశారు. అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేసి ఐదు మున్సిపాలిటీల పై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కష్టపడ్డ కార్యకర్తలకు మంచి రోజులు రాబోతున్నాయని పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఎక్కడ టిక్కెట్ల కేటాయింపు జరగలేదని అందరి అభిప్రాయాలను తీసుకుని గెలిచే నాయకులకు టిక్కెట్లు కేటాయిస్తామన్నారు. టిక్కెట్ దక్కని నాయకులు నిరుత్సాహపడకుండా పార్టీ అధిష్టాన నిర్ణయాన్ని గౌరవించి వారి గెలుపు కోసం పని చేయాలని కోరారు. టిక్కెట్లు రాని నాయకులకు పార్టీ పదవులలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, జనరల్ సెక్రటరీలు శశికళ యాదవ రెడ్డి, చిన్న ముదిరాజ్, కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్ చెరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని పథకం పునరుద్ధరించాలి

- పేదల వ్యతిరేకి బీజేపీ. ప్రభుత్వం
- మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరణ
- ఏఐసీసీ.కార్యదర్శి,ఇంచార్జి సచ్చిన్ సావత్,
- డీసీసీ ప్రెసిడెంట్ ఆంక్షా రెడ్డి

ప్రతిపక్షం చిన్నకోడూరు, జనవరి 23 :

నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తోందని, పేదప్రజల వ్యతిరేకి బీజేపీ ప్రభుత్వం అని ఏఐసీసీ,కార్యదర్శి,ఇంచార్జి సచ్చిన్ సావత్ ,డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి ఆరోపించారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉపాధి హామీ కూలీలా సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామా పంచాయితీలకు రాజ్యాంగ బద్దంగా లభించె అధికారాలను నిర్వీర్యం చేస్తూ ,మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసినందున ,వెంటనే పునరుద్దీకరించాలన డిమాండ్ చేశారు . కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో సోనియా గాంధీ కృషివల్ల ఉపాధి హామీ హక్కు పథకం ద్వారా సంవత్సరానికి ప్రతి పేదవాడికి 150రోజుల పనిదినాలు కలిపించి ,వారు కోరుకున్న చోట పని కలిపించి పేదవారికి ఉపాధి కలిపించిందన్నారు .ఈ బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టం విబి జి రామ్ జీ చట్టం ద్వారా కేంద్రం నోటి పై చేసి ,బడ్జెట్ కేటాయిస్తే మాత్రమే ప్రజలకు పని లభిస్తుందన్నారు .ప్రజలు కోరుకుంటే పని కలియించె పరిస్థితి నుండి ,ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రాంతాల్లో మాత్రమే పని కలిపించె విదంగా ఉన్న ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు .గతంలో గ్రామా పంచాయతీ తీర్మానాలతో పనికలిపించే విదంగా ఉన్న చట్టాన్ని ,ఇప్పుడు ఈ బీజేపీ ,మోడీ ప్రభుత్వం .కేంద్రం నిర్ణయానికి హక్కులు కలిపించే విదంగా చట్టం చేసిందని ఇలాంటి చట్టం ప్రజలకు అవసర అని ప్రశ్నించారు .అంతే కాకుండా గత చట్టం లో వేతనాలు 100శాతం కేంద్రం భరించే విదంగా ఉన్న చట్టాన్ని ,ఇప్పుడు 40శాతం రాష్ట్రము చెల్లించాలి అనే నిబంధనతో రాష్ట్రాలకు ఆర్థిక భారం అవుతుందన్నందున నిధుల విడుదలలో జాప్యం అయ్యే పరిస్థితి ఉందన్నారు .ఈ కొత్త చట్టం కేంద్రం వాటా 40 శాతం తగ్గించి ,125రోజుల పనికల్పిస్తాము అని చెప్పడం పెదప్రజలను మోసం చేయడమే అన్నారు .గతంలో గ్రామా పంచాయితీలకు ఉపాధి హామీ నిధులతో గ్రామంలో ఏదైనా అభివృద్ధి చేసుకునే వీలుండేదని ,ఇప్పుడు కేవలం కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు అమలు పరిచే సమస్తలుగా మారి పనుల పై అధికారం కోల్పోవలసి వస్తుందని మండిపడ్డారు .బీజేపీ ప్రభుత్వానికి పేదలపై కానీ ,గ్రామపంచాయితీల అభివృద్ధి పై కానీ చిత్త శుద్ధి ఉంటే వెంటనే ఈ కొత్తచట్టాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేసారు .ఈ కొత్త చట్టం ద్వారా జరుగుతున్న మోసాన్ని ప్రజలకు వివరించి ,బీజేపీ ప్రభుత్వం పై పెద్దఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేపడుతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ బీజేపీ ప్రభుత్వం .గతంలో రైతులను మోసం చేసేవిదంగా చేసిన నల్ల చట్టాలపై పోరాటం చేసిన విదంగా ఈ చట్టం పైకూడా ప్రజలతో కలిసి పోరాడుతామన్నారు. మహాత్మా గాంధీ స్వాతంరం కోసం పోరాటం చేసిన వ్యక్తి అని ,అయన పేరు తో ఉన్న పథకాన్ని తొలగించడం అవివేకం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయిని నర్సింహారెడ్డి, సూర్యవర్మ ,జి శ్రీను , మార్కసతీస్ ,బంక చిరంజీవి ,కల్లూరి నర్సింలు ,కోరిమి రాజు ,గుండు వెంకట్ ,బత్తిని గణేష్ ,బర్ల స్వామి ,రెడ్డి మహేందర్ రెడ్డి ,ఒగ్గు కిషన్ , ,యేసు కనకయ్య, పంజా కుమార్ ,ఎర్రం నవీన్ ,గంట శ్రీనివాస్ ,కర్ణాకర్ ,సామల సంతోష్ ,శంకర్ బాబు ,శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు

నిజామాబాద్‌లో 'సెక్యూరిటీ కౌన్సిల్' ప్రారంభం

- లోగో ఆవిష్కరించిన రాష్ట్ర డీజీపీ శివధర్
- రోడ్డు ప్రమాదాల నివారణకు ఉద్యమంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో హెల్మెట్ల పంపిణీ, బైక్ ర్యాలీ

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, జనవరి 23 :

నిజామాబాద్ జిల్లా పౌరుల భద్రతే లక్ష్యంగా, ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల సమన్వయంతో రూపుదిద్దుకున్న 'నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్' శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలోని జిల్లా మెడికల్ కళాశాల వేదికగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కౌన్సిల్ లోగోను ఆవిష్కరించారు. అనంతరం కౌన్సిల్ చైర్మన్‌గా సీపీసాయి చైతన్య, కన్వీనర్‌గా అదనపు డీసీపీ బస్వారెడ్డి, జనరల్ సెక్రటరీగా కవితా రెడ్డితో పాటు ఇతర సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రధానంగా మహిళా,చిన్న పిల్లల రక్షణ, ట్రాఫిక్ భద్రత, మౌలిక సదుపాయాల రక్షణ, సైబర్ సెక్యూరిటీపై దృష్టి సారిస్తుంది. కార్పొరేట్ సంస్థలు, విద్యా సంస్థలు, గృహ సంఘాలు, వ్యాపార వర్గాలను భాగస్వాములను చేస్తూ నగరాన్ని సురక్షితమైన గమ్యస్థానంగా మార్చడమే దీని అంతిమ ఉద్దేశం. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ హైదరాబాద్, సైబరాబాద్ తరహాలో నిజామాబాద్‌లో కూడా ఇటువంటి కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. "ప్రస్తుతం 8 ప్రధాన విభాగాలతో ఈ కౌన్సిల్ పని చేస్తుందన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలు పెరిగిపోతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు గతంలో జుమ్మారాత్ బజార్‌లో దొంగలించిన సొత్తు అమ్మేవారు, ఇప్పుడు 'డార్క్ వెబ్' అటువంటి అడ్డాగా మారిందని, ఆధార్, క్రెడిట్ కార్డు వివరాలు సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని డీజీపీ వెల్లడించారు. ఇటీవల 'డిజిటల్ అరెస్ట్' పేరుతో పోలీస్ డ్రెస్సుల్లో వచ్చి మోసగిస్తున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయని, ప్రజలు ఇలాంటి ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు డ్రైవర్ మాత్రమే కాకుండా వెనుక కూర్చున్న వారు కూడా తప్పక హెల్మెట్ ధరించాలనీ అన్నారు. కార్లలో ప్రయాణించే వారందరూ తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ఓవర్ టేకింగ్ ఎప్పుడూ కుడి వైపు నుంచే చేయాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు పరిసరాలపై దృష్టి సారించాలని కోరారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పోలీసులను ఆదేశించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని డీజీపీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పోలీసు ఉన్నతాధికారులు , సిబ్బంది మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హెల్మెట్లు ధరించి పాల్గొని, ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ కార్యక్రమంలో ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఐజిపి మల్టీజోన్ 1 , పోలీస్ కమిషనర్ సాయి చైతన్య , అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి , అదనపు డీసీపీ (ఏ.ఆర్) రామచంద్ర రావు, నిజామాబాద్ , ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్, సి టి సి ఏసిపిలు, సిఐలు , ఎస్సైలు కౌన్సిల్ సభ్యులు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయంతో పాటు రెన్యూవబుల్‌ఎనర్జీ సంస్థలకూ బ్యాంకులు అధిక రుణాలివ్వాలి. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారెంటీ ఇస్తున్నాయి. అమరావతిని ఆర్థిక సంస్థల కేంద్రంగా మారుస్తున్నాం. 15 బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు అవుతున్నాయి. డ్వాక్రా సంఘాల ఖాతాలపై వేస్తున్న 15 రకాల చార్జీలను తగ్గించాలి. ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్‌ను ప్రోత్సహించాలి.

- ఏపీ సీఎం చంద్రబాబు

డీఎంకేకు కౌంట్‌డౌన్ మొదలు

డీఎంకే పార్టీకి కౌంట్‌డౌన్ మొదలైందని.. తమిళ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. శుక్రవారం ఆయన తమిళనాడులో ఎన్డీఏ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. చెన్నై సమీపంలోని మదురాంతకం వద్ద జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. తమిళనాడులో ఎన్డీఏ గెలుపు ఖాయం అంటూ ధీమా వ్యక్తం చేశారు.డీఎంకేను సీఎంసీ ప్రభుత్వం(అవినీతి, మాఫియా, క్రైమ్) అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమిళనాడు ప్రజలు ఈ పార్టీని వేరులతో సహా పెకిలించి మార్పు కోసం ఓటు వేయాలని నిర్ణయించుకున్నారంటూ మోదీ వ్యాఖ్యానించారు. వారసత్వ రాజకీయాలపై మోదీ మాట్లాడుతూ.. డీఎంకే ప్రభుత్వం కేవలం ఒకే కుటుంబం కోసం పనిచేస్తోందని విమర్శించారు. 2014 కంటే ముందు కేంద్రంలో కాంగ్రెస్, డీఎంకే అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన నిధుల కంటే, తమ ప్రభుత్వం తమిళనాడుకు మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించిందని మోదీ గుర్తుచేశారు. స్టాలిన్ ప్రభుత్వంలో డ్రగ్స్, మద్యం మాఫియాలు పెరిగిపోయాయంటూ ఎన్డీయేకు వేసే ప్రతి ఓటు తమిళనాడును మాదకద్రవ్యాల ముప్పు నుంచి విముక్తి చేస్తుందంటూ మోదీ చెప్పుకొచ్చారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీయే అధికారంలో ఉంటే (డబుల్ ఇంజిన్ ప్రభుత్వం) పెట్టుబడులను ఆకర్షించడం సులభమవుతుందన్నారు. దివంగత నేత జయలలిత హయాంలో శాంతిభద్రతలు, మహిళా రక్షణ బాగుండేదని.. ప్రస్తుత డీఎంకే ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందంటూ ప్రధాని మోదీ ఆరోపించారు.

విశ్వ వీక్షణం

మెగ్నీషియం లోపం? ఆహారంతోనే పరిష్కారం!

మన శరీరానికి అవసరమయ్యే కీలకమైన పోషకాల్లో మెగ్నీషియం ఒకటి. గుండె జబ్బులు, మధుమేహం, ఆస్టియోపోరోసిస్, నాడీ సంబంధిత రుగ్మతలను నివారించడంలో మెగ్నీషియం కీలకపాత్ర పోషిస్తుంది. దీర్ఘకాలిక ఆరోగ్యంలో మెగ్నీషియం పాత్ర ఎంతో ఉంటుంది. శక్తి ఉత్పత్తి, కండరాలు పనితీరు, నాడుల పనితీరు, రక్తపోటు నియంత్రణ, ఎముకలను దృఢంగా చేయడం, బోలు ఎముకలు వంటి 300 కి పైగా జీవరసాయన ప్రతి చర్యలకు మద్దతును ఇస్తుంది. కానీ ప్రస్తుత కాలంలో మనలో చాలా మంది దాదాపు 15 నుండి 40 శాతం మంది మెగ్నీషియం లోపంతో బాధపడుతున్నారు. శరీరంలో మెగ్నీషియం లోపించడం వల్ల మనం అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలసట, కండరాల తిమ్మిరి, నిద్రలేమి, అధిక రక్తపోటు వంటి లక్షణాలను బట్టి మన శరీరంలో మెగ్నీషియం లోపించిందని గుర్తించాలి.

ఆకుకూరలు..

అయితే మనం తీసుకునే ఆహారాల ద్వారా కూడా మనం మెగ్నీషియం లోపాన్ని అధిగమించవచ్చు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మెగ్నీషియం లోపం తగ్గడంతో పాటు భవిష్యత్తులో కూడా రాకుండా ఉంటుంది. సహజంగా మెగ్నీషియం స్థాయిలను పెంచుకోవడానికి తీసుకోవాల్సిన ఆహారాలేమిటో.. ఇప్పుడు తెలుసుకుందాం. ఆకుకూరలను తీసుకోవడం వల్ల మెగ్నీషియం స్థాయిలు పెరుగుతాయి. 100గ్రాముల పాలకూరలో 79 నుండి 87 మి.గ్రా., తోటకూరలో 55 నుండి 60 మి.గ్రా., మెంతి ఆకుల్లో 51 నుండి 59 మి.గ్రా., మునగాకులలో 24 నుండి 45 మి.గ్రా.ల మెగ్నీషియం ఉంటుంది. ఆకుకూరలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మెగ్నీషియం లోపం తగ్గుతుంది. రోజూ కనీసం ఒక ఆకు కూరనైనా తీసుకునే ప్రయత్నం చేయాలి.

గింజలు..

అలాగే బాదంపప్పు, జీడిపప్పు, వాల్‌నట్స్, పిస్తా, బ్రెజిల్ నట్స్, అవిసె గింజలు, గుమ్మడి గింజలు, పొద్దు తిరుగుడు గింజలు వంటి వాటిల్లో కూడా అధిక మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది. బాదంపప్పులో 260 నుండి270 మి.గ్రా., జీడిపప్పులో 292 మి.గ్రా., వాల్‌నట్స్ లో 158 నుండి 168 మి.గ్రా., పిస్తా పప్పులో 121 మి.గ్రా., అవిసె గింజలు 393 మి.గ్రా., గుమ్మడి గింజలు 535 మి.గ్రా., పొద్దు తిరుగుడు విత్తనాలు 325మి.గ్రా., నువ్వులు 356 నుండి 370 మి.గ్రా.ల మెగ్నీషియం ఉంటుంది. ఈ గింజలను రోజూ వారీ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మెగ్నీషియం లోపం తలెత్తకుండా ఉంటుంది.

తృణ ధాన్యాలు..

ఇక మెగ్నీషియం లోపంతో బాధపడే వారు తృణ ధాన్యాలను, చిక్కుళ్లను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల మెగ్నీషియం స్థాయిలు సహజంగానే పెరుగుతాయి. జొన్నలు, సజ్జలు, రాగి వంటి తృణ ధాన్యాలు మెగ్నీషియం అద్భుతమైన వనరులు. అలాగే కందిపప్పు, శనగపప్పు, పెసరపప్పు వంటి వాటిని తీసుకోవడం వల్ల తగిన మోతాదులో శరీరానికి మెగ్నీషియం లభిస్తుంది. రోజూ ఏదో ఒకరకం పప్పును ఆహారంలో భాగంగా తీసుకునే అలవాటు చేసుకోవడం వల్ల మెగ్నీషియం లోపం రాకుండా చూసుకోవచ్చు. అదే విధంగా నీటిని తాగడం వల్ల ఒకప్పుడు మన శరీరానికి అవసరమయ్యే పోషకాలు లభించేవి. కానీ ఇప్పుడు నీటిని తాగినా కూడా పోషకాలు లభించడం లేదు. పోషకాలు కలిపిన నీటిని తీసుకోవడం ఇప్పుడు ట్రెండ్ గా మారింది. మెగ్నీషియం లోపంతో బాధపడే వారు మెగ్నీషియం కలిపిన నీటిని తీసుకోవచ్చు. అయితే ఈ నీటిని తాగే ముందు వైద్యులని సంప్రదించడం మంచిది. ఈ విధంగా తగిన ఆహారాలను తీసుకోవడం వల్ల మెగ్నీషియం లోపం తగ్గడంతో పాటు భవిష్యత్తులో కూడా రాకుండా ఉంటుంది. అయితే మెగ్నీషియం లోపం అధికంగా ఉన్నవారు మాత్రం వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం మంచిది.

మెగ్నీషియం లోపం 11 హెచ్చరిక సంకేతాలు

అలసట: మీరు నిరంతరం అలసిపోయినట్లు లేదా బలహీనంగా అనిపించవచ్చు.

కండరాల సమస్యలు: కండరాల తిమ్మిరి, దుస్సంకోచాలు, వణుకు లేదా బలహీనత అనుభవించడం తక్కువ మెగ్నీషియం స్థాయిలను సూచిస్తుంది.

తలనొప్పి: మెగ్నీషియం లోపం వల్ల తరచుగా తలనొప్పి వస్తుంది.

వికారం మరియు వాంతులు: వికారం లేదా వాంతులు అనిపించడం మెగ్నీషియం సరిపోకపోవడానికి ప్రారంభ సంకేతాలు కావచ్చు.

ఆకలి నష్టం: మెగ్నీషియం లేకపోవడం వల్ల మీ తినాలనే కోరిక తగ్గుతుంది.

గుండె దడ: మీ గుండె వేగంగా కొట్టుకుంటున్నట్లు, కొట్టుకుంటున్నట్లు లేదా కొట్టుకుంటున్నట్లు అనిపించవచ్చు.

నిద్ర సమస్యలు: రాత్రిపూట నిద్రపోవడంలో ఇబ్బంది లేదా ఆలోచనలతో వణుకు పుట్టడం తక్కువ మెగ్నీషియంతో ముడిపడి ఉండవచ్చు.

ఐ ట్విచింగ్: తగినంత మెగ్నీషియం లేకపోవడం వల్ల కండరాల సడలింపులో దాని పాత్ర కారణంగా అసంకల్పిత కళ్ళు మెలితిప్పినట్లు అవుతుంది.

మలబద్ధకం: మెగ్నీషియం లోపం వల్ల ప్రేగు కదలికలు ఇబ్బంది పడతాయి మరియు మలబద్ధకం ఏర్పడుతుంది.

రుతు తిమ్మిరి: మెగ్నీషియం స్థాయిలు తక్కువగా ఉండటం వల్ల మరింత తీవ్రమైన రుతు నొప్పులు సంభవించవచ్చు.

ఆస్టియోపోరోసిస్ ప్రమాదం: మెగ్నీషియం లోపం వల్ల ఆస్టియోపోరోసిస్ వచ్చే అవకాశం పెరుగుతుంది, కాలక్రమేణా ఎముకలు బలహీనపడతాయి.

మెగ్నీషియం లోపాన్ని ఎలా గుర్తించాలి?

మెగ్నీషియం లోపం సాధారణంగా రక్త పరీక్ష ద్వారా నిర్ధారణ అవుతుంది మరియు కొన్ని సందర్భాల్లో, మూత్ర పరీక్ష కూడా నిర్వహించబడుతుంది. మీరు బలహీనత, చిరాకు, సక్రమంగా లేని హృదయ స్పందన, వికారం లేదా అతిసారం, లేదా అసాధారణ కాల్షియం/పొటాషియం స్థాయిలు ఉంటే, డాక్టర్ మీ మెగ్నీషియం స్థాయిలను తనిఖీ చేయడానికి రక్త పరీక్షను సూచించవచ్చు.

చికిత్స

మీ ఆహారంలో తగినంత మెగ్నీషియం లేకపోతే మీ డాక్టర్ మెగ్నీషియం సప్లిమెంట్‌ను సిఫార్సు చేస్తారు. మీ డాక్టర్ మోతాదుతో ప్రయోగాలు చేయాల్సి రావచ్చు ఎందుకంటే ఇది అప్పుడప్పుడు విరేచనాలకు కారణమవుతుంది. తీవ్రమైన పరిస్థితులలో మెగ్నీషియం ఇంట్రావీనస్‌గా అవసరం కావచ్చు.మీరు మెగ్నీషియం సప్లిమెంట్ తీసుకోవాలని ఆలోచిస్తున్నట్లయితే, ముందుగా మీ వైద్యునితో మాట్లాడండి ఎందుకంటే ఎక్కువ మెగ్నీషియం హానికరం. అధిక మోతాదులో వికారం, విరేచనాలు, కడుపు తిమ్మిరి మరియు తీవ్రమైన పరిస్థితులలో, అస్థిరమైన హృదయ స్పందన మరియు గుండె ఆగిపోవడం వంటివి సంభవించవచ్చు.

మోదీకి శశిథరూర్ సపోర్ట్?

కేరళలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయం ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ వ్యవహార శైలి కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడటం లేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ సమావేశాన్ని దుమ్మా కొట్టి.. కేరళలోనే ఉండటం చర్చనీయాంశంగా మారింది. అది కూడా మోదీ పర్యటిస్తున్న సమయంలో ఆయన కేరళలోనే ఉండటం మరోసారి అనుమానాలను పెంచింది.కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో కీలక వ్యూహాత్మక సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి సీనియర్ నేత శశిథరూర్ హాజరుకాలేదు. ఆయన నియోజకవర్గం తిరువనంతపురంలో ప్రధాని మోదీ పర్యటిస్తున్న సమయంలో ఆయన కేరళలోనే ఉన్నట్లు సమాచారం. ఈ పరిణామాలపై ఆయన కార్యాలయం స్పందిస్తూ.. కొలికోడ్‌లో జరుగుతున్న లిటరేచర్ ఫెస్ట్‌లో పాల్గొనేందుకే థరూర్ రాష్ట్రంలో ఉన్నారని తెలిపింది.ఇదిలా ఉండగా.. కాంగ్రెస్‌లో సీనియర్ నేత, నాలుగుసార్లు ఎంపీగా ఉన్న థరూర్.. ఇటీవల పలు సందర్భాల్లో ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించడం ఆ పార్టీని ఇబ్బందికి గురిచేస్తోంది. దీంతో రాష్ట్ర నాయకులు కూడా పార్టీ వ్యవహారాల్లో ఆయన్ను పక్కన పెడుతున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో ఇటీవల కొచ్చిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ తనతో సరిగా వ్యవహరించకపోవడంపై థరూర్ తీవ్ర కలత చెందినట్లు సమాచారం. ఈ విషయాన్ని ఆయన అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

900 మంది భారత ఖైదీల విడుదలకు రంగం సిద్ధం

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జైళ్లలో మగ్గుతున్న 900 మందికి పైగా భారత ఖైదీల విడుదలకు రంగం సిద్ధమైంది. జైళ్ల నుంచి విడుదల కానున్న ఖైదీల జాబితాను యూఏఈ అధికారులు అబుదాబిలోని భారత రాయబార కార్యాలయానికి అందజేశారు. గతేడాది డిసెంబర్ 2న యూఏఈ జాతీయ దినోత్సవం (ఈద్ అల్ ఇతిహాద్) పురస్కరించుకుని మొత్తం 2,937 మంది ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదిస్తున్నట్లు అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ప్రకటించారు. ఈ 2,937 మందిలో 900 మందికి పైగా భారతీయులు ఉండటం విశేషం. షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ క్షమాభిక్ష మేరకే ఇప్పుడు వందలాది మంది ఖైదీలకు విముక్తి లభించనుంది. కాగా ఈ విడుదల ప్రక్రియలో యూఏఈ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. శిక్షలో భాగంగా ఖైదీలకు విధించిన జరిమానాలు, పరిహార చెల్లింపులను కూడా ప్రభుత్వమే భరించనుంది ఈ నిర్ణయం యూఏఈ నిబద్ధతకు ఇది ప్రతిబింబంగా నిలుస్తుందని, వారి కుటుంబ సభ్యులపై పడే భారం, బాధ్యతలు తగ్గుతాయని యూఏఈ అధికారి ఒకరు పేర్కొన్నారు. కాగా యూఏఈ, భారత్ మధ్య మంచి స్నేహం ఉంది. ఇటీవలే అధ్యక్షుడు నహ్యాన్ భారత్ పర్యటనకు వచ్చారు. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి

ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలిగిన అమెరికా

ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా అధికారికంగా వైదొలిగింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా సిబ్బందిని యూఎస్ వెనక్కి పిలిపించింది. డబ్ల్యూహెచ్‌వోకు అగ్రరాజ్యం రూ.2 వేల కోట్లు బకాయిపడింది. బకాయిలు చెల్లించేవరకు యూఎస్ ఉపసంహరణ పూర్తికాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ తేల్చి చెప్పిందికోవిడ్ మహమ్మారిని అదుపు చేయడంలో, సంస్కరణలను అమలుచేయడంలో డబ్ల్యూహెచ్‌వో విఫలమైందంటూ యూఎస్ ఆరోగ్య, మానవ సేవల విభాగం ఆరోపించింది. సభ్య దేశాల రాజకీయ ప్రభావం కూడా కారణమేనని తెలిపింది. ఇకపై డబ్ల్యూహెచ్‌వోకు అమెరికా నుంచి వచ్చే అన్ని రకాల నిధులు నిలిపివేస్తున్నామని స్పష్టం చేసింది. డబ్ల్యూహెచ్‌వోకు సంబంధించిన సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపుల నుంచి కూడా వైదొలుగుతున్నట్లు యూఎస్ పేర్కొంది. అయితే, డబ్ల్యూహెచ్‌వో.. అమెరికా ఆరోపణలను తోసిపుచ్చింది. ఈ ఉపసంహరణ అమెరికాకే కాకుండా ప్రపంచ మొత్తానికి ఒక నష్టమని సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ గెబ్రియేసస్ పేర్కొన్నారు.సంస్థ నుంచి వైదొలుగుతున్నట్లు అమెరికా చెప్పగానే సరిపోదని.. సంస్థకు బకాయిపడిన 260 మిలియన్ డాలర్లను చెల్లించేవరకు డబ్ల్యూహెచ్‌వో నుంచి యూఎస్ ఉపసంహరణ సాధ్యం కాదని డబ్ల్యూహెచ్‌వో పేర్కొంది. మరోవైపు, ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెల్లించాల్సిన బకాయిలపై అమెరికా అధికారిక వర్గాలు స్పందిస్తూ.. సంస్థ నుంచి వైదొలగడానికి ముందు బకాయిలను పూర్తిగా చెల్లించాలనే చట్టబద్ధమైన నియమమేమీ లేదంటూ కొట్టిపారేశాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలు సందర్భాల్లో ఆ సంస్థ నుంచి వైదొలుగుతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఏడాది క్రితమే ట్రంప్ ఈ ఉపసంహరణకు సంబంధించిన కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు.

టెస్ట్ క్రికెట్‌లోకి విరాట్ రీఎంట్రీ?

టీమిండియాకు సంబంధించిన ఓ సంచలన వార్త ప్రస్తుతం క్రికెట్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. గతేడాది ఇంగ్లండ్ పర్యటనకు ముందు టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. సుదీర్ఘ ఫార్మాట్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడని ప్రచారం జరుగుతుంది. టీ20 వరల్డ్‌కప్ 2026 తర్వాత ఈ విషయం కార్యరూపం దాల్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రముఖ యూట్యూబర్ రోహిత్ జుగ్లాన్ వెల్లడించిన సమాచారం ప్రకారం.. బీసీసీఐ అధికారులు కోహ్లీని మళ్లీ టెస్ట్‌ల్లో ఆడమని సంప్రదించారు. ఈ విషయంలో ఓ బీసీసీఐ పెద్ద తలకాయ క్రియాశీలకపాత్ర పోషిస్తున్నారు. టెస్ట్ రిటైర్మెంట్ వెనక్కు తీసుకునే విషయంలో కోహ్లీ కూడా సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే జరిగితే భారత క్రికెట్‌లో పెను సంచలనంగా మారుతుంది. కోహ్లీ గతేడాది మే 12న అనూహ్యంగా 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు. సరిగ్గా ఐదు రోజుల ముందే నాటి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించి సంచలనం సృష్టించాడు. ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు ఐదు రోజుల వ్యవధిలో టెస్ట్‌ల నుంచి తప్పుకోవడాన్ని భారత క్రికెట్ అభిమానులు నేటికి జీర్ణించుకోలేకపోతున్నారు. రోకో టెస్ట్‌ల నుంచి అనూహ్యంగా తప్పుకోవడం వెనుక భారత క్రికెట్‌లో ఓ కీలక వ్యక్తి హస్తం ఉందని టాక్ నడిచింది. సదరు వ్యక్తితో విభేదాల కారణంగా రోకో టెస్ట్‌ల నుంచి అనూహ్యంగా తప్పుకున్నట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. రోకో అప్పటికే టీ20ల నుంచి వైదొలిగారు. టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన తర్వాత వారిద్దరు అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. ప్రస్తుతం రోకో వన్డేల్లో మాత్రమే కొనసాగుతూ, అద్భుతంగా రాణిస్తున్నారు.

రెండో టీ20లో భారత్ ఘన విజయం

భారత్ ఘన విజయం సాధించింది. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. 209 పరుగుల లక్ష్యాన్ని 15.2 ఓవర్లలో ఛేదించింది. ఇషాన్ కిషన్ (76; 32 బంతుల్లో 11×4, 4×6), సూర్యకుమార్ యాదవ్ (82*; 37 బంతుల్లో 9×4,4×6) అర్ధశతకాలతో చెలరేగారు. 468 రోజుల తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టీ20ల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. చివర్లో శివమ్ దూబె (36*;18 బంతుల్లో 1×4, 3×6) మెరుపులు మెరిపించాడు. లక్ష్య ఛేదనకు దిగిన టీమ్ ఇండియా ప్రారంభంలో తడబడింది. రెండు ఓవర్లలోపే ఓపెనర్లు సంజు శాంసన్ (6), అభిషేక్ శర్మ (0) పెవిలియన్‌కు చేరారు. హెన్రీ వేసిన తొలి ఓవర్ ఐదో బంతికి షాట్ ఆడిన శాంసన్.. రచిన్ రవీంద్ర చేతికి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. స్వల్ప వ్యవధిలోనే డఫీ బౌలింగ్‌లో కాన్వేకు క్యాచ్ ఇచ్చి అభిషేక్‌శర్మ డకౌట్‌గా వెనుదిరిగాడు. దీంతో భారత్ ఒక్కసారిగా ఒత్తిడిలో పడింది. అయితే, తొలి డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్, రెండో డౌన్‌లో వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ న్యూజిలాండ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. క్రీజులో నిలదొక్కుకుంటూ.. ఫోర్లు, సిక్సర్లతో పరుగుల మోత మోగించారు. కేవలం 21 బంతుల్లోనే ఇషాన్ కిషన్ అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. జట్టు స్కోరు 128 పరుగుల వద్ద సోధి బౌలింగ్‌లో హెన్రీకి క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబెతో కలిసి సూర్యకుమార్ యాదవ్ లక్ష్యాన్ని పూర్తి చేశాడు. న్యూజిలాండ్ బౌలర్లలో హెన్రీ, డఫీ, సోధి తలో వికెట్ తీశారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది. మిచెల్ శాంట్నర్ (47*) రాణించాడు. ఓపెనర్లు సీఫర్ట్(24), కాన్వే(19) దూకుడుగా ఆడారు. 4, 5 ఓవర్లలో వారిద్దరూ ఔటయ్యారు. ఆ తర్వాత వచ్చిన రవీంద్ర(44) నిలకడగా ఆడినా.. కుల్దీప్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఫిలిప్స్(19), మిచెల్(18), చాప్‌మన్(10) పరుగులు చేసి వెనుదిరిగారు. భారత బౌలర్లలో కుల్‌దీప్ 2.. హార్దిక్, హర్షిత్, వరుణ్, దూబె తలో వికెట్ తీశారు. తాజా విజయంతో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ 20 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. గువాహటి వేదికగా ఆదివారం మూడో టీ20 జరగనుంది.

ఇషాన్ కిషన్ దూకుడుగా ఆడుతున్న సమయంలో.. ఐదో ఓవర్ వేసేందుకు శాంట్నర్ ముందుకొచ్చాడు. తొలి రెండు బంతులు డాట్ కాగా.. మూడో బంతికి ఇషాన్ బలంగా షాట్ ఆడాడు. ఈ క్రమంలో బ్యాట్ చేజారి స్క్వేర్ లెగ్ మీదుగా ఎగిరి పడింది. ఈ బంతికి కూడా పరుగులేం రాలేదు కానీ, తర్వాతి 3 బంతులకు ఇషాన్ హ్యాట్రిక్ ఫోర్లు బాదాడు.

టీ20 వరల్డ్‌కప్‌కు బంగ్లా గుడ్‌బై?

భద్రత కారణాలను సాకుగా చూపుతూ.. భారత్‌లో టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లు ఆడబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ స్పష్టం చేసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాల్సిందేనని వాదిస్తోంది. ఈ ప్రతిపాదనలను ఐసీసీ తిరస్కరించింది. మెగాటోర్నీలో పాల్గొనేదీ, లేనిదీ తేల్చుకోవడానికి.. బీసీబీకి ఐసీసీ ఇచ్చిన 24 గంటల గడువు సైతం ముగిసింది. అయినప్పటికీ ఈ అంశంపై అధికారికంగా ఐసీసీకి బీసీబీ తన నిర్ణయం చెప్పలేదని ఓ క్రీడా ఛానల్ పేర్కొంది. ఈ నేపథ్యంలో టీ20 వరల్డ్ కప్ నుంచి బంగ్లా వైదొలిగినట్లేనని వార్తలు వస్తున్నాయి. ర్యాంకింగ్స్ ఆధారంగా బంగ్లా స్థానంలో స్కాట్లాండ్‌కు అవకాశం లభించనుంది. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఆ జట్టు ఎంపిక లాంఛనమేనని తెలుస్తోంది. అయితే.. దీనిపై ఐసీసీ ఇంకా స్పందించలేదు. త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశముంది. ''భారత్‌లో మాకు భద్రత ముప్పు పొంచి ఉంది. ఐసీసీ ముప్పు అంచనా నివేదిక ఆమోదయోగ్యంగా లేదు. అయినా మేమింకా ఆశలు వదులుకోలేదు. ప్రపంచకప్‌లో ఆడేందుకు మా జట్టు సిద్ధంగా ఉంది. భద్రత సమస్యను వాస్తవికంగా పరిగణనలోకి తీసుకుని శ్రీలంకలో ఆడేలా ఐసీసీ న్యాయం చేస్తుందని ఆశిస్తున్నాం' అని బంగ్లాదేశ్ క్రీడల సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ గురువారం తెలిపాడు. షెడ్యూల్ ప్రకారం భారత్‌లో బంగ్లా గ్రూప్ దశలో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందులో కోల్‌కతాలో మూడు, ముంబయిలో ఒక మ్యాచ్ ఉన్నాయి. మరోవైపు స్కాట్లాండ్ టీ20 వరల్డ్ కప్ ఆడనుందని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. ఈ విషయమై స్పందించేందుకు ఆ జట్టు క్రికెట్ కమ్యూనికేషన్ హెడ్ చార్లెస్ పీటర్సన్ నిరాకరించాడు. ఏదైనా అప్‌డేట్ ఉంటే అధికారికంగా తమ వెబ్‌సైట్‌లో ప్రకటన విడుదల చేస్తామని తెలిపారు.

ఫైనల్‌కు మనూష్-దివ్య

పంచ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) కంటెండర్ మస్కట్ 2026 టోర్నీలో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ మనూష్ షా-దివ్య చిటాలె ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఒమన్‌లో జరుగుతున్న ఈ టోర్నీ మిక్స్‌డ్ డబుల్స్ సెమీస్‌లో భారత జోడీ.. 31 (1012, 811, 118, 118)తో పాంగ్ జెంగ్ (సింగపూర్) జోడీని ఓడించి ఫైనల్ చేరింది. పురుషుల సింగిల్స్‌లో మనూ ష్, మహిళల సింగిల్స్‌లో మణికా బాత్రా ఓటముల పాలయ్యారు.

జోరు పెంచిన బాలయ్య..

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ రీసెంట్‌గా 'అఖండ 2' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా భారీ అంచనాల మధ్య రిలీజ్ అయింది. కానీ, అనుకున్న స్థాయిలో పూర్తి విజయాన్ని అందుకోవడంలో ఈ మూవీ ఫెయిల్ అయింది. ఇక ఇప్పుడు బాలకృష్ణ తన నెక్స్ట్ చిత్రంపై ఫోకస్ పెట్టాడు. దర్శకుడు గోపీచంద్ మలినేని డైరెక్షన్‌లో బాలయ్య తన నెక్స్ట్ చిత్రాన్ని పట్టాలెక్కించబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను NBK111 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందించనున్నారు. ఇక ఈ సినిమాను ఇప్పటికే పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. అయితే స్క్రిప్ట్ విషయంలో కొన్ని మార్పులు చేర్పుల కారణంగా ఈ మూవీ ఇంకా పట్టాలెక్కలేదు. కాగా, ఇప్పుడు ఈ చిత్ర స్క్రిప్ట్ కి సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యాయని.. ఫైనల్ స్క్రిప్ట్‌ను చిత్ర యూనిట్ లాక్ చేసినట్లు తెలుస్తోంది. ఈ స్క్రిప్ట్ పై దర్శకుడు గోపీచంద్‌తో పాటు బాలయ్య కూడా పూర్తి కాన్ఫిడెంట్‌గా ఉన్నట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమాలో బాలకృష్ణ రెండు వైవిధ్యమైన పాత్రల్లో నటించబోతున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాలో స్టార్ బ్యూటీ నయనతార హీరోయిన్‌గా నటించనున్నట్లు చిత్ర యూనిట్ ఇప్పటికే ప్రకటించింది. మరి ఈసారి బాలయ్య ఎలాంటి కథతో ప్రేక్షకుల ముందుకు వస్తాడా అనేది ఆసక్తికరంగా మారింది.

చీరకట్టులో రాశి ఖన్నా అందాలు..



టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అంటూ భాషతో సంబంధం లేకుండా వరుస భాషా చిత్రాలలో నటిస్తూ మరింత బిజీగా మారిపోయింది ప్రముఖ హీరోయిన్ రాశి ఖన్నా. 2013లో 'మద్రాస్ కేఫ్'అనే సినిమాతో హిందీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తెలుగులో 2014లో అక్కినేని కుటుంబం నటించిన 'మనం' అనే సినిమాలో కేమియో పాత్రలో కనిపించి బాగా ఆకట్టుకుంది. ఆ తర్వాత ఊహలు గుసగుసలాడే సినిమాతో హీరోయిన్ గా భారీ క్రేజీ సంపాదించుకొని జోరు, జిల్, బెంగాల్ టైగర్, సుప్రీం, జై లవకుశ, రాజా ది గ్రేట్, తొలిప్రేమ తదితర చిత్రాలలో నటించి హీరోయిన్గా భారీ పాపులారిటీ అందుకుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గానే ఉన్న రాశి ఖన్నా బ్లాస్ట్ అయ్యే అందాలతో కుర్రాళ్లను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. అప్పుడప్పుడు గ్లామర్ ఫోటోలతో కూడా సడన్ సర్ప్రైజ్ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా చీరకట్టులో మరింత అందంగా ఆకట్టుకుంటోంది. చీరకట్టులో కూడా అందాలను దాస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన ఈమె.. ఈ ఫోటోలు చూసి అభిమానులు లవ్ , ఫైర్ సింబల్ తో వైరల్ చేస్తున్నారు. ఈ అమ్మడు చీరకట్టులో ఫోటోలు తెగ వైరల్ గా మారుతున్నాయి. ఇంకొంతమంది రాజసం ఉట్టిపడేలా చీర కట్టులో ఆకట్టుకుంటోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. రాశి ఖన్నా చివరిగా 2025 లో వచ్చిన 'తెలుసు కదా' అనే సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఫ్లాప్ గా నిలిచింది. ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో పాటుగా తమిళంలో ఒక సినిమా, హిందీలో మూడు చిత్రాలలో నటిస్తోంది. గతంలో చాలా బొద్దుగా ఉండే రాశి ఖన్నా ఈ మధ్యకాలంలో మరింత స్లిమ్ముగా మారి వరుస అవకాశాలను అందుకుంటోంది. తన పాత్ర నచ్చితే మాత్రం రాశి ఖన్నా సెకండ్ హీరోయిన్గా కూడా నటించడానికి సిద్ధంగానే ఉంటుంది. గతంలో కూడా ఇలా ఎన్నో చిత్రాలలో నటించి మంచి విజయాలను అందుకుంది. ప్రస్తుతం ఈమె ఫోకస్ మొత్తం ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా పైనే పెట్టిందని చెప్పవచ్చు. ప్రముఖ డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో రాశి ఖన్నాతో పాటు యంగ్ బ్యూటీ శ్రీలీలా కూడా హీరోయిన్గా నటిస్తోంది. ముఖ్యంగా 13 ఏళ్ల తర్వాత మళ్లీ హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్ కాంబో రిపీట్ కాబోతుండడంతో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ఈ సినిమాతో రాశి ఖన్నా కచ్చితంగా బ్లాక్ బస్టర్ విజయం సొంతం చేసుకుంటుందని , ఈ సినిమాతో కచ్చితంగా టాలీవుడ్ లో కం బ్యాక్ అవుతుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ సినిమా రాశి ఖన్నాకు ఎలాంటి అదృష్టాన్ని తెచ్చి పెడుతుందో చూడాలి.

చైతూ ప్లాన్ మార్చారా?

టాలీవుడ్ యంగ్ హీరో, యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం మిస్టిక్ థ్రిల్లర్ వృష కర్మ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ చిత్రం సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్ తో, విభిన్న కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఆ సినిమా పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఎలాంటి హడావుడి లేకుండా షూటింగ్ జరుపుకుంటున్న ఆ మూవీ విడుదల తేదీ త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. అయితే తండేల్ మూవీతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాగచైతన్య మళ్లీ ఫామ్ లోకి వచ్చారు. ఆ విజయంతో ఇకపై కొత్త తరహా కథలు, విభిన్న ప్రయోగాలు చేయాలని నిర్ణయించుకున్నట్టు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అందుకే ఇప్పుడు వృషకర్మ సినిమాను ప్లాన్ చేశారని టాక్. ఆ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని మేకర్స్ గట్టి నమ్మకంతో ఉన్నారు. ఇప్పుడు అసలు ఆసక్తికర విషయం ఏమిటంటే, చైతన్య 25వ సినిమా ఎవరితో అన్నదే. తొలుత ఆ ప్రాజెక్ట్ శివ నిర్వాణతో ఉంటుందని ప్రచారం జరిగింది. ఆ తర్వాత కొరటాల శివ పేరు కూడా వినిపించింది. కానీ ఆ రెండు కాంబినేషన్లు ఫైనల్ కాలేదు. తాజాగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ చేస్తున్న దర్శకుడు హరీష్ శంకర్ తో చైతూ సినిమా చేయబోతున్నారనే వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే హరీష్ శంకర్ మాస్ పల్స్ తెలిసిన దర్శకుడిగా ఇప్పటికే మంచి పేరు సంపాదించారు. ఆయన గత చిత్రం మిస్టర్ బచ్చన్ ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా, మాస్ కథల్లో మంచి అనుభవం ఉంది. అందుకే ఇప్పుడు నాగచైతన్య కోసం పవర్ ఫుల్ మాస్ స్టోరీ సిద్ధం చేసినట్లు సమాచారం. సాధారణంగా లవ్ స్టోరీలు, సాఫ్ట్ రోల్స్ తో గుర్తింపు పొందిన చైతన్య.. మాస్ డైరెక్టర్ తో జతకట్టడం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అదే సమయంలో ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ మార్చి చివరి లేదా ఏప్రిల్ ప్రారంభంలో విడుదలయ్యే అవకాశముందని టాక్. ఆ సినిమా తర్వాత హరీష్-చైతన్య కాంబినేషన్ పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఇంతలో వృష కర్మ కూడా థియేటర్స్ లోకి రానుందని వినికిడి. ఏదేమైనా హరీష్, చైతన్య కాంబోలో భారీ మాస్ హిట్ వస్తుందని అక్కినేని అభిమానులు ఆశిస్తున్నారు. కాగా.. ఇప్పటికే కెరీర్ స్టార్టింగ్ లో కొన్ని మాస్ ప్రయత్నాలు చేసి ఫ్లాప్ ఎదుర్కొన్న నాగచైతన్య... ఆ తర్వాత ప్రేమ కథలు, విభిన్న కథలతో విజయాలు సాధించారు. ఇప్పుడు మళ్లీ మాస్ వైపు అడుగులు వస్తున్నారా అనే ప్రశ్న అందరిలో ఆసక్తి కలిగిస్తోంది. మరి హరీష్ చైతూ కాంబినేషన్ నిజమవుతుందా? లేక మరో కొత్త సర్ప్రైజ్ రానుందా? అన్నది త్వరలో తేలనుంది.

లేడీ బాస్ ఇస్ బ్యాక్!

టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి అందం, అభినయంతో ఆకట్టుకుంటూ తమకంటూ ఒక పేరు దక్కించుకున్న హీరోయిన్స్ చాలామందే ఉన్నారు. అలాంటి వారిలో హీరోయిన్ నేహా శెట్టి కూడా ఒకరు. మొదటిసారి ప్రముఖ దిగ్గజ దర్శకుడు పూరీ జగన్నాథ్ కుమారుడు ఆకాష్ పూరీ నటించిన 'మెహబూబా' చిత్రం ద్వారా హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయమైంది నేహా శెట్టి. ఈ సినిమా సక్సెస్ కాకపోయినా తన యాక్టింగ్‌తో.. అందంతో అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత నటించిన చిత్రాలు పెద్దగా ఆకట్టుకోలేదు. కానీ డీజే టిల్లు సినిమాతో భారీ క్రేజ్ సంపాదించుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇందులో సిద్దు జొన్నలగడ్డ హీరోగా నటించగా.. నేహా శెట్టి హీరోయిన్గా నటించింది. రాధికా పాత్రతో అద్భుతమైన ఇమేజ్ సొంతం చేసుకుంది. ఇక నేహా శెట్టి బయట ఎక్కడ కనిపించినా సరే ఈమెను రాధిక అంటూ పిలవడం మొదలుపెట్టారట ఆడియన్స్. దీన్ని బట్టి చూస్తే రాధికా పాత్రకు నేహా శెట్టి ఏ రేంజ్ లో న్యాయం చేసిందో అర్థం చేసుకోవచ్చు. ఇలా ఒక వైపు సినిమాల్లో అలరిస్తున్న ఈమె మరోవైపు నిరంతరం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ పలు రకాల గ్లామర్ ఫోటోలతో కుర్రాళ్లకు కొనుక్కు లేకుండా చేస్తోంది. తాజాగా టాప్ టు బాటమ్ కోట్ ధరించి తన అందాలతో మతులు పోగొడుతోంది. సోఫా పైన వయ్యారంగా కూర్చొని ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. పైగా ష్.. అంటూ ఫోటోలకు ఫోజులు ఇవ్వడంతో అభిమానులు లేడీ బాస్ ఇస్ బ్యాక్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. మరి కొంతమంది నెటిజెన్స్ ఆ సోఫా నేనైతే బాగుండు అంటూ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. ప్రస్తుతం ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. నేహా శెట్టి చివరిగా గత ఏడాది ఓజీ సినిమాలో స్పెషల్ సాంగ్లో కనిపించింది. అలాగే తమిళ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్యూడ్ సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా కూడా సక్సెస్ కావడంతో ఈ ముద్దుగుమ్మకు వరుస అవకాశాలు వెలువడుతున్నాయి. నేహా శెట్టి కర్ణాటకలోని మంగళూరులో పుట్టి..బెంగళూరులో పెరిగింది. ఈమె తండ్రి వ్యాపారవేత్త కాగా, తల్లి దంత వైద్యురాలు. నేహా శెట్టికి ఒక సోదరి కూడా ఉంది. సినిమాల్లోకి రావాలనుకున్న ఈమె అందులో భాగంగానే మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. అలా తొలిసారి 2014లో మిస్ మంగళూరు పోటీలలో పాల్గొని టైటిల్ విజేతగా నిలిచింది. ఆ తర్వాత 2015లో మిస్ సౌత్ ఇండియా 2015 పోటీలలో పాల్గొని రన్నరప్‌గా నిలిచింది.. ఇక ప్రముఖ దర్శకుడు శశాంక్ తీసిన కన్నడ చిత్రం ముంగారు మలే 2 లో కనిపించి మిక్స్డ్ టాక్ సొంతం చేసుకుంది. అయినా సరే ఇందులో విమర్శకుల ప్రశంసలు సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ.

Printed, Published and Owned by MOHAMMED AZIZ UR RAHAMAN, Printed at KRK PRINTERS, H.No. 2-3-703/7, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana - 500013.
Published at h.no. 8-1-284/OU/521/7/9, OU Colony, Tolichowki, Golconda, Hyderabad, Telangana - 500008. Editor: FAZUL RAHAMAN MOHAMMED. 040-4390 2732, email: editor@prathipaksham.in, RNI No. APTEL/2007/19200